ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

18-11-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 288, పేజీలు : 10+4 వెల : 6.50



2024లో బిజెపిని ఓడించడమే లక్ష్యం: రాజా 3వ

త్వరలో విద్యార్థినులకు హెల్త్‌కిట్స్ పంపిణీ 7వ


# కొత్త సచివాలయం రెడీ!



గురువారం సచివాలయ నిర్మాణ పురోగతిని అధికారులతో కలిసి పరిశీలిస్తున్న సిఎం కెసిఆర్

## పనుల పురోగతిని పరిశీలించిన సిఎం కెసిఆర్

## 9 లక్షల చ. అడుగుల విస్తీర్ణం

## ఆరు అంతస్తులలో అధునాతన సౌకర్యాలతో నిర్మాణం

## సిఎం వెంట వెళ్లిన మంత్రి ప్రశాంత్‌రెడ్డి, అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్17:** నూతన సచివాలయ నిర్మాణ పురోగతిని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గురువారం సాయంత్రం పరిశీలించారు.సిఎం వెంట మంత్రులు, ఉన్నతాధికారులు ఉన్నారు. సచివాలయ ప్రాంగణంలో గంటన్నరపాటు ఉన్న కెసిఆర్ పనుల గురించి ఇంజనీర్లను, అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. పనులు దాదాపుగా పూర్తి కావొచ్చాయి. ఇంటీరియర్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. దాదాపు 9లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 6 అంతస్తుల మేర భవనాన్ని నిర్మిస్తున్నారు. రాష్ట్ర అవసరాలకు పనికొచ్చేవిధంగా పటిష్టంగా నిర్మాణం చేస్తున్నారు. చాంబర్లు, ≫2



# నెలలోగా రోడ్ల మరమ్మతులు

## సిఎం కెసిఆర్ ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్17:** ఈ ఏడాది డిసెంబర్ రెండో వారంలోగా రోడ్ల మరమ్మత్తుల పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశించారు. రోడ్ల మరమ్మత్తుల కోసం వారం రోజుల్లోగా టెండర్లు పిలిచి కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్ల నిర్వహణ పూర్తి బాధ్యత రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ శాఖలదే అని సిఎం స్పష్టం చేశారు. రోడ్లపై గుంతలు లేకుండా నిరంతరం నిర్వహణ చేపట్టాలని, వరదలకు పాడైన రోడ్లను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని సూచించారు.గురువారంనాడు ఆర్ అండ్ బీ,పంచాయతీరాజ్ శాఖపై ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిపై మంత్రులు అధికారులతో కెసిఆర్ సమీక్షించారు. రోడ్డు పనుల్లోనాణ్యత పెంచే చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనుల పరిమాణం నానాటికి పెరుగుతోందని, రాష్ట్రంలో గుణాత్మక అభివృద్ధికి అనుగుణంగా సిబ్బంది ఉండాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో మరింత మంది ఇంజనీర్లను నియమించుకోవాలని సూచించారు. ప్రతి ఐదు,ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలను ఒక ఎస్ఈ. టెర్రిటోయల్ సీఈలు ఉండేలా నియమించుకోవాలని సూచించారు. పటిష్టంగా పనులు జరగాలంటే ఎస్ఈల సంఖ్య, ఈఈల సంఖ్య ఎంత ఉండాలో ఆలోచన చేయాలన్నారు. శాఖలో పెరుగుతున్న పనిని అనుసరించి ≫2

# తొలి ప్రైవేటు రాకెట్ ప్రయోగం నేడే

## 'షార్'లో అంతా సిద్ధం

**శ్రీహారికోట (తడ), నవంబర్ 17 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్‌కు శుక్రవారం ఒక కీలక మలుపు. ఆరు దశాబ్దాల పరిశోధనా యజ్ఞంలో పూర్తిస్థాయిలో ప్రైవేటు వారు ఒక రాకెట్‌ను తయారు చేసి ప్రయోగిస్తున్నారు. ప్రపంచంలో మేటి ప్రైవేటు సంస్థలు స్పేస్ ఎక్స్ తదితర అంతరిక్ష పరిశోధన దిగ్గజాల సరసన మన స్కై రూట్ చేరనుంది. ఎక్కడికక్కడ విద్యార్థులు అంతరిక్ష పరిశోధన పాఠాలు నేర్చుకొని రాకెట్ల తయారీకి ముందుకు రావడం తథ్యమని శాస్త్రవేత్తలే అంటున్నారు. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు శ్రీహారికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి విక్రమ్-ఎస్ పేరుతో భారతీయ మొట్టమొదటి ప్రైవేటు రాకెట్ అంతరిక్షానికి దూసుకెళ్లనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ రాకెట్ ప్రయోగం చిన్నది అయినప్పటికీ మన స్పేస్ టెక్నాలజీకి పెద్ద మలుపు. భూమికి 120 కిలోమీటర్ల ఎత్తులో ఈ రాకెట్ మూడు పేలోడ్లను ప్రవేశపెట్టనుంది. వాతావరణ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి ఈ పేలోడ్లు విక్రమ్-1, విక్రమ్-2, విక్రమ్-3 పేరుతో తయారు చేశారు.



శ్రీహారికోట నుంచి అంతరిక్షంలోకి ప్రవేశపెట్టనున్న తొలి ప్రైవేటు రాకెట్ విక్రమ్-ఎస్

**గతంలో శాటిలైట్లు, ఇప్పుడు రాకెట్లు**

అంతరిక్ష పరిశోధనలో ప్రైవేటు సహకారం ఇస్రోకు ఎప్పటి నుంచో ఉంది. కొన్ని ప్రైవేటు సంస్థల శాటిలైట్లను మన శ్రీహారికోట నుంచి ఇస్రో రాకెట్ల ద్వారా ప్రయోగించి ఉన్నారు. రాకెట్ల తయారీలోనూ, కొన్ని విడిభాగాలు రూపొందించడానికి ప్రైవేటు సంస్థల సహకారం తీసుకుంటున్నారు. అయితే ఒక రాకెట్‌ను మొత్తం ప్రైవేటు వారే తయారు చేసి వారే వాణిజ్య లాభాల కోసం ప్రయోగించడం ఇదే తొలిసారి. మన శ్రీహారికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి ఈ ప్రయోగం జరగనుంది. భారత ప్రభుత్వం రెండేళ్ల క్రితమే ప్రైవేటు వారికి ద్వారాలు తెరిచింది. రాకెట్లు నిర్మాణం ఈ కారణంగా వేగం పుంజుకుంటుందని అటు భారత ప్రభుత్వ పెద్దలుత, ఇటు ఇస్రో శాస్త్రవేత్తలు కూడా నమ్ముతున్నారు.

**మరిన్ని ప్రైవేటు సంస్థలు సిద్ధం**

భారత ప్రధాని నరేంద్రమోదీ ఆహ్వానం మేరకు రాకెట్ల తయారీలో ప్రైవేటు సెక్టార్లు భాగం పంచుకోవడంతో శుక్రవారం నాటి ప్రయోగం విజయం సాధిస్తే మరిన్ని ప్రైవేటు సంస్థలు తమ తమ రాకెట్లను తయారు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ పేరుతో విక్రమ్-ఎస్‌ను త్వరితగతిన రూపొందించి శుక్రవారం ప్రయోగిస్తున్నారు. చెన్నైకి చెందిన మరో ప్రైవేటు సంస్థ రాకెట్ నిర్మాణాన్ని దాదాపు పూర్తి చేసింది. అది కూడా షార్ నుంచి అతిత్వరలో నింగికి ఎగరనుంది. భారతశాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు సరికొత్త పరిశోధనలకు ఉపయోగించిన పీఎస్ఎల్‌వీ రాకెట్ల తయారీలను కూడా ప్రైవేటు సంస్థలకు అప్పగించింది. కనీసం ఐదు ప్రైవేటు పీఎస్ఎల్‌వీలు షార్ నుంచి ప్రయోగించనున్నారు. శుక్రవారం స్కై రూట్ వారి విక్రమ్-ఎస్ రాకెట్‌ను ప్రయోగిస్తున్న నేపథ్యంలో శ్రీహారికోటలో సందడి నెలకొంది. ఇన్‌స్పేస్ ఛైర్మన్ పవన్‌గోయింక స్కై రూట్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఈ సంస్థ యజమానులైన యువకులను స్వయంగా అభినందించారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖమంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ ఆధ్వర్యంలో ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు.



# స్టేజిపై అస్వస్థతకు గురైన గడ్కరీ

**న్యూఢిల్లీ, నవంబరు 17:** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అస్వస్థతకు గురయ్యారు. ఉత్తర బెంగాల్‌లోని డార్జిలింగ్‌లో నేషనల్ హైవేల శంకుస్థాపనకు హాజరైన సమయంలో స్టేజిపై ఆయన అస్వస్థతకు గురయ్యారు. ≫2

# రేపు బ్యాంకు ఉద్యోగుల దేశ వ్యాప్త సమ్మె

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** ఔట్ సోర్సింగ్‌కు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు ఈ నెల 19వ తేదీన ఒక రోజు సమ్మె చేస్తున్నారు. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐబీఈఏ) దేశ వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగాల ఔట్‌సోర్సింగ్‌కు వ్యతిరేకంగా శనివారం సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ సమ్మెలో బ్యాంకు అధికారులు మాత్రం పాల్గొనడం లేదు. ఈ సమ్మెతో దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకుల కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపుంది. ముఖ్యంగా విత్‌డ్రా, చెక్కులు, డిపాజిట్ తదితర సేవల విషయంలో అంతరాయం ఏర్పడుతుందని బ్యాంకు అధికారవర్గాలు భావిస్తున్నాయి. కాగా బ్యాంకు ఉద్యోగాలను ఔట్‌సోర్సింగ్ చేయడం వల్ల కింది ≫2

## లిక్కర్ కుంభకోణం

# శరత్, బినయ్‌కి మరో 4 రోజులు కస్టడీ



## బుచ్చిబాబు, అరుణ్ పిళ్లైని కూడా విచారణ జరుపుతాం: సిబిఐ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్17:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో శరత్ చంద్రారెడ్డి, బినయ్ బాబులకు ఈడీ కస్టడీ గడువును మరో నాలుగు రోజులకు పొడిగిస్తూ సిబిఐ స్పెషల్ కోర్టు తీర్పు ఇచ్చింది. శరత్ చంద్రారెడ్డి, వినయ్‌బాబు ఇన్వెస్టిగేషన్‌కి సహకరించట్లేదని, మరో వారంపాటు కస్టడీకి ఇవ్వాలని ఈడీ వాదనలు వినిపించింది. విచారణ సందర్భంగా అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయని ఈడీ తరఫు లాయర్ వెల్లడించారు. బినయ్‌బాబు విచారణలో వెల్లడైన విషయాలు ఆధారంగా కొన్ని సోదాలు నిర్వహించి, కొన్ని డిజిటల్ ఆధారాలు సేకరించినట్లు ఈడీ కోర్టుకు తెలిపింది. సేకరించిన ఆధారాల ద్వారా తదుపరి విచారణ కోసం శరత్ చంద్రారెడ్డి,బినోయ్‌బాబు కస్టడీకి పొడిగించాలని కోరింది. ఈడీ దర్యాప్తునకు శరత్‌చంద్రారెడ్డి సహకరించడం లేదని కోర్టుకు ఈడీ తెలిపింది. అదే కేసులో బుచ్చిబాబు,అరుణ్ పిళ్లైలను కూడా విచారించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. వీరి ద్వారా మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని కోర్టుకి విన్నవించింది. శుక్రవారంనాడు విచారణకు రావాలని వారికి సమన్లు ఇచ్చామని కోర్టుకు వివరించారు. బుచ్చిబాబు, అరుణ్ పిళ్లై ఇచ్చే స్టేట్మెంట్ ఆధారంగా కేసులో అనేక విషయాలు బయటు వచ్చే అవకాశం ఉందని, ఈ సమయంలో ఇద్దరికీ బెయిల్ ఇస్తే వారిని ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. శరత్ చంద్రారెడ్డి తరఫు లాయర్ వాదనలు వినిపిస్తూ.. 'కస్టడీలో ఎలాంటి విషయాలు ఈడీకి దొరకలేదు. కావాల్సిన సమాచారం మొత్తం ఈడీకి ఇప్పటికే శరత్ చంద్రారెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లోని శరత్ కార్యాలయంలో సోదాలు నిర్వహించినా ఏమీ దొరకలేదు. శరత్ చంద్రారెడ్డికి సంబంధించిన కంపెనీ ఉద్యోగులను కూడా ఈడీ అధికారులు వేధిస్తున్నారు. రెండు రోజులు మాత్రమే ఈడీ కస్టడీని పొడిగించాలి' అని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న సీబీఐ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి 4 రోజుల కస్టడీ ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు.తదుపరి విచారణను సోమవారం మధ్యాహ్నం 2 గంటలకి వాయిదా వేసింది. మరోవైపు లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన సమీర్ మహేంద్ర జ్యుడీషియల్ కస్టడీ గడువును కూడా పెంచారు. ఈనెల 26 వరకు ఆయన కస్టడీని పెంచిన సిబిఐ స్పెషల్ కోర్ట్, శుక్రవారం,శనివారం జైలులో సమీర్ మహేంద్రుని విచారించేందుకు పోలీసులకు అనుమతి ఇచ్చింది. దీంతో తీహార్ జైలులో 2 రోజుల పాటు ఈడీ అధికారులు వీరిని ప్రశ్నించనున్నారు. కాగా, శుక్రవారంనాడు అరుణ్ పిళ్లై, బుచ్చిబాబును ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. ఈనెల 21న రాజ్‌కుమార్ విచారణకు హాజరవుతారని ఈడీ కోర్టుకు తెలిపింది.

# జనసేతో కలిసి పోటీ

## టిడిపితో పొత్తు ఉండదు

## జనసేన ఆ పార్టీతో కలవదు

## బిజెపి ఎపి అధ్యక్షుడు సోము వీర్రాజు

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జెఎస్పీతో కలిసే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని భారతీయ జనతాపార్టీ ఏపీ అధ్యక్షుడు సోము వీర్రాజు స్పష్టంలో చేసారు.తెలుగుదేశం వారసత్వపు పార్టీ అని,టీడీపీతో తాము కలిసి ముమ్ముందుకు వెళ్ళే ప్రసక్తే లేదన్నారు.పవన్‌తో తమతో ఉంటారని తమ పార్టీ అధిష్టానం తెల్చిచెప్పిందని వివరించారు.ఆ మేరకు మీడియాతో ఆయన మాట్లాడారు.ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు,అభ్యంతరాలకు తావులేదని స్పష్టం చేసారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు గత నెల నుంచి విశాఖ కేంద్రంగా కొనసాగుతుంది.జోరున వాన కురుస్తున్నా ఆ నగరంలో గత నెల15 విశాఖ గర్జన జరిగింది.ఈ గర్జనపై ఆయా రాజకీయ పార్టీలు బిన్న భాష్యాలు చెప్పినా,అధికార పార్టీ కార్యక్రమం విజయవంతమైనట్లు సంతోషాన్ని వ్యక్తం చేసింది.అదే రోజు రాత్రి జనసేన కార్యకర్తలు విశాఖ విమానాశ్రయంకు వస్తున్న అధికారపార్టీనేతలు.మంత్రుల వాహనాలపై దాడులు చేసారు.మంత్రి రోజా స్వల్పంగా గాయపడ్డారు.వీరంతా గర్జనలో తమ నాయకునిపై వైకాంగ్రెస్ నాయకులు విమర్శలు చేసారు.ఆ సందర్భంలో పోలీసులు జనసేనాని పవన్‌ను తమ అదుపులోకి తీసుకుని ఓ హోటల్ తరలించారు.ఇది పెద్దవివాదంగా మారింది.అధికార పార్టీ నేతలపై జరిగిన దాడిలో జెఎస్పీ కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేసారు.న్యాయస్థానం జోక్యంతో ఈ కేసుల పరిధిలో నిందితులకు బెయిల్ మంజూరైంది.కొన్ని సెక్షన్లలో మార్పులు జరిగాయి.ఆ తరువాత జెఎస్పీ నేత జనవాణి కార్యక్రమాన్ని రద్దు చేసుకున్న పరిస్దితి.ఆయన విశాఖ నుంచి విజయవాడ వచ్చి నోవాటెల్‌లో బస చేసిన సందర్భంలో టీడీపీ నేత చంద్రబాబు ఆయనను కలిసారు.ఉభయ నాయకులు జోడుగా రాజకీయ పొత్తులు ఎలా ఉన్నా,అధికార పార్టీపై కలిసి పోరాటం చేస్తామని ప్రకటించారు.ఈ ప్రకటనలో ఏపీ రాజకీయవర్గాల్లో సంచలనం సృష్టించింది.నిజానికి ఈ ప్రకటను ముందే విశాఖ పరిణామాలపై పవన్ బిజెపినేత సోము వీర్రాజు,విష్ణువర్ధన్‌రెడ్డి, సత్యకుమార్‌లు తీవ్రంగానే స్పందించారు.వీర్రాజు పవన్‌ను నేరుగా కలిసి ఆయనను పరామర్శించారు.ఇది జరిగిన తరువాత కుడా మంగళగిరి జెఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో తన మిత్రపార్టీపై విమర్శలు చేసారు.మోడీ అంటే గౌరవం ఉందంటునే బిజెపి వ్యవహారంలో ఆలోచన చేస్తామన్నట్లు అన్యాపదేశంగా మాట్లాడారు.అయితే పవన్ విశాఖలో ఇటీవల ప్రధాని పర్యటనల్లో భాగంగా ఆయనను విశాఖల ఓ కలిసి 20 నిమిషాలకు పైగా జరిగిన ఈ సమావేశంలో పవన్ వ్యవహారసరళిపై ప్రధాని మోడీ పలు సూచనలు చేసినట్లు సమాచారం.తమ పార్టీ అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా అడుగులు వేస్తోందని మోడీ పవన్ సూటిగా చెప్పారంటున్నారు.

# జనవరి 18 నుంచి కంటి వెలుగు

## ఉచితంగా పరీక్షలు చేసి కళ్లజోళ్లు అందజేత

## అమలు తీరుపై సిఎం కెసిఆర్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్17:** రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ఏడాది జనవరి 18 నుంచి కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి కంటి వెలుగు కార్యక్రమ అమలు తీరు,నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ దవాఖానాల నమూనాల పరిశీలన, ప్రజారోగ్యం వైద్యం అంశాలపై సిఎం కెసిఆర్ ప్రగతి భవన్‌లో గురువారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లడుతూ 'గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నది. ముఖ్యంగా కంటి చూపు కోల్పోయిన పేదలైన వృద్ధులకు కంటి వెలుగు పథకం ద్వారా కంటి చూపు అందింది. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పరీక్షలు చేసి కండ్లజోడులు అందించింది. తద్వారా వారు పొందిన అనందానికి అవధులు లేవు. పేదల కన్నుల్లో వెలుగులు నింపి వారి ఆనందాన్ని పంచుకోవడం గొప్ప విషయం, గతంలో అందించిన మాదిరిగానే రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు పథకం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి కావాల్సిన వారందరికీ ఉచితంగా కంటి అద్దాలు అందిస్తాం' అని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన సిబ్బందిని కండ్లద్దాలు పరికరాలు తదితర అవసరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని సిఎం సూచించారు.

ఈ సమీక్షలో మంత్రులు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు, ఇతర శాఖల మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, వి.శ్రీనివాస్‌గౌడ్, ఇంద్రకరణ్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు ఎ.జీవన్‌రెడ్డి, బాల్కసుమన్, కంచర్ల భూపాల్‌రెడ్డి, జి.విఠల్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూధనాచారి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సిఎస్ సోమేశ్‌కుమార్,ఫారెస్ట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి, హెల్త్ సెక్రటరీ రిజ్వీ, డిఎంఈ రమేశ్‌రెడ్డి,హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు, కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శ్వేతా మహంతి,ప్రభుత్వ నిర్మాణ సలహాదారు సుద్దాల అశోక్‌తేజ, మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గతంలో కంటి వెలుగు పథకాన్ని 2018,ఆగస్టు 15న మెదక్ జిల్లా మల్కాపూర్‌లో సిఎం కెసిఆర్ ప్రారంభించిన విషయం విధితమే. అయితే, ఈ పథకం ఐదు నెలల పాటు ≫2






గురువారం న్యూఢిల్లీలో రక్షణ కార్యదర్శి గిరిధర్ అరమనెతో భేటీ అయిన అమెరికా నౌకాదళ కార్యదర్శి డెల్ టోరో

# కష్టాల్లో కార్పొరేషన్లు

## నిధుల సమస్యతో సతమతం

### బడ్జెట్ నుండి అప్పుల చెల్లింపు నిలిపివేత

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణలో వివిధ కార్పొరేషన్లు నిధుల సమస్యను ఎదుర్కొంటున్నాయి. కనీసం వాటిల్లో పనిచేసే ఉద్యోగులకు సైతం వేతనాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వానికి భారంగా తయారయ్యాయి. రాష్ట్ర అవసరాల కోసం నిధులు సమకూర్చుకోవడంలో భాగంగా ప్రభుత్వం కార్పొరేషన్లను ఏర్పాట్లు చేసింది. తద్వారా రుణాలను సమీకరిస్తోంది. అయితే ప్రస్తుతం ఈ కార్పొరేషన్ల పరిస్థితి దయనీయంగా తయారైంది. వీటి ద్వారా చేసిన అప్పులును తిరిగి చెల్లించే విషయంలో ప్రతిష్టంభన నెలకొంది. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో కార్పొరేషన్ల ద్వారా రుణాలు తీసుకోవడం నిలిచిపోయిన నేపథ్యంలో ఇప్పటికే తెచ్చిన వాటిని తిరిగి చెల్లించడం పెద్ద సమస్యగా మారింది. తాగు నీటి సరఫరా, సాగు నీటి ప్రాజెక్టులతోపాటు, ఇతర అవసరాలకు అప్పులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్‌మెంట్, హౌసింగ్ కార్పొరేషన్, తెలంగాణ వాటర్ గ్రిడ్ కార్పొరేషన్, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల కార్పొరేషన్, కాళేశ్వరం కార్పొరేషన్ వంటి వాటిని ఏర్పాటు చేసింది. గత ఆర్థిక సంవత్సరం నాటికి రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్ల ద్వారా దాదాపు రూ.84 వేల కోట్ల రూపాయల మేర అప్పులు సేకరించింది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చింది. ఈవిధంగా కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా రూ.24 వేల కోట్లు, మిషన్ భగీరథ, వాటర్ గ్రిడ్ కార్పొరేషన్ కోసం రూ.20 వేల కోట్లు, దేవాదుల కార్పొరేషన్ నుండి రూ.20 వేల కోట్లు, హౌసింగ్ కార్పొరేషన్‌కు రూ.10వేలకోట్లు,పాలమూరు, రంగారెడ్డి కార్పొరేషన్ ద్వారా రూ.10 వేల కోట్లు అప్పులు చేసింది. అయితే ఎఫ్ఆర్‌బిఎం ప్రకారం అదనంగా అప్పులు చేయడానికి కేంద్రం నిరాకరించింది. అంతేకాకుండా ఇప్పటికే చేసిన అప్పులను బడ్జెట్ కేటాయింపు నుండి చెల్లించే విషయంలో ఆంక్షలు విధించింది. దీంతో ఇప్పుడు ఈ అప్పులే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కార్పొరేషన్ల అప్పులకు బడ్జెట్ ద్వారా చెల్లింపులు చేస్తే వాటిని ఎఫ్ఆర్ఎంబి పరిధికిలోబడి చేసిన అప్పులుగా పరిగణిస్తామని కేంద్రం స్పష్టం చేసింది. దీంతో కార్పొరేషన్లకు నిధులను సమకూర్చడం, వాటి అప్పులను చెల్లించే విషయమై ప్రత్యమ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. ఆయా కార్పొరేషన్ల నుండి సేవలను వినియోగించుకుంటున్న సంస్థలు, శాఖల నుండి ఆదాయం వచ్చేలా చేయాలని భావిస్తోంది. మిషన్ భగీరథ కార్పొరేషన్ కింద తాగు నీటిని వినియోగిస్తున్న స్థానిక సంస్థల నుండి ఆదాయం వసూలు చేసి తద్వారా అప్పులను చెల్లించే ఆలోచన చేస్తోంది. అలాగే గొర్రెల పంపిణీకి తీసుకునే అప్పుల్లో సంబంధిత కార్పొరేషన్‌కు ఆదాయన్ని చూపి అందులో నుండి చెల్లింపులు చేయనుంది. తెలంగాణ డ్రింకింగ్ వాటర్ సప్లై కార్పొరేషన్‌కు పంచాయితీ రాజ్ శాఖ శుద్ధి చేసిన జలాలను వినియోగించుకున్నందుకు అందుకు తీసుక్ను అప్పులకు జమ చేయనుంది. ఇలా మిగిలిన కార్పొరేషన్లకు కూడా వాటి సేవలను వినియోగించుకున్న సంస్థలు, శాఖల నుండి ఆదాయాన్ని వసూలు చేసి వాటితో అప్పులను తీర్చడం ఒక్కటే మార్గంగా ఆర్థిక శాఖ అధికారవర్గాలు భావిస్తున్నాయి.

## 12 గంటల పాటు పూరి జగన్నాథ్, చార్మిని ప్రశ్నించిన ఇడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్ 17:** ప్రముఖ దర్శకుడు,నిర్మాత పూరి జగన్నాథ్, హీరోయిన్ చార్మిని ఈడీ అధికారులు గురువారంనాడు ఉదయం నుంచి రాత్రి వరకు విచారించారు. ఇటీవల విడుదలైన లైగర్ చిత్రానికి సంబంధించి పెట్టుబడుల వ్యవహారంలో ఫెమా నిబంధనలు ఉల్లంఘించారన్న అభియోగాలపై ఇద్దరికీ వారం క్రితం ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. గురువారంనాడు విచారణకు హాజరుకావాలని నోటీసులు పేర్కొనడంతో ఉదయం 8 గంటలకు పూరి జగన్నాథ్,చార్మి ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. దాదాపు 12 గంటల పాటు విచారణ కొనసాగింది. ఇటీవల విడుదలైన సినిమాకు సంబంధించిన వ్యవహారంలో దుబాయికి డబ్బులు పంపించి అక్కడి నుంచి తిరిగి సినిమాలో పెట్టుబడులు పెట్టినట్లు ఈడీ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. లైగర్ చిత్రంలో రాజకీయ నేతలు పెట్టుబడులు పెట్టినట్లు ఈడీ అనుమానిస్తోంది. పూరీ,చార్మి బ్యాంక్ ఖాతాల్లోకి పెద్ద ఎత్తున విదేశీ నిధులు వచ్చినట్లు తెలవడంతో వారికి ఈడీ నోటీసులు జారీ చేసింది.

## క్యాసినో వ్యవహారంలో ఇడి ఎదుట ఎపి మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్ 17:** చికోటీ ప్రవీణ్ క్యాసినో వ్యవహారంల ఏపికి చెందిన మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,మాజీ ఎంపీ బుట్టా రేణుక సోదరుడు యుగంధర్ ఈడీ విచారణకు హాజరయ్యారు. క్యాసినో వ్యవహారంతో ఉన్న లింకులపై వారిని ఈడీ అధికారులు ప్రశ్నించారు. పంజాగుట్టలోని ఈర్వశీ బార్ మాజీ ఎంపీ బుట్టా రేణుక సోదరుడు యుగంధర్ దే. ఫారిన్ ఎక్స్ చేంజ్ మేనేజ్మెంట్ యాక్ట్‌ను ఉల్లంఘించారనే అభియోగాలను ఏపీ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తమ్ముళ్ల తలసాని మహేశ్ యాదవ్, తలసాని ధర్మేంద్ర యాదవ్‌లను ఈడీ విచారించింది. వాళ్ల ఫోన్ కాంటాక్ట్స్,వాట్సాప్ చాటింగ్స్, ఫ్లయిట్ టిక్కెట్లు,బ్యాంక్ ట్రాన్సాక్షన్ల ఆధారంగా 10 గంటల పాటు ప్రశ్నించింది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:17/11/22

DAY - SINGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 635929
2nd Prize Rs.7000/- 73219
3rd Prize Rs.3500/-
30512 38582 41324 47346 54611
57078 62929 75720 84142 86592
4th Prize Rs.200/-
1163 1454 3240 5541 5618 6795 8268
8348 8434 9401
5th Prize Rs.100/-
0700 1434 2875 4469 5383 5616 5710
7744 8999 9142
6th Prize Rs.50/-
0365 1441 3285 5535 6854 8114 8923
0497 1539 3872 5582 6899 8223 8958
0504 1761 3938 5594 6929 8261 8993
0592 1829 3989 5722 7103 8284 9106
0627 1830 4032 5732 7121 8331 9114
1007 1850 4186 5750 7219 8354 9333
1009 1971 4314 5805 7262 8404 9353
1155 1979 4693 5806 7398 8463 9461
1182 2489 4700 5941 7493 8600 9911
1233 2506 4726 6145 7575 8606 9991
1283 2564 5056 6469 7831 8618
1305 2582 5120 6538 7853 8649
1341 2797 5122 6550 7877 8656
1388 3003 5142 6563 7957 8665
1406 3136 5402 6831 8054 8900

DAY - KUIL SERIES Dr No:161
1st Prize Rs.100000/- 563285
2nd Prize Rs.7000/- 65488
3rd Prize Rs.3500/-
02587 05592 15570 30283 33488
50750 53731 55246 65620 73129
4th Prize Rs.200/-
0230 0918 1025 2258 2910 3572 3683
4709 9596 9866
5th Prize Rs.100/-
1413 1511 1712 2134 5848 6362 7360
7814 9346 9582
6th Prize Rs.50/-
0216 1240 3352 4704 6392 7869 9372
0227 1322 3440 4872 6444 7903 9428
0292 1355 3490 4922 6514 8249 9440
0317 1506 3498 4999 6651 8465 9451
0347 1772 3587 5195 6660 8516 9689
0376 1805 3641 5251 6737 8662 9731
0412 2076 3911 5370 6773 8779 9754
0635 2172 3999 5419 6820 8823 9778
0771 2520 4028 5557 6963 8838 9888
0784 2613 4127 5635 7083 8977 9912
0964 2761 4396 5989 7142 8990
1120 2896 4494 5998 7318 9200
1121 2909 4543 6012 7821 9206
1209 3034 4586 6289 7832 9280
1234 3321 4605 6294 7866 9338

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:17/11/22

DAY - ROSA SERIES Dr No:161
1st Prize Rs.100000/- 438592
2nd Prize Rs.7000/- 48837
3rd Prize Rs.3500/-
02525 03106 13453 40366 58052
61434 78390 79887 92242 96694
4th Prize Rs.200/-
2643 3380 3773 4869 5252 5570 5802
6512 6984 8477
5th Prize Rs.100/-
0560 2646 3242 3592 4393 4660 4803
5518 5605 6589
6th Prize Rs.50/-
0129 1536 3065 4568 5720 7004 8407
0357 1574 3068 4651 5842 7022 8936
0745 1757 3307 4747 5959 7114 9135
0753 1854 3350 4797 5969 7299 9141
0832 1914 3358 4976 5978 7363 9236
0992 2019 3458 4977 6009 7572 9310
1038 2073 3589 5002 6149 7575 9485
1087 2258 3629 5020 6265 7736 9552
1105 2276 3843 5060 6440 7743 9935
1175 2386 3910 5161 6516 7774 9977
1177 2526 4037 5243 6558 7856
1222 2812 4168 5412 6569 7984
1225 2895 4355 5502 6627 8061
1369 3011 4432 5589 6880 8083
1394 3033 4511 5712 6950 8349

DAY - DEER SERIES Dr No:161
1st Prize Rs.100000/- 369137
2nd Prize Rs.7000/- 69873
3rd Prize Rs.3500/-
18168 19164 20177 32002 47051
53159 64320 70678 75155 91113
4th Prize Rs.200/-
0216 1319 1398 3802 4429 4578 4634
6609 8220 9854
5th Prize Rs.100/-
0465 2366 3143 4417 5414 6758 7000
8346 8540 9876
6th Prize Rs.50/-
0039 0952 2037 3251 4557 6770 9032
0088 0979 2079 3287 4559 6844 9092
0242 1033 2150 3314 4689 6993 9182
0341 1039 2271 3496 4897 7004 9352
0350 1051 2382 3509 4955 7052 9539
0357 1190 2388 3531 5269 7235 9561
0395 1409 2497 3539 5417 7322 9677
0541 1431 2513 3584 5584 7395 9764
0658 1494 2868 3719 5776 7705 9767
0669 1495 2911 3753 5837 7747 9940
0686 1631 2980 3777 5961 7916
0696 1825 2982 4269 6135 8153
0713 1923 3011 4442 6233 8236
0814 1969 3167 4512 6474 8474
0838 2019 3173 4540 6757 8626

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:17/11/22

DAY - THANGAM SERIES Dr No:161
1st Prize Rs.100000/- 296871
2nd Prize Rs.7000/- 51111
3rd Prize Rs.3500/-
02985 03950 04925 13890 45556
50298 51523 65901 69893 90715
4th Prize Rs.200/-
0431 0600 2479 2493 2938 4100 5261
5337 7537 7660
5th Prize Rs.100/-
2785 2974 3001 3384 3999 4231 5731
7176 7571 8310
6th Prize Rs.50/-
0065 1554 3133 4332 6021 7710 9226
0210 1660 3146 4337 6252 7914 9275
0236 2008 3479 4576 6486 7925 9294
0438 2172 3532 4767 6561 8015 9316
0491 2319 3572 4792 6819 8078 9344
0512 2380 3800 4805 6883 8136 9434
0702 2627 3822 4907 7054 8190 9724
0841 2674 3831 4918 7146 8227 9741
0880 2795 3856 4952 7155 8503 9772
1040 2850 3902 5511 7334 8778 9862
1046 2891 3964 5516 7346 8951
1097 2909 4158 5569 7421 8962
1196 2975 4202 5603 7486 8995
1283 3017 4223 5696 7551 9019
1378 3031 4305 5867 7697 9196

DAY - VAIRAM SERIES Dr No:20
1st Prize Rs.50000/- 107438
2nd Prize Rs.7000/- 96926
3rd Prize Rs.3500/-
10355 21083 25171 29757 38237
60881 63349 63742 84659 91582
4th Prize Rs.200/-
0476 0821 1475 1485 1754 1955 3484
5423 6467 7204
5th Prize Rs.100/-
0512 2344 3431 3670 4681 6731 6852
7366 8479 8617
6th Prize Rs.50/-
0002 1390 3723 5413 6489 8403 9402
0259 1442 3741 5433 6529 8506 9433
0378 1576 3769 5441 6951 8585 9491
0526 2140 3803 5448 7112 8749 9618
0595 2182 3807 5569 7134 8848 9624
0629 2464 3878 5576 7203 8880 9703
0801 2484 4167 5582 7360 8930 9723
0805 2516 4337 5710 7365 8978 9762
0916 2743 4447 5891 7474 9122 9833
0919 3163 4471 5924 7684 9165 9999
1142 3170 4511 6127 7767 9206
1262 3214 4588 6170 7813 9211
1277 3250 4638 6173 7954 9255
1318 3591 5155 6204 7965 9270
1372 3689 5241 6281 8195 9351

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:17/11/22

DAY - NALLANERAM SERIES Dr No:161
1st Prize Rs.50000/- 156213
2nd Prize Rs.7000/- 71470
3rd Prize Rs.3500/-
00815 02741 26599 36379 55475
76486 80510 91758 97860 98607
4th Prize Rs.200/-
0626 1158 1282 2323 2622 4678 5012
7933 8070 8644
5th Prize Rs.100/-
0825 1202 1730 2943 3096 3176 3696
5717 7106 9200
6th Prize Rs.50/-
0050 1021 2752 4072 5830 7530 9060
0070 1323 3121 4109 5845 7855 9302
0112 1325 3213 4119 5858 7887 9389
0117 1438 3224 4154 5899 7903 9511
0184 1522 3237 4220 5942 8057 9605
0228 1682 3290 4279 5967 8155 9622
0375 1954 3330 4642 6099 8164 9629
0386 2016 3629 4664 6328 8286 9632
0411 2125 3681 4722 6398 8337 9682
0507 2337 3695 4767 6622 8476 9925
0516 2400 3703 4768 6683 8519
0610 2459 3773 4817 6927 8525
0708 2641 3801 5512 7033 8961
0785 2682 3831 5598 7325 8973
0819 2714 3905 5762 7346 9043

DAY - MANI SERIES Dr No:20
1st Prize Rs.50000/- 598321
2nd Prize Rs.7000/- 90938
3rd Prize Rs.3500/-
14404 18995 21655 41887 49114
58693 60376 74883 88580 93369
4th Prize Rs.200/-
0173 0802 2126 3730 3969 4266 4812
7441 7608 9303
5th Prize Rs.100/-
0131 0698 0800 2792 2980 3479 3518
3856 6961 8614
6th Prize Rs.50/-
0022 1909 3412 4800 6022 7988 8963
0512 2140 3596 4802 6064 7998 8968
0547 2344 3638 4816 6130 8049 9065
0553 2376 3642 4845 6223 8153 9169
0577 2604 3723 4865 6235 8241 9220
0644 2617 3861 4951 6259 8268 9234
0767 2765 3881 5077 6577 8276 9280
0776 2825 4387 5108 6716 8326 9314
1109 2851 4570 5112 6772 8353 9666
1117 3015 4577 5139 6855 8484 9852
1191 3041 4599 5207 6859 8687
1324 3084 4630 5288 7363 8719
1464 3291 4677 5605 7383 8770
1555 3323 4738 5652 7458 8805
1611 3370 4767 5845 7666 8817

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:17/11/22

DAY - KUMARAN SERIES Dr No:161
1st Prize Rs.50000/- 823820
2nd Prize Rs.7000/- 37460
3rd Prize Rs.3500/-
08197 30008 42883 51564 54086
58460 72004 75616 93316 94665
4th Prize Rs.200/-
0142 0472 0999 1550 1581 3591 4458
6052 8566 8596
5th Prize Rs.100/-
0034 0570 0973 1018 1940 3946 5745
5793 5848 6208
6th Prize Rs.50/-
0137 1173 2761 3821 5334 7005 8763
0151 1468 2899 3905 5744 7103 8890
0160 1499 2909 3924 5854 7210 9134
0239 1627 2914 3935 5992 7249 9225
0272 1738 3103 4112 6028 7424 9298
0373 1814 3119 4264 6206 7431 9393
0392 1893 3173 4267 6227 7617 9486
0450 2098 3239 4352 6301 7886 9497
0470 2101 3412 4448 6320 7964 9831
0686 2191 3503 4656 6349 8039 9972
0848 2311 3555 4725 6415 8510
0850 2429 3564 5096 6752 8515
1026 2499 3587 5128 6838 8625
1035 2558 3667 5221 6916 8677
1129 2624 3679 5282 6938 8729

DAY - VISHNU SERIES Dr No:161
1st Prize Rs.50000/- 843476
2nd Prize Rs.7000/- 64297
3rd Prize Rs.3500/-
00229 11881 30700 47636 54399
70573 72367 79878 82374 92149
4th Prize Rs.200/-
0012 0562 4085 4547 5668 6063 6261
6855 7587 7591
5th Prize Rs.100/-
1933 2373 2986 3121 4441 5959 8248
9625 9813 9971
6th Prize Rs.50/-
0161 0977 2100 4148 5590 7099 8311
0227 1073 2105 4192 5670 7223 8332
0369 1267 2106 4299 5750 7430 8396
0460 1438 2130 4325 6202 7474 8868
0472 1492 2182 4397 6219 7523 9266
0501 1508 2493 4448 6252 7666 9279
0554 1648 2710 4562 6347 7728 9363
0616 1654 2714 4689 6359 7739 9471
0666 1784 3261 5087 6462 7742 9511
0694 1812 3730 5203 6464 7794 9566
0725 1885 3770 5303 6573 7826
0730 2047 3791 5319 6645 7878
0744 2067 3869 5362 6712 7889
0871 2075 4022 5370 6831 7942
0905 2099 4109 5569 6878 8197

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:17/11/22

SWARNALAXMI SERIES Dr No:161
1st Prize Rs.50000/- 564730
2nd Prize Rs.7000/- 86237
3rd Prize Rs.3500/-
18579 28952 29325 31130 42601
53611 64114 75313 86710 97644
4th Prize Rs.200/-
1087 1182 1673 1936 1950 2691 4143
5867 7414 7543
5th Prize Rs.100/-
0137 0324 1460 1794 2328 3489 7183
7420 8143 9503
6th Prize Rs.50/-
0090 1397 2524 3499 5702 6985 9161
0207 1413 2592 3527 5757 7023 9186
0222 1441 2610 3592 5766 7127 9336
0353 1559 2664 3603 5829 7198 9393
0418 1561 2790 3620 6011 7211 9422
0433 1618 2884 3914 6017 7314 9528
0606 1620 2897 3934 6048 7318 9588
0612 1686 2953 4138 6099 7523 9658
0762 1715 2999 4357 6146 7547 9664
0829 1738 3002 4750 6270 7625 9995
0935 1901 3053 4876 6448 7928
1154 2007 3230 5097 6505 8518
1157 2086 3279 5102 6800 8804
1174 2110 3342 5275 6803 8972
1375 2371 3384 5677 6852 9037

DAY - LION SERIES Dr No:20
1st Prize Rs.50000/- 139873
2nd Prize Rs.7000/- 52202
3rd Prize Rs.3500/-
17480 28197 28908 39106 41262
52792 63469 74938 85610 96631
4th Prize Rs.200/-
0184 0983 3043 4948 5612 5943 8034
8294 8392 9272
5th Prize Rs.100/-
1272 2374 3825 4600 4664 6406 6687
6765 8592 8705
6th Prize Rs.50/-
0068 0939 2625 4831 5865 7155 8890
0164 1072 2720 4835 6044 7267 9112
0177 1208 2886 4840 6132 7335 9117
0239 1231 3159 4856 6284 7395 9607
0278 1590 3239 4881 6336 7464 9735
0281 1705 3587 5132 6411 7503 9798
0403 1781 3876 5165 6416 7663 9800
0410 1898 4002 5175 6527 7740 9859
0494 1925 4296 5195 6545 7755 9920
0531 1969 4366 5318 6789 7802 9927
0677 2045 4540 5470 6854 7901
0697 2051 4556 5479 6874 8121
0710 2140 4617 5492 7036 8190
0810 2196 4742 5523 7089 8304
0824 2298 4808 5712 7152 8809

# కొత్త సచివాలయం రెడీ!

≫ ఇంటీరియర్ డిజైన్,ఎలక్ట్రికల్,ప్లంబింగ్,కలరింగ్,ఫ్లోరింగ్,మార్బుల్స్ ,పోర్టికోల నిర్మాణం ఏకకాలంలో చేపడుతున్నారు. గ్రీన్ బిల్డింగ్ పద్ధతిలో సచివాలయానికి ఇప్పటికే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టారు. త్వరలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో సిఎం కెసిఆర్ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. భవనం లోపల కలియ తిరిగిన సిఎం పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనుకున్న సమయానికి నిర్మాణం పూర్తయ్యేలా అధికారులు,ఇంజనీర్లకు సిఎం కెసిఆర్ పలు సూచనలు చేశారు. అనంతరం సచివాలయం నుంచి ముఖ్యమంత్రి అక్కడ నుంచి బయల్దేరి వెళ్లారు. తొలుత 6లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో సచివాలయ భవన సముదాయాన్ని నిర్మించాలని నిర్ణయించినా ప్రస్తుతం అది 8.60 లక్షల చదరపు అడుగులకు చేరింది. గ్రౌండ్ ఫ్లోర్ కాకుండా ఏడు అంతస్తులు నిర్మిస్తున్నారు.

2019 జూన్‌లో సచివాలయ నూతన భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి కెసిఆర్ శంకుస్థాపన చేశారు. నమూనాలు సిద్ధమై తొలి స్లాబు వేసేందుకు 2021 జనవరి అయింది. కరోనా కారణంగా నాలుగు నెలల పాటు ఆశించిన స్థాయిలో పనులు జరగలేదు. ఆ తర్వాత నుంచి పనుల వేగాన్ని పెంచారు. అన్ని అంతస్తుల్లోనూ పనులు ఒకేసారి జరిగేలా రహదారులు,భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రణాళికను రూపొందించడంతో పాటు పనుల తీరుతెన్నులను రోజులవారీగా సమీక్షిస్తున్నారు. త్వరలో భవన ప్రాంగణాన్ని పూర్తి స్థాయిలో అందజేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. 150-200 ఏండ్ల వరకు చెక్కు చెదరకుండా ఉండేలా సెక్రటేరియట్‌ను నిర్మిస్తున్నారు. దీనికోసం అధికారులు,నిర్మాణ సంస్థ ప్రత్యేక దృష్టి సారించాయి. రూ.617 కోట్లతో నిర్మితమవుతున్న నూతన సచివాలయ భవనాన్ని గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్ పద్ధతిలో నిర్మిస్తున్నారు. నూతన సచివాలయ భవనంలోకి సహజమైన గాలి,వెలుతురు వచ్చేలా నిర్మిస్తున్నారు. సిఎం కెసిఆర్ పరిశీలన సమయంలో ఆయన వెంట రోడ్లు,భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి,ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో పాటు తదితరులు ఉన్నారు.

# నెలలోగా రోడ్ల మరమ్మతులు

≫ ప్రతిభావంతంగా పర్యవేక్షణ చేసే విధంగా పని విభజన జరగాలన్నారు. ఇందుకు సంబంధించి అధికారులు సమీక్షించుకుని ప్రభుత్వానికి నివేదిక ఇస్తే వచ్చే మంత్రివర్గ భేటీ అమోదించే అవకాశం ఉంటుందన్నారు. ం పాడైన రోడ్లకు మరమ్మతులు,బాధ్యతల వికేంద్రీకరణపై చర్చించారు.. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు రోడ్ల మరమ్మత్తులకు త్వరలోనే టెండర్లు పిలిచి సంబంధిత పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ఈ మేరకు ఉన్నతాధికారులను మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ట్రాక్టర్లు కేజ్ వీల్స్‌తో రోడ్లపై ప్రయాణించడం వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని అధికారులు ప్రస్తావించారు. రైతులకు,ట్రాక్టర్ల యజమానులు,డ్రైవర్లకు అవగాహన కల్పించాలని సిఎం కెసిఆర్ సూచించారు. సాంప్రదాయ పద్ధతిలో కాకుండా చైతన్యవంతంగా విభిన్నంగా ఇంజనీర్లు ఆలోచన చేయాలని రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించుకుని మరమ్మత్తులు చేయాలని సిఎం కెసిఆర్ ఆధికారులను ఆదేశించారు.

చెక్కు చెదరకుండా అద్దాల మాదిరిగా రోడ్లను ఉంచేందుకు నిరంతర నిర్వహణ చేపట్టాల్సిన బాధ్యత ఆర్ అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖలదేనని, ఈ దిశగా ఈ శాఖలో పరిపాలనా సంస్కరణలు అమలు చేయాలన్నారు. రోడ్లకు వాడే మెటీరియల్ ఉత్పత్తిని హైదరాబాద్ కేంద్రంగా చేసుకోవాలని తద్వారా సమయాన్ని నాణ్యతను కాపాడుకోవచ్చునని, అందుకు సంబంధించి చర్యలు చేపట్టాలని సూచించారు.రాష్ట్రంలోని రోడ్ల మరమ్మత్తు కోసం ఇరిగేషన్ శాఖకు మాదిరిగానే ఆర్ అండ్ బి శాఖకు కూడా మెయింటెన్స్ నిధులు పెంచామని పేర్కొన్నారు. కింది స్థాయి ఇంజనీర్లు ప్రతి చిన్న పనికి హైదరాబాద్‌కు వచ్చి సమయం వృధా చేసుకోకుండా వారి స్థాయిని బట్టి వారే స్వయంగా ప్రజావసరాల దృష్ట్యా,నిధులను ఖర్చు చేసే విధంగా ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని తెలిపారు. ఎవరితో సంబంధం లేకుండా ఖర్చు చేసేందుకు డీఈఈ,ఈఈ,ఎస్ఈ స్థాయిలోనే ఇంజనీర్లు ఎవరి దగ్గర ఎన్ని నిధులు కేటాయించాలో చర్చించి నిర్ణయించాలని అధికారులకు సూచించారు.

రోడ్ల మెయింటెనెన్స్ పనులు సమర్థవంతంగా ఉండాలంటే ఆ బాధ్యతను ఏ స్థాయి ఇంజనీరుకు అప్పగించాలో కూడా నిర్ణయించుకోవాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ మాదిరిగా వొక సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను తయారు చేసుకుని రోడ్లను నిత్యం పర్యవేక్షించాలన్నారు. రోడ్లు ఎక్కడెక్కడ ఏ మూలన పాడయ్యాయో సంబంధించిన పూర్తి వివరాలు క్షేత్ర స్థాయి ఇంజనీర్ల దగ్గర ఉండాలన్నారు.




గురువారం న్యూఢిల్లీలో జరిగిన సిఐఐ సమ్మిట్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తదితరులు

# రుణ పరిమితి పెంపునకు యత్నాలు

## దగ్గర పడుతున్న 2022-23 ఆర్థిక సంవత్సరం

### డిసెంబరు చివరి నాటికి రూ.28,500 కోట్లకు అప్పులు

### నాల్గవ క్వార్టర్‌లో రూ.15,500 కోట్లకే అవకాశం

### పెంచాలంటూ ఢిల్లీకి రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న నేపథ్యంలో చివరి రుణ పరిమితి పెంపుపై తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేపట్టింది. ఆర్థిక నియంత్రణలో భాగంగా బడ్జెట్‌లో పేర్కొన్న అప్పుల్లో కేంద్రం కోత పెట్టిన కారణంగా రుణ పరిమితిని పెంచే విషయంలో రాష్ట్రం తీవ్ర యత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఆర్థిక శాఖ అధికారులు అనుమతి కోసం రిజర్వ్ బ్యాంక్‌తో సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ఇప్పటికే ఢిల్లీలో మకాం వేశారు. ఇదే సమయంలో వివిధ శాఖల్లో ఉన్న పెండింగ్‌ని నిధులను మంజూరు చేయాలని ఆయా విభాగాల అధికారులు ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జనవరి నుండి మార్చి వరకూ చివరి క్వార్టర్‌కు సంబంధించి నిధుల వినియోగం పెద్దఎత్తున చేయాల్సి ఉంటుంది. ఈ చివరి క్వార్టర్‌లో కేవలం రూ.15,500 కోట్లకు మాత్రమే అప్పులు చేసేందుకు అవకాశం ఉండడంతో ఆర్థిక సంవత్సరాంతానికి లావాదేవీలు పూర్తి చేయాల్సిన తరుణంలో ఈ నిధులు ఏ మూలకూ రావని ఆర్థిక శాఖ అధికారులు ఆందోళన చెందుతున్నారు ప్రతీ నెలా రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఖర్చులకే సరిపోని పరిస్థితి నెలకొంది. కేవలం అప్పుల మీదే ఆధారపడి వ్యవసాయ రుణాల మాఫీ, దళితబంధు, రైతు బంధు తదతర పథకాలతో పాటు, తెచ్చిన అప్పులకు కిస్తీలు, వాటికయ్యే వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. ఈ ఖర్చులతో పాటుగా, వివిధ కార్పొరేషన్ల పేరుతో తీసుకున్న రుణాలను సైతం ఎఫ్ఆర్ఎంబి పరిధిలోకి తీసుకురావడంతో దానికి మించి ఉన్న వాటిని ఇచ్చే అప్పుల నుండి నాలుగు వాయిదాలుగా కేంద్రం కోత పెడుతోంది. ప్రస్తుత 2022-23 వార్షిక అంచనా బడ్జెట్‌లో రూ.53 వేల కోట్ల అప్పులు చేయనున్నట్లు రాష్ట్రం పేర్కొంది. అయితే ఆర్థిక నియంత్రణలో భాగంగా రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో పేర్కొన్న ఈ అప్పుల్లో కేంద్రం రూ.8,814 కోట్లు కోత పెట్టింది. దీంతో రూ.44,186 కోట్లు మాత్రమే అప్పులు చేసేందుకు అవకాశం ఉంది. ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబరు నెలాఖరు నాటికి తెచ్చిన అప్పులు 28,500 వేల కోట్ల రూపాయలకు చేరనున్నాయి.

దీంతో ఆర్థిక సంవత్సరం చివరి క్వార్టర్‌లో కేవలం రూ.15,500 కోట్లకే అప్పులు చేసేందుకు వీలుంటుంది. మరోపక్క పాత అప్పుల కిస్తీలు, వాటి వడ్డీలకు నెల నెలా చెల్లింపులు పెరుగుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీలకే దాదాపు రూ.19 వేల కోట్లు కట్టాల్సి వస్తోంది. ఇందుకు గాను ప్రతీ నెలా సగటున రూ.1,583 కోట్లను బడ్జెట్ నుండి చెల్లిస్తోంది. ఇవి కాకుండా పాత అప్పుల వాయిదాలకు కనీసం నెలకు రూ.2 నుండి 3 వేల కోట్ల వరకూ కడుతోంది. ఈ నేపథ్యంలో ప్రతీ నెలా దాదాపు 4 వేల కోట్ల రూపాయలకు పైగా కిస్తీలు, వాటికి వడ్డీలకే పోతున్నాయి. మరోపక్క ఆర్థిక సంవత్సరం ముగిసే సమయం దగ్గర పడుతుండడంతో వివిధ విభాగాలకు చెల్లించాల్సిన నిధులు తప్పనిసరి కావడంతో రుణ పరిమితిని పెంచాలని రిజర్వ్ బ్యాంక్ అధికారులను రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు కోరుతున్నారు.

## వారం - వర్జ్యం

**18-11-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ
దశమి పూర్తి; పుబ్బ రా.08-10
వర్జ్యం తె.3-46 ల 05-27
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు బాధ్యతలు అధికం. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మిథునం:** వివాదాలు సమసిపోతాయి. వ్యవసాయ భూమి కొనుగోలు సూచన.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**సింహం:** ఆలోచనలు ఫలిస్తాయి. శత్రువులు మిత్రులవుతారు. గృహ యోగం.

**కన్య:** ముఖ్యమైన పనులు వాయిదా పడతాయి. చిరు వ్యాపారులకు సామాన్యం.

**తుల:** ఎదురు చూస్తున్న శుభ సమాచారం తెలుస్తుంది. ఉద్యోగులకు స్థాన చలనం.

**వృశ్చికం:** విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**ధనుస్సు:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. వృత్తి వ్యాపారస్తులకు సామాన్యం.

**మకరం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందలేకపోవచ్చు. ప్రముఖులతో పరిచయం.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**మీనం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభం.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

## అస్వస్థతకు గురైన గడ్కరీ

≫ వెంటనే అధికారులు కార్యక్రమాన్ని ఆపేశారు. ఆయనను పక్కనున్న గ్రీన్ రూమ్‌లోకి విశ్రాంతి కోసం తీసుకెళ్లారు. అక్కడ ఆయనకు ప్రథమ చికిత్స చేసి సెలైన్ ఎక్కించారు. ఆయనకు బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గినట్లు డాక్టర్లు తెలిపారు. ఆ తర్వాత గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేసి సిలిగిరి నుంచి సీనియర్ డాక్టర్లను ఆగమేఘాలపైరప్పించారు.ఆయన ఆధ్వర్యంలో చికిత్స కొనసాగింది. అనంతరం డార్జిలింగ్ బిజెపి ఎంపి రాజు బిస్తా నితిన్ గడ్కరీని తన నివాసానికి తీసుకెళ్లారు. మటిగారలోని తన నివాసంలో గడ్కరీకి చికిత్స అందించేందుకు ఏర్పాట్లుచేశారు. వైద్య బృందం రాజు బిస్తా నివాసానికి చేరుకుంది. రూ.1,206 కోట్ల విలువైన మూడు నేషనల్ హైవే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసేందుకు నితిన్ గడ్కరీ వెళ్లారు.

## దేశ వ్యాప్త సమ్మె

≫ స్థాయిలో నియామకాలు తగ్గడమే కాకుండా, ఖాతాదారుల గోప్యత, వారి డబ్బు ప్రమాదంలో పడే అవకాశం ఉందని బ్యాంకు ఉద్యోగ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే కొన్ని బ్యాంకులు పారిశ్రామిక వివాదాల చట్టాన్ని కూడా ఉల్లంఘిస్తున్నాయని ఆరోపిస్తున్నాయి.

## 18 నుంచి కంటి వెలుగు

≫ కొనసాగింది. కంటి వెలుగు కోసం ప్రభుత్వం రూ.106 కోట్ల ఖర్చు చేసింది కూడా. అయితే ఈ పథకంలో భాగంగా కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి కళ్లద్దాలతో పాటు మందులు కూడా ప్రభుత్వం పంపిణీ చేసింది. ఈ కార్యక్రమం అప్పుడు విజయవంతమైంది.

## ఎపి మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు నాన్‌బెయిలబుల్ వారంట్

**అనంతపురం, నవంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్‌పై కళ్యాణదుర్గం జూనియర్ సివిల్ కోర్టు బుధవారం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఇందులో భాగంగా వివరాల్లో వెళ్లే 2017లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ర్యాలీ నిర్వహించడంతోపాటు నియమావలి ఉల్లంఘన కింద బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్‌లో అప్పటి తహశీల్దారు డివి సుబ్రహ్మణ్యంఫిర్యాదు చేయడంతో పోలీసులు సెక్షన్ 188 కింద కేసు నమోదు చేశారు. విచారణకు పదే పదే గైర్హాజరు కావడతంఠ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు తెలిసింది. ఈ కేసులో ఆమెతోపాటు అప్పటి వైసీపీ కన్వీనర్ యు.రామాంజినేయులు, మరో ఆరుగురు విచారణకు పదేపదే గైర్హాజరు కావడంతో కళ్యాణదుర్గం జూనియర్ సివిల్ జడ్జ్ సుభాన్ నాన్‌బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ చేశారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రూ.25 లక్షలవరకూ గృహరుణాలు

● కేంద్రానికి ఏడో వేతన సంఘం సిఫారసులు



**న్యూఢిల్లీ, నవంబరు 17:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏర్పాటుచేసిన ఏడోవేతన సవరణసంఘం ఉద్యోగులకు అనేక సదుపాయాలను సిఫారసుచేసింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక ప్రత్యేకపథకం ద్వారా రూ.25 లక్షలవరకూ రుణం కూడా పొందే వెసులుబాటు ఉంది. ప్రభుత్వంనుంచి వచ్చే సదుపాయాల్లో గృహనిర్మాణ అడ్వాన్స్ కూడా ఉంది. హెచ్‌బిఎ అని చెపుతుంటారు. ఈ పథకం కింద ఉద్యోగులు గృహరుణాలను 7.1శాతం వార్షిక వడ్డీతోనే పొందే అవకాశం ఉంది. 2023 మార్చి 31వ తేదీవరకూ ప్రస్తుతం ఉన్న వడ్డీతోనే అడ్వాన్సులు తీసుకోవచ్చు. హెచ్‌బిఎ అడ్వాన్స్ వడ్డీరేటును తగ్గిస్తూ కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ 2022 ఏప్రిల్ ఒకటవ తేదీ మెమొరాండమ్ విడుదలచేసింది. ఈ ఆర్థికసంవత్సరంముగిసేవరకూ 7.1శాతం వార్షిక వడ్డీ అమలుచేస్తారు. ఏడోపే కమిషన్ సిఫారసులమేరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు హెచ్‌బిఎ లభిస్తుంది. ఉద్యోగులు కొత్త ఇంటినిర్మాణం, ఇంటినిర్మాణంకోసం ప్లాట్‌కొనుగోలు, ఇప్పటికే ఉంటున్న ఇంటిని విస్తరించడం, సిద్ధంగ ఆఉన్న ఇళ్లను కొనడం, హౌసింగ్ బోర్డులు, డెలవప్‌మెంట్ అతారిటీలు, రిజిస్టరు అయిన బిల్డర్లనుంచి ఫ్లాట్లుకొనుగోలుచేయడంకోసం అడ్వాన్సు తీసుకోవచ్చు. దీనిపై వడ్డీచెల్లించాల్సి ఉంటుంది. బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలతోపోలిస్తే హెచ్‌బిఎ వడ్డీరేటు తక్కువ. ఎస్‌బిఐలో హోమ్‌లోన్‌కు 8.40శాతం ఉంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు హెచ్‌బిఎ 7.1శాతం మాత్రమే వడ్డీ వసూలుచేస్తారు. 2017 నిబంధనలప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 34 నెలల బేసిక్ వేతనం అడ్వాన్స్‌గా తీసుకోవచ్చు. గరిష్టంగా 25లక్షలవరకూ రుణం లభిస్తుంది. ఒకవేళ కొనాలనుకున్న ఇల్లు, ఫ్లాట్ విలువ రూ.25 లక్షలలోపు ఉన్నట్లయితే వాటి విలువ ఎంత ఉంటే అంత రుణం లభిస్తుంది. ఇంటిని విస్తరించాలనుకున్నా 34 నెలల బేసిక్ వేతనం తీసుకోవచ్చు. కానీ గరిష్టంగా రూ.10 లక్షలే రుణం వస్తుంది. గ్రామీణప్రాంతాల్లో ఇంటినిర్మాణం, విస్తరణచేస్తే వాస్తవ వ్యయంలో 80శాతమే రుణం లభిస్తుంది. అయితే ఈ ప్రాంతం నగరపరిధిలోకి వస్తుందని ఆశాఖ అధిపతి ధృవీకరిస్తే నూరుశాతం అడ్వాన్స్ తీసుకోవచ్చు. హెచ్‌బిఎకు కొన్ని పరిమితులున్నాయి. ఉద్యోగి కనీసం పదేళ్ల నిరంతర సర్వీస్‌తో ఉండాలి. దీన్ని ఐదేళ్లకు తగ్గించాలనికమిషన్ సిఫారసుచేసింది. భార్యభర్తలిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులే అయితే ఇంటినిర్మాణ అడ్వాన్స్‌ను వేర్వేరుగా పరిగణించాలనికూడా కమిషన్ సిఫారసుచేసింది. ఇప్పటికే బ్యాంకులు, ఫైనాన్స్‌సంస్థలనుంచి గృహరుణాలుతీసుకున్న ఉద్యోగులు ఈపథకానికి మారేలా నిబంధనలు సవరించాలనికూడా ఏడోవేతన సంఘం కేంద్రానికి సిఫారసులుచేసింది.



## అంబేద్కర్ నివాసం 'రాజ్‌గృహ'ను వారసత్వ సంపదగా కాపాడుతాం

మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే

**ముంబయి, నవంబరు 17 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు చెందిన ముంబయిలోని నివాసం 'రాజ్‌గృహ'ను మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే సందర్శించారు. అంబేద్కర్ నివసించిన ఆ ఇంటిని వారసత్వ సంపదగా పరిరక్షిస్తామని షిండే తెలిపారు. బుధవారం ముంబయి దాదర్ ప్రాంతంలోని రాజ్‌గృహను సందర్శించిన ఆయన దివంగత నేత అంబేద్కర్, ఆయన సతీమణి రమాబాయి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మూడంతస్తుల రాజ్‌గృహ భవనంలో మ్యూజియం ఉంది. మొదటి అంతస్తులో స్టడీ రూమ్ ఉంది. రెండో, మూడో అంతస్తుల్లో ఉన్న అంబేద్కర్ కుటుంబసభ్యులను షిండే కలిశారు. ఈ సందర్భంగా షిండే మీడియాతో మాట్లాడుతూ..అంబేద్కర్ దేశానికే గర్వకారణమన్నారు. ఆయన నివసించిన ఇల్లు చారిత్రక సంపద అన్నారు. ఆ తర్వాత సిఎం షిండే, డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో కలిసి ఇందు మిల్స్ కాంపౌండ్‌ను సందర్శించారు. అక్కడ అంబేద్కర్ అంతర్జాతీయ స్మారక చిహ్నం నిర్మాణ పనులను సమీక్షించారు. బాబా సాహెబ్ నివాసంతోపాటు మ్యూజియంలో అంబేద్కర్ వినియోగించిన వస్తువులు, ఆయన అధ్యయన గది, రాసిన పుస్తకాలు, ఆయన వాడిన కలం, తదితర అమూల్యమైన వస్తువుల్ని చూసే అవకాశం తనకు లభించిందని షిండే ట్వీట్ చేశారు.

## జమ్మూకాశ్మీర్ లోయలో పడిన వాహనం

8 మంది దుర్మరణం

జమ్ము: జమ్మూకాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కిష్టవార్ జిల్లాలో ఓ టాటాసుమో వాహనం అదుపుతప్పి లోయలో పడిన ఘటనలో 8మంది మరణించారు. ఈ దుర్ఘటనపై కిష్టవార్ డిసిపి దేవాన్ష్ యాదవ్ మాట్లాడుతూ..ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఉన్న 8మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలస్యార్ రోడ్డుపై మార్వా ప్రాంతంలోని టాటాపణివైపు వెళ్తుండగా బుధవారం సాయంత్రం 6 గంటలవేళ ఈ ఘటన జరిగింది. అతివేగం వల్లే ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నట్లు గుర్తించారు. ఈ దుర్ఘటనలో మృతి చెందినవారి కుటుంబసభ్యులకు జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా సంతాపం తెలిపారు. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు.

## టోల్‌ప్లాజా ఉద్యోగిపై దాడి చేశాడన్న ఆరోపణతో ఆప్ నేతపై కేసు నమోదు!

**న్యూఢిల్లీ, నవంబరు 17:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల వేళ నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఆప్ అభ్యర్థి కిడ్నాప్ వ్యవహారం



మరువక ముందే మరో ఆప్ నేత హల్‌చల్ చేశారు. టోల్ ప్లాజా వద్ద ఆప్ గుజరాత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ జగ్మల్‌వాలా రెచ్చిపోయారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై బిజెపి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల ప్రకారం ఆమ్ ఆద్మీ పార్టీ గుజరాత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్, సోమ్‌నాథ్ నియోజకవర్గం నుండి పార్టీ అభ్యర్థి జగ్మల్ వాలా టోల్ ప్లాజా వద్ద ఓవరాక్షన్ చేశారు. వెరావల్ సమీపంలోని దరి టోల్ ప్లాజా నుండి జగ్మల్ వాలా తన అనుచరులతో కలిసి మూడు వాహనాల్లో వెళుతున్నారు. ఈ క్రమంలో వారిని టోల్ ప్లాజా సిబ్బంది నిలిపివేశారు. దీంతో ఆగ్రహానికి లోనైన ఆప్ నేత అక్కడున్న సిబ్బందితో గొడవపడ్డారు. టోల్ బూత్ ఉద్యోగిపై దాడికి దిగారు. ఈ ఘటన అంతా ప్లాజాలోని సిసిటివిలో రికార్డయింది. ఇక, ఈ ఘటనపై టోల్ బూత్ వర్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆప్ నేత జగ్మల్ వాలాపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారిని తన సొంత కార్యాలయంలో బెదిరించి కొట్టిన కేసులో జగ్మల్ వాలా ఇప్పటికే జైలు శిక్ష అనుభవించాడు. కాగా మరికొద్దిరోజుల్లో గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ ఉండగా ఆప్ కీలక నేత ఇలా ప్రవర్తించడం పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గుజరాత్‌లో ఆప్ అభ్యర్థి కిడ్నాప్‌కు గురయ్యారని ఆ పార్టీకి చెందిన నేతలు ఆరోపణలు చేసిన వేళ స్వయంగా అభ్యర్థి కంచన్ జరీవాల్ ఈ ఆరోపణలను కొట్టిపారేశారు. తనను ఎవరూ కిడ్నాప్ చేయలేదని వీడియో సందేశం విడుదల చేశారు. తన మనస్సాక్షి చెప్పినట్లే చేశానని, స్వచ్ఛందంగా నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు వెల్లడించారు. ఇందులో ఎవరి ప్రమేయం లేదని, ఎవరి ఒత్తిడి లేదని స్పష్టం చేశారు. దీంతో ఆప్ నేతలు షాక్ అయ్యారు.

శ్రద్ధా హత్య కేసులో..

## నిందితుడు అఫ్తాబ్‌కు లై డిటెక్టర్ పరీక్ష

మరో 5 రోజుల పోలీస్ కస్టడీ

**న్యూఢిల్లీ, నవంబరు 17 :** శ్రద్ధా వాకర్(26) హత్య కేసులో నిందితుడు అఫ్తాబ్ పూనావాలా(28)కు నార్కో అనాలిసిస్ పరీక్ష (లై డిటెక్టర్ టెస్ట్) నిర్వహించేందుకు ఢిల్లీలోని స్థానిక కోర్టు అనుమతి ఇచ్చింది. మరో ఐదు రోజుల పోలీస్ కస్టడీకి కూడా అంగీకరించింది. గత శుక్రవారం అఫ్తాబ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతని కస్టడీ గురువారంతో ముగిసింది. దాంతో, అతణ్ని పోలీసులు వర్చువల్‌గా కోర్టులో ప్రవేశపెట్టారు. అంతకుముందు కోర్టు వద్ద న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. అతడిని జిహాదీగా పేర్కొంటూ ఉరి తీయాలని డిమాండ్ చేశారు. దాంతో, అతడిని ప్రత్యక్షంగా కోర్టుకు తీసుకురాలేదు. హిందూ యువతులను లవ్ జిహాదీలో భాగంగా లొంగదీసుకొని ముస్లింలుగా మార్చేందుకు యత్నిస్తున్నారని హిందూ రైట్‌వింగ్ సంస్థలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే..
హత్యకు గురైన శ్రద్ధాకు చెందిన ఫోన్, హంతకుడు వాడిన ఆయుధం(కత్తి)లాంటి కీలక ఆధారాలు ఇంకా లభ్యం కాలేదు. విచారణలో అఫ్తాబ్‌ను దోషిగా రుజువు చేయడానికి అవి అత్యంత కీలకమైన ఆధారాలు. అఫ్తాబ్ ఈ హత్యను పక్కా ప్రణాళికతో సాక్ష్యాలు దొరక్కుండా చేసినట్లు భావిస్తున్నారు.
హత్య జరిగి ఆరు నెలలు కావడంతో ఆధారాలు సేకరించడం క్లిష్టంగా మారింది. దాంతో, అతడిని మరో ఐదు రోజులపాటు తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టుకు విన్నవించారు. ఈ కేసులో ఆధారాల సేకరణ కోసం అతడిని హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌కు పోలీసులు తీసుకెళ్లనున్నారు. ఈ ఏడాది మే నెలలో శ్రద్ధను ఢిల్లీకి తీసుకొచ్చి హత్య చేయడానికి ముందు వారిద్దరూ హిమాచల్‌లోని పార్వతిలోయలో గడిపారు.
మహారాష్ట్రకు చెందిన అఫ్తాబ్, శ్రద్ధాలు మూడేళ్లపాటు సహజీవనం చేశారు. పెళ్లి చేసుకోవాలని శ్రద్ధా కోరడంతో అఫ్తాబ్ ఆమెను మే 18న గొంతుకోసి చంపాడు. ఆ తర్వాత శవాన్ని 35 ముక్కలు చేసి వాటిని ఫ్రిజ్‌లో దాచాడు. 18 రోజులపాటు వాటిని రాత్రివేళల్లో నిర్మానుష్య ప్రాంతాలకు తీసుకెళ్లి విసిరేశాడు. శ్రద్ధా శరీర భాగాలు ఫ్రిజ్‌లో ఉండగానే..అఫ్తాబ్ మరో యువతిని డేటింగ్ పేరుతో మోసగించి పలుమార్లు తన అపార్ట్‌మెంట్‌కు తీసుకొచ్చినట్లు వెల్లడైంది.

## మాజీ ఎమ్మెల్సీకి ఐటి షాక్

**బెంగళూరు, నవంబరు 17:** కర్ణాకటలో కొన్ని నెలల్లో శాసన సభ ఎన్నికలు జరగనున్నాయి. మాజీ ఎమ్మెల్సీ, మాజీ సిఎంకు సన్నిహితురాలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలికి గురువారం ఐటి శాఖ అధికారులు షాక్ ఇచ్చారు. లేడీ లీడర్‌తో పాటు ఆమె అల్లుడు ఇల్లు, కార్యాలయాలు, లేడీ లీడర్ ఇంటిలో, వాళ్ల తోటల్లో పనిచేస్తున్న పనివాళ్ల ఇళ్లల్లో కూడా ఐటి శాఖ అధికారులు సోదాలు చేస్తున్నారు. మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే కేంద్ర ప్రభుత్వానికి చెప్పి లేడీ లీడర్ ఇంటి మీదకు ఐటి శాఖ అధికారులను పంపించారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో ఉద్రికత్త



పరిస్థితులు నెలకొన్నాయి. చిక్కమగళూరులోని గాయిత్రీ శాంతేగౌడ ఇంటిలో గురువారం ఐటి శాఖ అధికారులు సోదాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ లేడీ లీడర్ గాయత్రీ శాంతేగౌడ ఇంటితో పాటు ఆమెకు చెందిన క్రషర్ ఉన్న గ్రామంలో, గాయిత్రీ శాంతేగౌడ ల్లుడు నివాసం ఉంటున్న హాసన్ జిల్లాలోని బేలూరులోని ఇంటిలో, కార్యాలయాలు, లేడీ లీడర్ ఇంటిలో, వాళ్ల తోటల్లో పనిచేస్తున్న పనివాళ్ల ఇళ్లల్లో కూడా ఐటి శాఖ అధికారులు సోదాలు చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ గాయిత్రీ శాంతేగౌడ గత విధాన పరిషత్ ఎన్నికల్లో పోటీ చేశారు.
ఆ సందర్భంలో బిజెపి అభ్యర్థి ప్రాణేష్ చేతిలో కేవలం 6 ఓట్ల తేడాతో గాయిత్రీ శాంతేగౌడ ఓడిపోయారు. కొన్ని నెలల్లో జరగనున్న శాసన సభ ఎన్నికల్లో చిక్కమగళూరు నుంచి బిజెపి ఎమ్మెల్యే, మాజీ మంత్రి సీటీ. రవి మీద పోటీ చేయడానికి గాయిత్రీ శాంతేగౌడ ఇప్పటి నుంచి ప్రయత్నాలు చేస్తున్నారు. గాయత్రి శాంతేగౌడ ఇంటిలో ఐటి అధికారులు సోదాలు చేస్తున్నారని తెలుసుకున్న చిక్కమగళూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె ఇంటీ దగ్గరకు చేరుకుని ఆందోళనకు దిగారు. మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే కేంద్ర ప్రభుత్వానికి చెప్పి లేడీ లీడర్ ఇంటి మీదకు ఐటి శాఖ అధికారులను పంపించారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చిక్కమగళూరు పోలీసులు గాయిత్రీ శాంతేగౌడ ఇంటి దగ్గర గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అంక్షలు ఉన్నప్పటికీ రష్యా చమురు దిగుమతి ఆపబోము

సరఫరాలో సమస్యలుంటే ఎదుర్కొనేందుకు సిద్ధం

కేంద్ర మంత్రి హార్‌దీప్‌సింగ్ పూరి

**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతోన్న వేళ రష్యాపై పాశ్చాత్యదేశాలు ఆంక్షలు విధిస్తున్నప్పటికీ భారత్ మాత్రం చౌకలో లభిస్తోన్న ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్యా నుంచి దిగుమతి చేసుకునే చమురు ధరపై జి7 కూటమి పరిమితిని ప్రతిపాదించింది. అయినప్పటికీ భారత్ ఎటువంటి ఒత్తిడికి గురికావడం లేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హార్‌దీప్‌సింగ్ పూరి పేర్కొన్నారు. అది జరిగినప్పుడు దానిపై ఆలోచిస్తాం. మోడీ ప్రభుత్వం దానిని ఒత్తిడిగా భావించడం లేదు. మాకు ఎలాంటి భయం, ఆందోళన లేదు. సరఫరాలో ఏమైనా సమస్యలు తలెత్తితే వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగానే ఉన్నాం అని కేంద్ర మంత్రి హార్‌దీప్ సింగ్ పూరి పేర్కొన్నారు. గ్రేటర్ నోయిడాలో జరుగుతోన్న వరల్డ్ ఎల్‌పిజి వీక్ 2022లో పాల్గొన్న ఆయన రష్యా ఇంధనం దిగుమతిపై ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. ఇతర దేశాలకు చమురు ఎగుమతి చేస్తూ భారీ ఆదాయాన్ని పొందుతోన్న రష్యా దూకుడుకు అడ్డుకట్ట వేసేందుకు పాశాత్య దేశాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఉక్రెయిన్ యుద్ధంపై ఖర్చు చేయకుండా రష్యాను కట్టడి చేయాలని భావిస్తోన్న జి7 కూటమి రష్యా చమురు ధరపై పరిమితులను విధించాలని సెప్టెంబర్‌లో నిర్ణయించాయి. కేవలం ధర పరిమితి లేదా అంతకన్నా తక్కువ ధరకు విక్రయిస్తేనే సరఫరా, ఇన్సూరెన్స్‌ను అనుమతించాలని నిర్ణయించాయి. ఇందుకోసం డిసెంబరు 5 తుది గడువుగా నిర్ణయించాయి. అయితే ఈ ధర పరిమితి ప్రణాళికతో ఏ దేశమైనా చేరితే వారికి ఇంధన సరఫరాను నిలిపివేస్తామని రష్యా హెచ్చరించింది. ఇలా ఓ వైపు జి7 మరోవైపు రష్యా ప్రకటనలు చేస్తోన్న నేపథ్యంలో భారత్ ఒత్తిడికి గురవుతోందని వాదన మొదలయింది. అయినప్పటికీ రష్యా నుంచి చమురు దిగుమతి ఆపబోమని భారత్ స్పష్టం చేస్తోంది.

## నేను సిఎంని, పారిపోతాననుకున్నారా?

హేమంత్ సోరెన్

**రాంచీ, నవంబరు 17:** 'రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నా.. ముఖ్యమంత్రి పారిపోతాడనుకుంటున్నారా.. సమన్లు పంపడం ఇలాగేనా?' అంటూ జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ విచారణ సంస్థలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జార్ఖండ్‌లో అమలు చేస్తున్న కుట్ర ఫలితంగానే తనపై అక్రమ కేసులు నమోదయ్యాయని హేమంత్ ఆరోపించారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న తాను విదేశాలకు పారిపోతయే వ్యక్తిలా ఇడి అధికారులు ట్రీట్ చేస్తున్నారని మండిపడ్డారు. తనకు తెలిసినంతలో బ్యాంకులను వేలకోట్లకు ముంచిన బడా వ్యాపారవేత్తలే దేశం విడిచి పారిపోయారని, ఒక్క రాజకీయ నాయకుడు కూడా అలా పారిపోయిన దాఖలాలు లేవని హేమంత్ సోరెన్ చెప్పారు. మనీలాండరింగ్ కేసులో తనకు సమన్లు పంపడాన్ని తప్పుబట్టిన హేమంత్, తనపై అనర్హత వేటుపడేలా ఉందని చెప్పారు. ఈ మేరకు గురువారం రాంచీలో హేమంత్ సోరెన్ మాట్లాడారు. రాష్ట్రంలోని జార్ఖండ్ ముక్తి మోర్చా, కాంగ్రెస్‌ల ఉమ్మడి ప్రభుత్వాన్ని కూల్చడమే బిజెపి పెద్దల లక్ష్యమని ఆరోపించారు. బొగ్గు గనుల కేటాయింపుల్లో అక్రమాలు జరిగాయంటూ తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి తొందరగా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌కు సోరెన్ విజ్ఞప్తి చేశారు. తన ఎమ్మెల్యే పదవిపై అనర్హత వేటు పడే అవకాశం ఉందని పార్టీ వర్గాలకు చెప్పారు. జార్ఖండ్ ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు బిజెపి ఆడుతున్న నాటకంలో తనపై కేసు నమోదు, ఇడి అధికారుల సమన్లు వంటివి ఒక చిన్న భాగం మాత్రమేనని హేమంత్ సోరెన్ తెలిపారు. ఈ కేసులో నిర్ణయం తీసుకోవడంపై గవర్నర్ రమేష్ బయాస్ నాన్చివేత ధోరణిని అవలంభించడంపై హేమంత్ అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల కమిషన్ నుంచి సెకండ్ ఒపీనియన్ తీసుకుంటామని గవర్నర్ చెప్పారు. అయితే గవర్నర్ కార్యాలయం నుంచి అలాంటి ప్రతిపాదనలేమి అందలేదని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసినట్లు హేమంత్ సోరెన్ తెలిపారు.

## సత్యేంద్రజైన్‌కు బెయిల్ నిరాకరణ

తీహార్ జైలులో

12 మంది సిబ్బంది బదలీ

**న్యూఢిల్లీ, నవంబరు 17 :** ఆమ్ ఆద్మీ పార్టీ నేత సత్యేందర్‌జైన్‌కు ఢిల్లీలోని ప్రత్యేక కోర్టు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన జైన్‌తోపాటు మరో ఇద్దరు నిందితులకు బెయిల్ ఇవ్వడానికి కోర్టు అంగీకరించలేదు. నేరానికి పాల్పడినట్లు ప్రాథమిక సాక్ష్యాలున్నందున బెయిల్ మంజూరు చేయలేమని కోర్టు స్పష్టం చేసింది. వీరి బెయిల్ పిటిషన్లపై ప్రత్యేక కోర్టు గురువారం విచారణ జరిపింది. ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి అయిన జైన్‌ను మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈ ఏడాది మే 30న అరెస్ట్ చేసింది. మరోవైపు జైన్ ప్రస్తుతముంటున్న తీహార్ జైలులో ఆయనకు విఐపి సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆరోపణలు రావడంతో మరో 12 మంది సిబ్బందిని అక్కడి నుంచి బదిలీ చేశారు. ఇప్పటికే తీహార్ జైలు సూపరింటెండెంట్ అజిత్ కుమార్‌ను సస్పెండ్ చేశారు. జైన్‌కు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు రుజువులు చూపే సిసిటివి ఫుటేజ్‌ని ఇడి అధికారులు కోర్టుకు సమర్పించారు. దాంతో, బాధ్యులైన సిబ్బందిపై వేటు వేశారు. జైన్‌ను జైలులో ఆయన కుటుంబసభ్యులతోపాటు ఈ కేసులోని సాక్ష్యులు కలిసినట్లు ఇడి ఆరోపించింది. నిబంధనలకు విరుద్ధంగా జైన్‌ను కలిసినవారిలో ఆయన భార్య పూనమ్ జైన్ కూడా ఉన్నారు.


**PUBLIC NOTICE**
**NATIONAL CONSUMER DISPUTES REDRESSAL COMMISSION**
Under the Consumer Protection Act, 2019
Upbhokta Nyay Bhawan 'F'- Block,
General Pool Office Complex, INA,
New Delhi-110023.
**Telephone**: 011-24608801-04
**Fax:** 011-24651505
**Consumer Complaint No. 868 of 2016**
**Anupam Tiwary ....Complainants**
**Versus**
**BK Oakwood Estates & Ors. ....Opposite Party**
To.
**Opposite Party / Respondent Name:**
**4. Badar-E-Alam Quadri**, Director Flat No. 402/8-2-681/D, Saebaam Apartment, Behind SBI Lane, Road No.12, Banjara Hills, Hyderabad-500034.
**5. Aagheri Ahmed** Project Office: Sky City Survey No. 28,34,36,37,37/A, Makta Mahboobpet Village, Sherlingampally Mandal Miapur, R.R. District, Hyderabad, Telangana.
**6. Sarwarunnisa Begum** Project Office: Sky City Survey No. 28,34,36,37,37/A, Makta Mahboobpet Village, Sherlingampally Mandal Miapur, R.R. District, Hyderabad, Telangana.
**7. Mallika Sehar** Project Office: Sky City Survey No. 28,34,36,37,37/A, Makta Mahboobpet Village, Sherlingampally Mandal Miapur, R.R. District, Hyderabad, Telangana.
**8. Mahammed Imaduddin Farooqui**, Director, Oakwood Project Office: Sky City Survey No. 28,34,36,37,37/A, Makta Mahboobpet Village, Sherlingampally Mandal Miapur, R.R. District, Hyderabad, Telangana.
**9. Sardar Trilok** R/o H. No. 6-1-120, Mirra Mansion, Opposite Jayprakash Narayan Colony, Miyapur, Seri Lingampatty Municipality, Ranga Reddy District.
**10. Sachana Kaur** R/o H. No. 6-1-120, Mirra Mansion, Opposite Jayprakash Narayan Colony, Miyapur, Seri Lingampatty Municipality, Ranga Reddy District
**NOTICE (Service By way of Publication of Notice)**
Whereas, a Consumer Complaint No.868 of 2016 has been filed by the Complainants namely Anupam Tiwary, adult Indian inhabitant having address at R/o S 028, Windsor Court, DLF City, Phase-IV, Gurgoan (Haryana), [represented by his counsel M/s. TRS Law Offices, 336, D6, Kaveri Appartment, Vasant Kunj, New Delhi 110070 Mobile No. 9871870289] before the Hon'ble National Consumer Disputes Redressal Commission, New Delhi.
The Consumer Complaint relates to allegations of deficiency in services coupled with unfair trade practices and negligence acts of the Opposite Parties to act/perform in terms of the agreement for sale and agreement for construction entered into between the parties on 08.02.2008 for the Flat No.309, 3rd Floor, Block No. A-1, in Sky City Complex, at Makta Mahboobpet Village, Sherlingampally Mendel, Miyapur, R.R. District (Telangana).
The following have been arraigned as Opposite Parties (No. 4 to 10) in the Consumer Complaint, and, it has been brought to the notice of the Hon'ble National Commission by the Complainant that the above mentioned Opposite Parties have remained unserved.
And whereas, the Hon'ble National Commission vide its order dated 05.09.2022 & 19.10.2022 has, inter alia, posted the case for hearing on 26.12.2022 directing for substituted service of the hearing notice to the Opposite Parties by way of publication, in the Newspaper namely "The Hindu" (English Daily) and "Vaartha" (Telagu Daily).
Accordingly, take Notice that the above mentioned Opposite Parties are hereby directed to attend the hearing in the above Consumer Complaint listed on 26.12.2022 at 10:30 AM, in-person or through an authorized representative / counsel, failing which, the case will be heard and determined ex-parte by the Hon'ble National Commission.
Dated on this **27th October 2022**.
**By Order**
**(Rajesh Nath) Assistant Registrar**


# 2024లో బిజెపిని ఓడించడమే లక్ష్యం

● దామాషా పద్ధతిన ఎన్నికలు నిర్వహించాలి
● ఎన్నికల సంస్కరణలు రావాలి
● సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా




**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** 2024లో జరగబోయే సాధారణ ఎన్నికల్లో బీజేపీని ఓడించడం కోసం వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులతోపాటు, ప్రాంతీయ పార్టీలు ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా అన్నారు. ఎన్నికల సంస్కరణలు రావల్సిన అవసరం ఉందని.. దామాషా పద్ధతిన ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె నారాయణ, అజీజ్ పాష, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు చాడా వెంకట్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి తదితరులతో కలిసి రాజా గురువారం సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. దేశంలోనే అత్యంత ధనిక రాజకీయ పార్టీ బీజేపీ అని, అది అధికారంలోకి వచ్చేందుకు ఆ పార్టీ విపరీతమైన డబ్బులను వెదజల్లుతోందని, అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని రాజా విమర్శించారు. ఎన్నికలకు ముందే ఫాసిస్టు, మతతత్వ బీజేపీని ఓడించేందుకు జాతీయస్థాయిలో ఉమ్మడి అవగాహనకు రావల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్ష పార్టీలతోపాటు, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను, అధికారాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అణచివేస్తోందని మండిపడ్డారు. జాతీయ విద్యా విధానాన్ని, జీఎస్‌టీలను కేంద్రం రాష్ట్రాలపై బలవంతంగా రుద్దుతోందన్నారు. రూపాయి విలువ పడిపోయి.. దేశం ఆర్థిక సంక్షభంలో కూరుకుపోయిందన్నారు. దేశంలోని జాతీయ సంపదను మోడీ ప్రభుత్వం కార్పరేట్లకు దారాదత్తం చేస్తోందని విమర్శించారు. నిత్యవసర ధరలను పెరుగుతూ ఉన్నాయన్నారు. మోడీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రజలతో ఎన్నికైన ప్రభుత్వ పాలనలో గవర్నర్ల జోక్యం ఏమిటని రాజా మండిపడ్డారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలను గవర్నర్లు ముందుకు తీసుకెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో మారుతున్న రాజకీయ పరిణామాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాల రాజా అన్నారు. జాతీయస్థాయిలో కాంగ్రెస్‌తో పొత్తు అంశం పెద్ద సమస్య కాకపోయినప్పటికీ.. ఆ పార్టీ ఇతర రాజకీయ పార్టీలతో కలిసి ముందుకు వెళ్లే అంశంలో తన ఆలోచనను మార్చుకోవాలని సూచించారు. రాష్ట్రాల్లోని పరిస్థితులకు అనుగుణంగా బీజేపీకి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష పార్టీల ఐక్యత ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకో రెండేళ్లలో సీపీఐ శతాబ్ది ఉత్సవాలకు చేరుకోబోతున్న సందర్భంలో దేశంలో ఒక మిలియన్ సభ్యత్వం చేయడం లక్ష్యంగా పనిచేయాలని.. క్షేత్రస్థాయి నుంచి ఢిల్లీ వరకు అన్ని స్థాయిల్లోనూ పార్టీని బలోపేతం చేసుకోవాలని పార్టీ 24వ మహాసభలో తీర్మానం చేసినట్టు తెలిపారు. నవంబర్ 3న జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీని నిలువరించేందుకు సీపీఐ చేసిన కృషిని రాజా అభినందించారు. సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ మాట్లాడుతూ ప్రైవేటు విమానాల ద్వారా హవాలా డబ్బు, బంగారం, ఆభరణాలు తరలుతున్న నేపథ్యంలో ప్రైవేటు విమానాల తనిఖీని ఏవియేషన్ శాఖ చేపట్టాలని డిమాండ్ చేశారు.
ప్రైవేటు విమానాలను నియంత్రించాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే పొత్తుల అంశంపై చర్చలు ఉంటాయని.. అప్పటి వరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ఎన్నికల పొత్తులో భాగంగా రాష్ట్రంలో తాము బలంగా ఉన్న స్థానాలను అడుగుతామని స్పష్టం చేశారు. బీజేపీని ఓడించే బలమైన ప్రజాస్వామ్య, లౌకిక పార్టీలతోనే ఎన్నికల అవగాహన ఉంటుందని కూనంనేని తెలిపారు.

వార్త

మానవత్వం విజయం పొందాలంటే,
సాత్వికశక్తి అవసరం.

-బాబా సాహెబ్

## మళ్లీ బరిలోకి ట్రంప్!

అమెరికా చట్టసభల్లో పార్టీలప్రాబల్యాలు మారుతున్నాయి. రెండేరెండుపార్టీలు ఎవరికి వారుపట్టుకోసం పోరాడుతున్నారు. డెమొక్రాట్ అభ్యర్థిగా జోబైడెన్ పాలన పగ్గాలుచేపట్టిన తర్వాత ఈనెలలో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో సెనేట్‌లో తన పట్టును నిరూపించుకోగలిగారు. ప్రతినిధుల సభలో పోటాపోటీగా వచ్చినా స్వల్ప మెజార్టీతో ప్రతినిధుల సభపై రిపబ్లికన్లు పట్టును నిరూపించుకోవడంతో ఒక్కసారిగా అగ్రరాజ్యం సమీకరణాలు మారిపోయాయి. దీనికితోడు బైడెన్‌కు ముందు అధ్యక్షుడుగా కొనసాగిన డొనాల్డ్ ట్రంప్ మళ్లీతాను అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేస్తానని ప్రకటించడంతో సమీకరణాలు కూడా ఒక్కొక్కటిగా మారుతున్నాయి. 435 మంది సభ్యులున్న ప్రతినిధులసభలో రిపబ్లికన్లు ఇపుడు 218 స్థానాలు దక్కించుకోగలిగారు. కేవలం ఒకే ఒక్కస్థానం మెజార్టీతో రిపబ్లికన్లు ఇపుడు బైడెన్‌కు చెక్‌పెట్టే పని మొదలుపెట్టారని తెలుస్తోంది. చివరిస్థానంలో ఎన్నికైన మెక్‌కార్తీ మాట్లాడుతూ అమెరికా ప్రజలు కొత్త దిశగా మారుతున్నారని, రిపబ్లికన్ల ప్రతినిధులసభ ఆ దిశగానే ముందుకు తీసుకువెళుతుందని చేసిన వ్యాఖ్యలు రానున్న ఎన్నికల్లో విజయం దిశగా తాము పనిచేస్తామని సంకేతాలిచ్చినట్లయింది. దీనికితోడు ట్రంప్ హయాంలోనే అమెరికా పార్లమెంటు భవనంపై దాడి ఆయన్ను అప్రతిష్టపాలుచేసింది. అంతేకాకుండా వీధుల్లోకి వెళ్లాలని, నిరసనలు, ర్యాలీలు చేయాలని పిలుపునిచ్చినట్లుగా అప్పట్లో భారీ ఎత్తున జరిగిన ప్రచారం ట్రంప్ వ్యక్తిగత ప్రతిష్టను కూడా కొంత దెబ్బతీసిందనే చెప్పాలి. వీటన్నింటినీ అధిగమించి ముందుకువెళ్లినా ట్రంప్ హయాంలో కోవిడ్ నిర్వహణ పర్యవేక్షణపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. వీటికితోడు ఉత్తరకొరియా అధ్యక్షునితో చర్చలు, చైనాతో మరింత దిగజారిన సంబంధాలతో అమెరికా విదేశాంగవిధానాన్ని కూడా ప్రజలు అంతగా నచ్చలేదు. ఈనేపథ్యంలోనే అమెరికా ఫస్ట్, అమెరికన్లు ఫస్ట్ అనే ఏకైక నినాదంతో ఎన్నికైన ట్రంప్ గతఎన్నికల్లో డెమొక్రాట్ల విజృంభణతో ఓటమి అంగీకరించక తప్పలేదు. మధ్యంతర ఎన్నికల్లో సహజంగానే అధికార పార్టీపై వ్యతిరేకత ఎక్కువ వస్తుంది. అందరూ అనుకున్నట్లుగానే ద్రవ్యోల్బణం పెరుగుదల డెమొక్రాట్లకు వ్యతిరేకతను పెంచుతుందని భావించారు. అందుకు విరుద్ధంగా ఒకే ఒక్కస్థానం మెజార్టీతో ప్రతినిధుల సభ రిపబ్లికన్లు సెనేట్లో మాత్రం పట్టును పెంచుకోగలిగింది. ఈనేపథ్యంలోనే ట్రంప్ మళ్లీ అధ్యక్ష ఎన్నికల బరిలోకి వచ్చినా ఆయనకు పోటీగా రిపబ్లికన్ల నుంచే ఎక్కువమంది ఉన్నారు. ట్రంప్ తాను బరిలో ఉన్నానని ప్రకటించడంతోపాటు అందుకు సంబంధించిప్రత్యర్థులపై వ్యతిరేక ప్రచారానికి అజెండాను కూడా సిద్ధంచేసుకుంటున్నారు. ఉక్రెయిన్‌పట్ల అమెరికా వైఖరి, బైడెన్ కుటుంబసభ్యులకు విదేశాల్లో ఉన్న వ్యాపారాలతోపాటు తన ప్రసంగంలోప్రధానంగా ద్రవ్యోల్బణం, వలసల విధానం,వాతావరణ మార్పులు, నేరాల్లో పెరుగుదల వంటి వాటిని ప్రయోగిస్తారని అంచనా. మెక్సికోతో సరిహద్దు గోడ నిర్మాణం, ఉత్తరకొరియాతో అనుసరిస్తున్న వైఖరిని కూడా ఆయన ప్రధానంగా ఇటీవలి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ట్రంప్ అధ్యక్ష ఎన్నికలబరిలో సిద్ధమేనని చెప్పినా ప్రతినిధుల సభలో స్వల్పమెజార్టీ సాధించడానికి ట్రంప్‌వర్గానికి చెందిన రిపబ్లికన్ల తీరే కారణమని కూడా పార్టీపరంగా వ్యతిరేకత కనిపిస్తోంది. ఈసారి ఎన్నికల్లో సరైనవ్యక్తిని రంగంలోకి దించాలని చూస్తూ మొదటి వ్యక్తిగా ఫ్లోరిడా గవర్నర్ రాన్‌డిశాంటిస్‌ను సూచిస్తున్నారు. మధ్యంతర ఎన్నికల్లో ఆయన భారీ మెజార్టీతో ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈసారి ట్రంప్‌కు పోటీగా రిపబ్లికన్లనుంచి డిశాంటిస్‌తోపాటు మాజీ ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్,టెక్సాన్ సెనేటర్ టెడ్‌క్రజ్, వర్జీనియా గవర్నర్ గ్లెన్ యంగ్‌కిన్,మాజీ విదేశాంగమంత్రి మైక్‌పాంపియో, మాజీ సౌత్‌కరోలినా గవర్నర్ నిక్కీ హ్యాలీలు కూడా అధ్యక్ష ఎన్నికలవైపు దృష్టిసారించడంతో ఇపుడు రిపబ్లికన్ అభ్యర్థిగా ట్రంప్ తన అభ్యర్థిత్వాన్నినిలుపుకోడానికి అంతర్గతంగానే పరీక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. 1884లో గ్రోవర్ క్లీవ్‌లాండ్ ఎన్నికయ్యారు.తర్వాత 1888లో పరాజయం చవిచూసి తిరిగి1892లో మళ్లీ అధ్యక్షుడుగా ఎన్నికయినట్లు ట్రంప్ గుర్తుచేస్తున్నారు. ఈసారి అధ్యక్ష ఎన్నికలకు రెండేళ్లముందుగానే రంగం సిద్ధంచేసుకుంటున్న ట్రంప్ ముఖ్యంగా ప్రజల్లోకి వెళ్లాలంటే జనాకర్షకహామీలు కూడా అవసరం అనిచెప్పాల్సిందే. ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు అజెండాతోపాటే అమెరికా ఫస్ట్, అమెరికన్లు ఫస్ట్ నినాదం గతంలో ఎంత మేరకు అమలైందన్న వాదనను పరిగణలోనికి తీసుకోవాలి. ఆనాడు ట్రంప్ చేసిన ఈ ప్రచారం కార్పొరేట్ సంస్థలన్నింటికి ఎంతమాత్రం రుచించలేదు. సరికదా తీవ్ర వ్యతిరేకతను వెల్లడించాయి. నైపుణ్యం ఉన్నవారిని తీసుకోవడంలో తప్పేముందని, తద్వారా అమెరికా ఆర్థిక వ్యవస్థకు వారివల్ల ఎంతో ప్రయోజనకరం అవుతాయని తీవ్ర నిరసన తెలిపిన కార్పొరేట్ రంగంప్రభావంతోనే ట్రంప్‌ఓటమి చవిచూసారని ఒకవిధంగా చెప్పాలి. స్థానిక నినాదం పనిచేసినా ఎన్నికైన తర్వాత ట్రంప్ అనుసరించిన విదేశాంగ విధానం, ఆఫ్ఘనిస్థాన్ నుంచి సేనలను ఉపసంహరించుకోవాలన్న నిర్ణయం కూడా మరోసారి ఇస్లామిస్ట్ తీవ్రవాదం పట్ల అంటీముట్టనట్లు వ్యవహరించారని విమర్శలు వెల్లువెత్తాయి. రక్షణ వ్యయాన్ని నియంత్రించుకోవాలనే లక్ష్యంతోనే ట్రంప్ హయాంలోకొన్ని కఠిననిర్ణయాలు తీసుకోవాల్సివచ్చిందని ఆనాడుశ్వేతసౌధం స్పష్టంచేసినా ప్రత్యేకించి కరోనా కట్టడి వైఫల్యమేట్రంప్‌ను వెంటాడి ఓడించిందని చెప్పకతప్పదు. ఈసారిట్రంప్ తన అధ్యక్ష ఎన్నికల అజెండాపట్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని గత ఓటమి స్పష్టం చేస్తున్నదని రిపబ్లికన్లు గుర్తించాల్సిన అవసరం కూడా ఎంతో ఉంది.

> కోపావేశంలో ఉన్న శక్తిమంతుని కన్నా, మౌనంగా ఉన్న చిన్నారి హృదయం ఇచ్చే శాపం తీవ్రమైనది.



ఎలిజబెత్ బారెట్ బ్రౌనింగ్

> యాచన వల్ల మానవుడు అల్పుడవుతాడు. బలి చక్రవర్తిని యాచించడానికి విష్ణుమూర్తి వామనుడు కావలసి వచ్చింది.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు

### రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు

రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొందరురోడ్లపై ఇష్టానుసారంగా ఆరబోస్తున్నారు. పగలు,రాత్రి వేళల్లో రోజుల తరబడి అలాగే ఉంచుతున్నారు. పంటను ఆరబెట్టడానికి అడ్డగోలుగా పోయడంవల్ల వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయి. ధాన్యం కుప్పలను తప్పించబోయి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవలే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఇలాజరిగాయి. ప్రయాణికులకు, ప్రజలకు తీవ్రగాయాలైన సందర్భాలు ఉన్నాయి. అందువల్ల అన్నదాతలు పంటను తమ వ్యవసాయ కల్లాల్లోనే ఆరబెట్టుకోవాలి. లేదంటే ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలవద్ద ఆర బోసుకోవాలి. ఎవరికీ ఇబ్బంది కలగకుండా పంటను అమ్ముకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### జి20 దేశాల అధ్యక్ష స్థానంలో భారత్

జి20 దేశాల సమూహానికి నూతన అధ్యక్ష స్థానం భారత్ చేపట్టింది. ఇండోనేషియాలో ప్రస్తుతం ముగిసిన సమావేశంలో ప్రధాని మోడీకి బాధ్యతలు అప్పగించారు. ఏడాదిపాటునిర్వహించాల్సిన ఈబాధ్యతలో చివరగావచ్చే యేడాది సెప్టెంబరులో సమావేశాలు జరిపాక బ్రెజిల్ అధ్యక్ష స్థానాన్నిపొందుతుంది. ఇదిమనదేశానికి బాధ్యతతో కూడిన గౌరవం. ప్రపంచంలో60శాతంమంది ప్రజలకు, 80 శాతం స్థూల ఉత్పత్తికి ప్రాతినిధ్యం వహించే 20 సంపన్న, వర్ధమాన దేశాల సమాహారమే జి20. ఈ ప్రభావవంతమైన దేశాలుఉమ్మడిగా ప్రపంచ ఆర్థికస్థితి,వాణిజ్యం, పర్యావరణం సంబంధిత విషయాలపై చర్చిస్తాయి. ప్రస్తుతం ఆర్థిక మందగమనం, రష్యా, ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం, తదితర కారణాలతో ప్రపంచం అశాంతి, అభద్రతల వాతావరణంలో ఉంది. సంపన్న దేశాల మధ్య సయోధ్య కొరవడి వాణిజ్య బంధాలు బలహీనమయ్యాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### కల్తీలకు అడ్డుకట్ట వేయాలి

ప్రస్తుతం మార్కెట్‌లో దొరుకుతున్న నిత్యావసర వస్తువుల ఆహార పదార్థాల కల్తీ నకిలీ సరుకులకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలి. ముఖ్యంగా ఆహార పదార్థాలు కృత్రిమంగా తయారీ జరుగుతుండడం విచారకరం. ప్లాస్టిక్ బియ్యం, ప్లాస్టిక్ గుడ్లు, కృత్రిమ మాంసం, నల్లబియ్యం తదితర కృత్రిమ నిత్యావసర ఆహార పదార్థాల కల్తీలకు అడ్డుకట్ట వేయాలి. లేదంటే ప్రజల ఆరోగ్యం పై వీటి ప్రభావం పడుతుంది. ఆహార పదార్థాలు సహజంగా ఉంటేనే బాగుంటుంది.

-డి. చాంద్‌బాషా, కర్నూలు

### ప్రజలపై మోపిన భారం మాటేమిటి?

తొంభైఎనిమిది శాతం వాగ్దానాలు అమలు చేశామని ముఖ్యమంత్రి పదేపదే వల్లిస్తున్నారు. నిజానికి ప్రజలకు చేసిన ఏ ఒక్క వాగ్దానమూ సమగ్రంగా అమలుచేయలేదు సరికదా. ప్రజలపై పలురకాల పన్నులువిధించి మోయలేని భారం మోపారు. ఇసుక, మద్యం, డీజిల్, పెట్రోల్ వంట గ్యాస్, విద్యుత్, బస్ ఛార్జీలు, ఇంటి పన్నులతోసహా అన్నీ పెంచేశారు. ఈ పన్నుల భారం పక్క రాష్ట్రాల కంటే చాలా అధికంగా ఉంది. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. యువతకు ఉద్యోగాలు లేవు. రోడ్ల పరిస్థితి దయనీయం. మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు పెరిగిపోయాయి. రుణాల ఊబిలో చిక్కుకొని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పాలన అంతా వివాదాస్పద, ప్రజావ్యతిరేక నిర్ణయాలతో కోర్టుల చుట్టూ తిరగడంతో పుణ్యకాలం అయిపోయింది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ముఖ్యమంత్రి చొరవ చూపాలి!

గత మూడున్నర సంవత్సరాలుగా రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు ముందుకు సాగనిపరిస్థితి ఉంది. వర్షాలు సమృద్ధిగా కురిసినా,నీటిని పంట పొలాలకు మళ్లించడానికి జలాశయాలు, పంట కాలువలు లేక వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతోంది. రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే. వివిధ కారణాలతో పెట్టుబడులుపెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదు. ఈనేపథ్యంలో ఉపాధిలేక గ్రామాలకు గ్రామాలు వలసలు పోతున్నారు. రాష్ట్ర విభజన హామీల్లో భాగంగా రాయలసీమకు రావాల్సిన నిధులు కేంద్రం ఇవ్వడం లేదు. అభివృద్ధి కానరాక ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ముఖ్యమంత్రి చొరవ తీసుకొని కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబట్టి వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### గణాంకాలు వెల్లడించాలి

విశాఖఉత్తర నియోజకవర్గపార్టీ సమీక్షలో ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఒకలక్ష మూడువేల కుటుంబాల్లో 80వేల కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరినట్లు గణాంకాలు వెల్లడించారు. నిజానికి ఇలా గత ప్రభుత్వంలో కూడా పేద కుటుంబాల వారులబ్ధిపొందారు. అయితే గతంలో లేని విధంగా ప్రభుత్వ పన్నుల బాదుడు మాత్రం మొత్తం లక్షా మూడువేల కుటుంబాలపైన పడింది. ముఖ్యమంత్రి గారు ఆ గణాంకాలు కూడా వెల్లడిస్తే ప్రజలకు వాస్తవాలు తెలిసేవి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సత్వర న్యాయానికి ఇక మంచిరోజులొచ్చేనా?

**చిన్నచిన్న కేసుల్లోనూ ఏళ్లతరబడి స్టేల వల్ల అత్యున్నత న్యాయస్థానం అంతిమంగా కక్షిదారుకి ఏమి చెప్పదలచుకున్నదో? కోర్టుకెక్కి తప్పు చేశానని బాధ పడటమొక్కటే కక్షిదారుని వంతయింది. అందుచే అన్నదమ్ముల ఆస్తి విభజన వ్యాజ్యాలయితే ఏళ్లు గడిచినా పరిష్కారాలు ఉండవు. అందుకేనేమో 'ఓడిన వాడు కోర్టులో ఏడిస్తే, నెగ్గినవాడు బయట ఏడుస్తాడు' అనే నానుడి ఉండనే ఉంది. తండ్రి చనిపోయే నాటికి ఆస్తి ఎవరి స్వాధీనంలో ఉంటే వారే తాత్కాలికమైన కోర్టుల జాప్యం వలన ప్రయోజనం పొందుతారు. ఇది అందరికీ అవగతం అయ్యే విషయం. ఈ లెక్కన కోర్టుకెక్కితే సత్వర న్యాయం ఎండమావేకదా!**

వరిగొండ కాశీ విశ్వేశ్వర రావు

ఈసారి రెండేళ్లపాటు ఉద్యోగ నిర్వహణలో ఉండే ప్రధాన న్యాయమూర్తి సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయపీఠాన్ని అధిష్టించడం భారత ప్రజల అదృష్టమనే చెప్పాలి. గత రెండేళ్ల కాలంలో తరచూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తుల పదవీకాలం పూర్తికావడం, ఆ వెనువెంటనే కొత్త న్యాయమూర్తి పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగేది. చాలా రోజుల తర్వాత ఆంధ్రప్రదేశ్‌కి చెందిన నూతలపాటి వెంకటరమణ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవిచేపట్టి ఒక యేడాది నాలుగు నెలల కాలం మాత్రమే ఆ బాధ్యతలు నిర్వహించారు. ఆయన కాలంలో ఎంతో కాలంగా ఖాళీగా ఉన్న హైకోర్టు జడ్జిల నియామకాన్ని ప్రధాన బాధ్యతగా ముమ్మరంగా చేపట్టారు. చివరికి పదవీ విరమణ చేస్తూ చివరిరోజున కొన్ని కీలక తీర్పులు వెలువరించారు. సుప్రీంకోర్టులో వాదప్రతివాదనలను ప్రసారం చేసేందుకు అనుమతినిచ్చారు. చివరిరోజు కొన్నికీలక కేసుల ప్రసారం కూడా భారత ప్రజలు వీక్షించారు. ఆయన తర్వాత ఆ ఉన్నత స్థానాన్ని అలంకరించిన జస్టిస్ యూ.యు. లలిత్ కేవలం రెండున్నర నెలలపాటు అధికారంలో ఉన్నారు. న్యాయవ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు ఆయనకు పెద్దగా సమయం లేకపోవడం గమనార్హం. కానీ 50వ ప్రధాన న్యాయమూర్తిగా అధిరోహించిన డి.వై. చంద్రచూడ్ (ధనుంజయ్ యశ్వంత్ చంద్రచూడ్)కి మాత్రం పని చేసేందుకు తగినంత సమయం ఉంది. వీరు 44 ఏళ్ల క్రితం తన తండ్రి అధిష్టించిన సుప్రీంకోర్టులో మహోన్నత స్థానాన్ని తన విశేష ప్రతిభతో అలంకరిస్తున్నారు. ఈ సమయంలో న్యాయవ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇప్పటికే పలుమార్లు న్యాయవ్యవస్థ అనేక కుదుపులకు గురైంది. అయినా ప్రతి సందర్భంలోనూ తనకు తానుగా నిలదొక్కుకుంది. తన అస్తిత్వాన్ని నిలబెట్టుకుంది. ఏళ్లతరబడి కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నకేసుల విషయంలో వచ్చిన ప్రతి ప్రధాన న్యాయమూర్తి సత్వర న్యాయం కోసం ప్రణాళికలు వేస్తూనే ఉన్నారు. అయినా అడుగు ముందుకు పడడంలేదు. లోక్ అదాలత్‌ల నిర్వహణ ద్వారా ఎన్నోకేసులు రాజీ అవుతున్నట్లు ప్రకటించినా, చాలా కేసుల్లో సామాన్యుడికి న్యాయం అందని ద్రాక్షగా మాదిరిగానే ఉంది. శ్రీ చంద్రచూడ్ మాత్రం తన పనితీరు ద్వారానే సామాన్యుడికి న్యాయం చేకూర్చడం తన ప్రథమ కర్తవ్యమని ప్రమాణస్వీకారం సందర్భంగా తన మనోగతాన్ని తెలియచేశారు. ఒక ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ తాను మాటల ద్వారా కాకుండా పనిద్వారా మాత్రమే ప్రజలకు విశ్వాసం కల్పిస్తామన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, రిజిస్ట్రీని ప్రభావవంతంగా సంస్కరిస్తానన్నారు. ఇకపై కోర్టు కార్యకలాపాల విషయంలో న్యాయవాదులు,కక్షిదారులకు ఒత్తిడి లేకుండా చూస్తామన్నారు. ఆధునిక స్వేచ్ఛా భావాలున్న న్యాయమూర్తిగా ఆయనకు పేరుంది. చట్టానికి మానవీయ కోణం తీసుకొచ్చిన న్యాయమూర్తిగా తాను గుర్తుండిపోవాలన్నది తన ఆకాంక్షయని ఆయనే స్వయంగా స్పష్టం చేసినందున ఇకపై ఆ దిశగా అడుగులు పడతాయని ఆశిద్దాం.



న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కక్షిదారులకు అనువుగా ఉండే టెక్నాలజీని న్యాయవ్యవస్థలో ప్రవేశపెట్టాలని ఆయన సంకల్పం చెప్పుకున్నారు. కనుక న్యాయవ్యవస్థలో అలాంటి మార్పులు వస్తాయని భావిద్దాం. న్యాయస్థానాల్లో తగినంత మంది న్యాయమూర్తులు లేకుండా, ఖాళీ భర్తీ చేయకుండా సామాన్యునికి సత్వర న్యాయం సాధ్యంకాదు. ఎవరెన్ని చెప్పినా న్యాయస్థానాల్లో ప్రభుత్వ లిటిగేషన్‌లు ఎక్కువయిపోయి సామాన్యుడి కేసుల పరిష్కారానికి అవకాశం దక్కని సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వాటినన్నిటినీ క్రోడీకరించుకొని ఏళ్లతరబడి పేర్కొనిపోయిన న్యాయ వివాదాలను పరిష్కరించి తగ్గించగలిగినప్పుడే న్యాయస్థానాలకు, న్యాయ ప్రక్రియకు, న్యాయ పరిష్కారానికి ఓ పరమార్థం చేకూరుతుంది. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లయినా న్యాయస్థానాల్లో వలసవాద విధానాలను అంటిపెట్టుకోవడం మంచిది కాదన్న ఆయన వాదన సరైనదే. కానీ పిల్లిమెడలో గంట ఎవరు కడతారు. ఎలా అన్నదే ఇక్కడి సమస్య. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టాలన్న విషయంపై ఇప్పటికీ న్యాయస్థానాలు, న్యాయవాదుల సంఘాల మధ్య ఒక ఏకాభిప్రాయం కుదరలేదు. అత్యున్నత న్యాయపీఠాన్ని అధిష్టించిన ప్రతి ప్రధాన న్యాయమూర్తికి తొలి ప్రాధాన్యతగా పెండింగ్ కేసుల పరిష్కారంలో చేపట్టాల్సిన అంశాలపైనే దృష్టి పెడతారు. వారి పదవీ కాలం పెద్దదా? చిన్నదా! అన్న సందిగ్ధత లేకుండా కొన్ని చర్యలు తీసుకుంటూనే ఉంటారు. అయినా కక్షిదారులకు సంతృప్తి కలిగించే ముగింపు దొరకడం లేదు. వివిధ రాష్ట్ర హైకోర్టుల్లో ఎన్నో కేసులపై సుదీర్ఘకాలంగా స్టేలు ఉండిపోయాయి. ఆ మధ్య ఇలాంటి స్టేల విషయంలో నిర్ణీతకాల పరిమితినిచ్చి స్టేలు ఎత్తివేయడం అనే ప్రక్రియకు అంకురార్పణ జరిగినా ఎందుకో ఫుల్‌స్టాప్ పడింది. అతి చిన్నచిన్న కేసుల విషయంలో కూడా సంవత్సరాల తరబడి స్టేలు కొనసాగితే, వాస్తవానికి న్యాయం పొందాల్సిన కక్షిదారుడు ఇక్కడే నిస్పృహకులోనవుతాడు. ఇక్కడ ఒక ఉదాహరణ చెప్పాలి. తన ఎకరా పొలానికి కౌలుదారుడు కౌలుసొమ్ము సరిగాకట్టని పరిస్థితుల్లో ఆ భూ యజమాని కౌలుదారునిపై వ్యాజ్యం వేస్తే మక్తా బకాయిల నేపథ్యంలో కింది కోర్టులన్నీ పొలం ఖాళీ చేయమంటే కౌలుదారుడు మాత్రంహైకోర్టు కెళ్లి స్టే తెచ్చుకున్నాడు. ఇది జరిగి ఏడేళ్లయింది. న్యాయం కోసం ఛాతక పక్షిలా ఆ భూయజమాని ఎదురు చూస్తున్నాడు. ఇక్కడ ఎవరు నెగ్గినట్లు? ఎవరు ఓడినట్లు? న్యాయంకోసం కోర్టుకెక్కి ఆ భూయజమాని ఏమి సాధించినట్లు? ఇంట్లో కూర్చుని ఏడవడం తప్పు. ఇలాంటి చిన్న చిన్న కేసుల్లోనూ ఏళ్లతరబడి స్టేల వల్ల అత్యున్నత న్యాయస్థానం అంతిమంగా కక్షిదారుకి ఏమి చెప్పదలచుకున్నదో? కోర్టుకెక్కి తప్పు చేశానని బాధ పడటమొక్కటే కక్షిదారుని వంతయింది. అందుచే అన్నదమ్ముల ఆస్తి విభజన వ్యాజ్యాలయితే ఏళ్లు గడిచినా పరిష్కారాలు ఉండవు. అందుకేనేమో 'ఓడిన వాడు కోర్టులో ఏడిస్తే, నెగ్గిన వాడు బయట ఏడుస్తాడు' అనే నానుడి ఉండనే ఉంది. తండ్రి చనిపోయే నాటికి ఆస్తి ఎవరి స్వాధీనంలో ఉంటే వారే తాత్కాలికమైన కోర్టుల జాప్యం వలన ప్రయోజనం పొందుతారు. ఇదిఅందరికీ అవగతం అయ్యే విషయం. ఈ లెక్కన కోర్టుకెక్కితే సత్వర న్యాయం ఎండమావేకదా! ●

# పెరుగుతున్న జనాభాను నియంత్రించలేమా?

ఎం.దామోదర్

ప్రపంచంలోని ఏ దేశప్రగతికైనా, పతనానికైనా సహజ వనరులతోపాటు మానవ వనరుల పాత్ర గణనీయంగా ఉంటుంది. ప్రపంచ జనాభా ఎనిమిది వందల కోట్లకు చేరినట్లు ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. ప్రపంచ దేశాలన్నీ జనాభా సమస్యను అధిగమించడానికి విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు సమితి ఆదేశాలతో సభ్యదేశాలు నిర్వహిస్తున్నాయి. ప్రపంచాన్ని, మన దేశాన్ని ప్రస్తుతం పట్టి పీడిస్తున్న జటిలమైన సమస్య అధికజనాభా. దీని వలన తలెత్తే దుష్పరిణామాలు ఆహార పదార్థాల కొరత, స్థలం కొరత, పేదరికం, ఉపాధి, ఉద్యోగలేమి సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి పాలకులు చేస్తున్న కృషి సఫలీకృతం కావాలంటే జనస్థిరీకరణ, నియంత్రణ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందనేది వాస్తవం. ప్రపంచంలోని ఏదేశ ప్రగతికైనా, పతనానికైనా జనాభా అతిప్రధాన కారణంగా నిలుస్తుంది. అవసరమైన స్థాయిలో పెరిగేజనం ఆదేశ అభివృద్ధికి దోహదపడుతుంది. మరణాల రేటు తగ్గుతూ అడ్డుఅదుపు లేకుండా జననాల రేటుపెరగడాన్ని 'జనాభా విస్ఫోటనం'గా మారడటంతో అది ప్రగతికిఆటంకంగా మారి అధోగతికి దారితీస్తుంది. అప్పటివరకు సాధించిన ఆర్థికాభివృద్ధిని హరించి అనర్థాలకు దారితీసి సామాజిక,రాజకీయ,ఆర్థిక సమస్యలను సృష్టిస్తూ పతనానికి కారణమవుతుంది. అందుకనే ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు జనాభానియంత్రణ చర్యలు చేపట్టాల్సి ఉంది. కానీ ప్రపంచమంతటా స్వార్థమే స్వైరవిహారం చేస్తుంది. వేర్వేరు రూపాల్లో మ్యాన్‌పవర్‌ను వాడుకోవాలని ఒకవైపు మూఢనమ్మకాలు,ఆచారాల పేరుతో ప్రాంతం, కులాలు, మతాలు,జాతులు, వర్ణాలు ఆధిపత్య భావజాలంతో అక్షరాస్యులు, నిరక్షరాస్యులనే బేధం లేకుండా ప్రాంతాల నుండి ప్రపంచం వరకు ప్రాంతీయ నాయకుల నుండిప్రపంచ నేతల వరకు బహిరంగంగా ద్వంద్వ విధానాలు అవలంబిస్తున్నారు. చిన్న,పెద్ద దేశాలు జనాభా పెరుగుదలను అడ్డుకోలేకపోతున్నాయి. జనాభా పెరుగుదల విపత్తును నియంత్రించడానికి ఐక్యరాజ్యసమితితో కలిసి ప్రపంచ దేశాలు సామాజిక బాధ్యతతో వ్యక్తులఉండి ప్రపంచం యావత్తు జనాభా నియంత్రణ అమలుకు పూనుకోవాలి. కాదు కూడదంటే పునరుత్పాదన లేని సహజసిద్ధ వనరులను ధ్వంసం చేస్తూ జనాభాను పెంచుకుంటూపోతే మనం తీసుకున్న గోతిలోమనమే పడి చావడం ఖాయం అని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఇలా ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న జనాభాను నియంత్రిస్తూ, మానవ వనరులను పాలకులు సద్వినియోగం చేసుకుంటూ ప్రజల్లో చైతన్యం అవగాహనతో ఆర్థికాభివృద్ధికి బాటలువేయాలి. ఇందులో పాలకులు,పాలితుల సమిష్టి కృషి ఎంతోఅవసరం అనివార్యమని భావించాలి. జనాభా పరంగా భారతదేశం ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉంది. కొద్ది కాలంలోనే మొదటిస్థానం చేరనుంది. మనదేశంలో స్వాతంత్ర్యానికి ముందు జనాభా లెక్కల సేకరణ తొలిసారిగా 1872లో లార్డ్ మేయో చేసినప్పటికీ పూర్తిస్థాయిలో 1881 లార్డ్‌రిప్పన్ కాలంలోచేశారు. ఆ తరువాత మనస్వతంత్ర దేశంలో 1948లో జనాభా లెక్కల సేకరణ చట్టం అమలులోకి వచ్చింది. అనంతరం 1951లో తొలిసారిగా జనాభా గణనప్రారంభించారు. అలా పదేళ్లకోసారి జనాభా లెక్కలు సేకరిస్తారు. ఈ విధంగా1951నుండి 2011 మధ్యఏడుసార్లు జననగణనచేశారు. 2020లో జనాభాగణన జరగాల్సిఉండగా కరోనావలనవాయిదా పడింది. కేంద్రహోంశాఖ ఆధ్వర్యంలో జరుగుతుంది. డిజిటల్ విధానంలో చేయాలని చూస్తుంది. మనదేశ జనాభా నియంత్రణకు వ్యక్తిగతంగా, సామాజికంగా సమిష్టిబాధ్యతగా కుల, మత, వర్గ, లింగ వివక్షలుమాని నియంత్రణను నిర్బంధంగా అమలు జరపాలి. జనాభా పెరుగుదలను ఆపితీరాలి. ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా నిలబడాలంటే ఇద్దరు పిల్లలకు మించి ఉండరాదనే చట్టం తెచ్చారు. అది పంచాయతీ నుండి పార్లమెంట్ ప్రజాప్రతినిధుల వరకు ఒకరికన్నా మించితే పదవి అర్హత ఉండకుండా చట్టాన్ని సవరించి కఠినంగా అమలు చేస్తే భావితరాలకు మేలు జరుగు తుంది. శాస్త్రీయంగా సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందిన మనం భూగ్రహంనుండి ఇతర గ్రహాలపై ఉపగ్రహాలపై నివా సానికి పరిశోధనలు జరపడం అభినందనీయమే. కానీ ఒకవేళ సాధ్యపడినా అది ధనవంతులకే నివాస అవకాశాలుదొరకవచ్చు. జనాభా అంటే ఒక ప్రదేశంలో నివసించే జనసంఖ్యను జనాభా అంటారు. అదేవిధంగా ఒకదేశంలో ప్రతి చదరపు కిలోమీటరుకు నివసించే జనసంఖ్యను జనసాంద్రత అంటారు. మరణాల రేటును ప్రతివెయ్యి మందికిపుట్టేవారి, మరణించేవారి సంఖ్య ఆధారంగా లెక్కిస్తారు. సంతాన ఉత్పత్తి రేటు సగటున ఒకస్త్రీ (15-49 ఏళ్లమధ్య వయస్సు) తన పునరుత్పత్తి కాలంలో జన్మించే పిల్లలసంఖ్యను పరిగణనలోకి తీసుకుంటారు. శిశు మరణాల రేటును పుట్టిననాటి నుండి తొలిజన్మదినం చూడకుండా దేశంలోని ప్రతి వెయ్యి జననాలకు మరణించే శిశువుల సంఖ్యతో లెక్కిస్తారు. జీవన ప్రమాణం అంటే సగటు వ్యక్తి ఎన్ని సంవత్సరాలు జీవిస్తాడో తెలపడం, లింగ నిష్పత్తిని దేశంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు, స్త్రీల సంఖ్యతో అంచనా వేస్తారు. యుఎన్‌పిఎఫ్-ఎస్‌ఓడబ్ల్యూపి 2022 నివేదిక ప్రకారం మొత్తం మనదేశ జనాభా 140.66 కోట్లు. ఈ మొత్తం జనాభా లో 0-14 ఏళ్ల వయస్సు మధ్య జనాభా 25 శాతం, 10-19 ఏళ్లవారు 18 శాతం, 10-24 ఏళ్లవారు 27 శాతం, 15-64 ఏళ్ల వారు 68 శాతం, 65 సంవత్సరాలు దాటిన వారు ఏడు శాతం ఉన్నారు. సంతాన ఉత్పత్తి రేటు 2.1 శాతంగా ఉంది. పురుషుల సగటు జీవితం 69 ఏళ్లు. స్త్రీల సగటు జీవిత కాలం 72 ఏళ్లుగాఉంది. జనాభా నియంత్రణ పాటిస్తూ సహజ వనరు లను అవసరాల మేరకువాడుకుంటూ మూఢనమ్మకాలను వీడి, కుల,మతాలకు అతీతంగా మానవులు వనరుగా మారాలే తప్ప, భూమికి భారంగా మారరాదు. ●

# సరిహద్దు సైనికుల సేవలు అనుపమానం

రామకిష్టయ్య సంగనభట్ల

భారతదేశ ప్రజలు అనుక్షణం ప్రశాంత జీవనం గడుపుతూ సంతోషంగా ఉన్నారంటే కారణం భారత సైనికులు ఇరవై నాలుగు గంటలు సరిహద్దుల్లో దేశానికి కాపలా కాస్తూ ఎడారి ఎండల్ని, మంచుకొండల మంచును, నిరంతరం కురిసే వర్షాలను లెక్కచేయకుండా దేశ రక్షణలో ప్రాణత్యాగానికైనా సిద్ధపడి ఉండడం వల్ల మాత్రమే. కోట్లాది భారతీయుల కోసం తమ కుటుంబాలకు దూరంగా మంచుకొండల్లో,ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వర్తిస్తూ దేశాన్ని కంటికిరెప్పలా కాపలా కాస్తూ, కేవలం దేశరక్షణకే పరిమితం కాకుండా వరదలు, భూకంపాల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల రక్షణలోనూ ముందుంటున్న సైనికుల రుణాన్ని ఏవిధంగా తీర్చుకోవడం సాధ్యం. దేశానికి అన్నం పెట్టేది రైతన్న అయితే, దేశాన్ని కాపాడేది సైనికుడు. అందులోనూ త్యాగానికి ప్రతీక సైనికుడు. అందుకే 'జై జవాన్ ఆ తరువాత జై కిసాన్' అని దేశ మలి ప్రధాని లాల్ బహదూర్ లాంటి పెద్దలు అన్నారు. దేశ సేవకోసం ఎంతో మంది సైనికులు, సరిహద్దులో విధులు నిర్వర్తిస్తున్నారు. సైనికులలో మూడు బృందాలుండేవి. మద్రాస్ శాపర్స్, బెంగాల్ శాపర్స్, బాంబే శాపర్స్ ఉండగా 1932 నవంబర్ 18న వీటిని విలీనం చేశారు. అప్పటి నుంచి వీరిఅత్యున్నత సేవలు చరిత్రలో భాగమయ్యాయి. అటు యుద్ధ సమయంలోనూ, ఇటు శాంతి సమయాలలోనూ వీరి సేవలు అసమానంగా సాగుతూ వస్తున్నాయి. భారతీయ సైన్యం చరిత్ర కొన్ని వేల సంవత్సరాలకు పైబడిందే. మహాభారత కాలాల్లో కురుక్షేత్ర సంగ్రామంలో లక్షలాది మంది యుద్ధంలో పాల్గొన్నారు. రథాలు, గుర్రాలు, ఏనుగులపై యుద్ధం సాగించడమే కాకుండా నేలపై నుంచి కూడా యుద్ధం చేశారు. అప్పట్లో విశ్వ శాంతి, ధర్మ పరిరక్షణల కోసం అనేక యుద్ధాలు జరిగాయి. క్రమక్రమంగా రాజ్యవిస్తరణ కాంక్షతో,నాగరికత పెరిగే కొద్దీ వాయవ్య దిశగా హిందూకుష్ పర్వతాల ద్వారా చొరబాట్లు పెరిగాయి. ఎన్నో శతాబ్దాల పాటు అక్కడ పర్యవేక్షణ లేదు. ఆ తరువాత చొరబాట్లకు అనేక మార్గాలు ఏర్పడ్డాయి. వీటిని ఎదుర్కొనేందుకు ఆయా ప్రదేశాల రాజ్యాధినేతలు యుద్ధాలు చేయాల్సి వచ్చేది. స్వదేశీ తెగల్లోని సైన్యం ప్రధాన ఆయుధాలు విల్లు, బాణాలు. ఆనాటి యుద్ధకారణాలు పరిమితంగా ఉండేవి. మనుగడ, చొరబాట్లకు సంబంధించినవే ఎక్కువ. భారతీయరాజకీయ చరిత్రలో చెప్పుకోదగ్గ తొలి చొరబాటు క్రీ.పూ.327లో అలెగ్జాండర్ ఆధ్వర్యంలో గ్రీకులది. ప్రాచీన భారతీయ సాహిత్యంలో రాజకీయాల్లో యుద్ధాల ప్రస్తావనలు ప్రముఖంగా కనిపిస్తాయి. చంద్రగుప్త మౌర్యులు కాలంలోని సైన్యం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. ఆనాటి సైనిక చరిత్రకు అర్థశాస్త్రం ప్రామాణికం లాంటిది. కళింగ రాజుల కాలంలో యుద్ధభూమిలోకి ఏనుగులు వచ్చాయి. ఇవి 17వ శతాబ్ది దాకా సాగాయి. మౌర్యులకాలంలో శాంతిస్థాపన జరిగినది. గుప్తుల



కాలంలో మనదేశానికి ప్రపంచ గుర్తింపు లభించినది. ఈ విధంగా రాజ్యాల రక్షణకోసం సైన్యం, సైనిక అవసరాలు కలిగాయి. స్వాతంత్ర్యం సాధించుకున్నాక, స్వతంత్ర రాజ్యమైన కాశ్మీర్ మహారాజు ఇటు భారతదేశంలో లేదా అటు పాకిస్థాన్‌లో విలీనానికి అంగీకరించలేదు. ఈ కారణంగా పాకిస్థాన్ కొంత మంది చొరబాటుదారులను కాశ్మీరుకుపంపి ఊళ్లను ఆక్రమించుకోసాగింది. మరికొద్ది రోజులను తనసైన్యాన్ని పంపి కాశ్మీరును ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మహారాజు భారత ప్రభుత్వాన్ని శరణుకోరి భారతదేశంలో కాశ్మీర్‌ను విలీనం చేయడానికి అంగీకరించి ఒప్పందం చేశాడు. అప్పుడు భారత ప్రభుత్వం జనరల్ తిమ్మయ్య నేతృత్వంలో సైన్యాన్ని పంపి పాకిస్థాన్ సైన్యాన్ని కాశ్మీర్ నుండి వెళ్లగొట్టే చర్యలు చేపట్టింది. ఆ సమయంలో ఐక్యరాజ్యసమితి రెండు దేశాల మధ్య శాంతి చర్చలు ప్రారంభించి సరిహద్దురేఖను నిర్ణయించడంతో వివాదానికి తెరపడింది. తర్వాత బ్రిటిష్, ఫ్రెంచ్ సైన్యాలు భారతదేశాన్ని విడిచివెళ్లినా, పోర్చుగీసు సైన్యం విడిచి వెళ్లక గోవా, డామన్ డయ్యులను తన ఆధీనంలో ఉంచుకుంది. పోర్చుగీస్ అధికారులు చర్చలకు అంగీకరించకపోవడంతో భారతప్రభుత్వం ఆపరేషన్ విజయ్‌పేరుతో సైన్యాన్నిపంపింది. భారత సైన్యాన్ని తట్టుకోలేక పోర్చుగల్ దేశం భారతదేశంలో సంధికి ఒప్పుకొని అన్ని ప్రాంతాలను విడిచి వెళ్లేందుకు అంగీకరించింది. చైనాతో 1962లో జరిగిన యుద్ధంలో సైన్యం అంతులేని సాహసాలు ప్రదర్శించారు. కాశ్మీర్ ప్రజలు పాకిస్థాన్‌కు మద్దతు ఇస్తారుఅన్న అపోహలతో 1965లో పాకిస్థాన్‌అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ తన సైన్యాన్ని పంపికాశ్మీర్‌ను కొంతమేరకు ఆక్రమించుకున్నాడు. రెండవ ప్రపంచయుద్ధం తర్వాత ఈయుద్ధంలోనేఅత్యధికంగా యుద్ధ ట్యాంకులను ఉపయోగించారు. భారత ఆర్మీ హోరాహోరీగా పోరాడి అందుబాటులోఉన్న యుద్ధ ట్యాంకులన్నీవినియోగించి పాక్‌సైన్యానికి తానేమిటో చూపెట్టింది. భారత్ 128 ట్యాంకులను నష్టపోయింది. 150పాక్ ట్యాంకులను ధ్వంసం చేసి 152 ట్యాంకులను చేజిక్కించుకొంది. 1971లో తూర్పు పాకిస్థాన్‌లో జరిగిన తిరుగుబాటుతో దాదాపు కోటి మంది శరణార్థులు భారతదేశానికి రావడంతో భారత్-పాక్ యుద్ధం మొదలైంది. తూర్పు పాకిస్థాన్‌కు పశ్చిమ పాకిస్థాన్ నుండి విమోచన కల్పించడం భారత్‌కు అన్ని విధాలా శ్రేయస్కరమైంది. తన బలగాలన్నిటినీ పశ్చిమ పాకిస్థాన్ వైపే గురిపెట్టగలిగింది. భారత సైన్యం జనరల్ అరోరా నేతృత్వంలో పాక్ సైన్యాన్ని లాహోర్ వరకు తరిమికొట్టి 90వేల యుద్ధ ఖైదీలను పట్టుకొంది. పాక్ ఓటమిని అంగీకరించడంతో ఈ యుద్ధం ముగిసింది. 1999లో పాకిస్థాన్ తన సైన్యాన్ని పంపి తీవ్రవాదులతో కలిసి ఆ ప్రాంతాలు ఆక్రమించుకుంది. నెమ్మదిగా కీలకమైన బటాలిక్, ద్రాస్, టైగర్ హిల్‌లను ఆక్రమించుకోవడంతో భారత్ రెండు లక్షల మంది సైన్యాన్ని సిద్ధం చేసింది. కార్గిల్ యుద్ధం జరుగుతున్న ప్రాంతాలకున్న పరిమితుల వల్ల 30వేల మంది మాత్రమే పాల్గొన్నారు. సైన్యం అనేక కీలక పర్వతాలలో, చెక్‌పోస్టుల వద్ద ఉన్న తీవ్రవాదులను సమర్థవంతంగా ఎదుర్కొని రెండు నెలల్లో అన్నింటినీ స్వాధీనం చేసుకుంది. ఇలా భారత సరిహద్దులలో సైన్యం అంతులేని ధైర్య సాహసాలు ప్రదర్శిస్తూ, సకల త్యాగాలకు సిద్ధపడి, ప్రాణాలను పణంగా పెట్టి అనుక్షణం అప్రమత్తులై దేశరక్షణ చేస్తున్నారు. ●

## ఇక ఎల్‌పిజి సిలిండర్లకు

# క్యూఆర్ కోడ్



**న్యూఢిల్లీ, నవంబరు 17:** డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. గ్యాస్ అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా ప్రత్యేక చర్యలకు ఉపక్రమించింది. ఇందుకోసం ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను తీసుకువచ్చినట్లు కేంద్రం ప్రకటించింది. ఈ క్యూఆర్ కోడ్ కారణంగా గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్, గ్యాస్ సిలిండర్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేయొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. క్యూఆర్ కోడ్‌ని స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేయడం ద్వారా సదరు సిలిండర్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందవచ్చు. ఈ కోడ్ సిలిండర్‌కి ఆధార్ కార్డ్‌లా పనిచేస్తుందని, డొమెస్టిక్ సిలిండర్ల నియంత్రణకు ఇది దోహదపడుతుందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హార్దీప్ సింగ్ పూరి తెలిపారు. ఇది విప్లవాత్మకమైన మార్పు అని పేర్కొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో 20వేలు ఎల్‌పిజి సిలిండర్లకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారు. రానున్న మూడు నెలల్లో అన్ని 14.2 కేజీల డొమెస్టిక్ ఎల్‌పిజి సిలిండర్లు క్యూఆర్ కోడ్‌తో వస్తాయని, అన్ని పాత సిలిండర్లపై ప్రత్యేక స్టిక్కర్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్మార్ట్‌ఫోన్‌తో గ్యాస్ సిలిండర్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయొచ్చు. స్కాన్ చేసిన తర్వాత స్క్రీన్‌పై సిలిండర్‌కు సంబంధించిన పూర్తి సమాచారం కనిపిస్తుంది. సిలిండర్ పంపిణీదారు ఎవరు, ఎక్కడి నుంచి సరఫరా అయ్యిందో కూడా అందులో కనిపిస్తుంది. సిలిండర్ ఎప్పుడు, ఎక్కడ విడుదలైంది. దాని డెలివరీ బాయ్ ఎవరో కూడా కస్టమర్‌కు తెలుస్తుంది. ప్లాంట్ నుంచి ఇంటికి చేరే మొత్తం ప్రయాణాన్ని స్క్రీన్‌పై చూడొచ్చు. గ్యాస్ సిలిండర్ బరువు, గడువు తేదీ వంటి పూర్తి వివరాలను కూడా మీరు స్క్రీన్‌పై చూడవచ్చు.

**క్యూఆర్ కోడ్ ప్రయోజనాలు:** గ్యాస్ సిలిండర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్ సహాయంతో వినియోగదారుడు సిలిండర్ ఎక్కడ ఉందో తెలుసుకోవచ్చు. సిలిండర్ బరువు, గడువు తేదీ వంటి వివరాలను కూడా తెలుసుకోవచ్చు.

ఈ సిలిండర్ ఎక్కడ ఫిల్ చేశారో కూడా తెలుసుకోవచ్చు. వినియోగదారులు చాలా సార్లు తమ గ్యాస్ సిలిండర్ పంపిణీదారుని గుర్తించడంలో ఇబ్బంది పడుతుంటారు. అలాంటి సందర్భంలో క్యూఆర్ కోడ్ ద్వారా తమ సిలిండర్ పంపిణీదారు ఎవరో తెలుసుకునే అవకాశం ఉంటుంది. క్యూఆర్ కోడ్ ద్వారా గ్యాస్ సిలిండర్ భద్రతా పరీక్షలు జరిగాయా? లేదా? అనే వివరాలు కూడా తెలుపుతుంది. క్యూఆర్ కోడ్ సహాయంతో గ్యాస్ సిలిండర్ల దొంగతనం, హోర్డింగ్‌ను నిరోధించవచ్చు.

# పన్నుల పెంపు, ప్రభుత్వ వ్యయంలో కోత

# రుణాలు తగ్గించేందుకు ప్రణాళికలు

## బ్రిటన్ ప్రధాని, ఆర్థిక మంత్రుల

# కొత్త బడ్జెట్



**లండన్, నవంబరు 17:** బ్రిటన్ ఆర్థిక మంత్రి జెరేమీ హంట్ పన్నులను పెంచారు. ప్రభుత్వ వ్యయంపై కఠిన ఆంక్షలు విధించి క్రమబద్ధీకరణకు, హేతుబద్ధతకు పెద్దపీటవేస్తూ బ్రిటన్‌లో కొత్తబడ్జెట్‌ను రూపొందించారు. బ్రిటన్‌పార్లమెంటులో హంట్‌మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే మాంద్యంలో ఉందని, వీటిని అధిగమించేందుకు కఠిన కార్యాచరణ తప్పదని పేర్కొన్నారు. గతప్రధాని లిజ్‌ట్రస్ హయాంలో గాడితప్పిన ఆర్థిక క్రమశిక్షణను ట్రాక్‌లోకి తీసుకురావాల్సి ఉందని ఆయన అన్నారు. వచ్చే ఏడాది మరింత కఠినంగా ఉంటుందని, ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఆర్థిక మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు కొన్ని ఆంక్షలు, పరిమితులు కూడా మనకు అవసరమని అందువల్లనే ప్రభుత్వ వ్యయాన్ని క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రెజరీ వద్ద నగదులభ్యత తక్కువగా ఉందని, భారీస్థాయిలో డిమాండ్ ఉందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో విధించిన 45 బిలియన్ పౌండ్ల పన్నులకోతపై ఇప్పటికే యూటర్న్ తీసుకున్న సంగతి తెలిసిందే. వీటికితోడు మరింతగా వ్యయం క్రమబద్ధీకరించాలని హంట్ చెపుతున్నారు. ఆర్థికవేత్తగా మంచిపేరున్న ప్రధానిరిషిసునక్ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న మూడు వారాల్లోనే దేశ ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించేందుకు కసరత్తులు ముమ్మరంచేసారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఇంధన ధరలు పెరిగిపోవడంతో దేశ ప్రజల్లో ఆర్థిక భారం ఎక్కువవుతున్నదన్న విమర్శలు ఇప్పటికీ చెలరేగుతున్నాయి. ఈ మాంద్యంగా ఏర్పడి చివరకు ఆర్థికవృద్ధిని దెబ్బతీస్తుందని విమర్శలు చెలరేగాయి. సునక్ ఇప్పటికే దీర్ఘకాలిక ప్రణాళికతో దేశంలో ఆర్థిక సుస్థిరత అవసరం అవసరమని ఆయన అన్నారు. ప్రభుత్వ వ్యయంలో 30 బిలియన్‌పౌండ్ల కోతను విధించవచ్చని, పన్నులవరకూ 24 బిలియన్ పౌండ్లమేర పెంచే అవకాశం ఉందని బ్రిటన్‌మీడియా వెల్లడిస్తోంది. ఇంధన కంపెనీల విండ్‌ఫాల్ లాభాలపై పన్నులు పెంచేయోచన కూడా ఉంది. విద్యుత్ బిల్లులు, సహజవాయు కొరతను అధిగమించేందుకు ఈచర్యలు తప్పవనే భావిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ద్రవ్యోల్బణం 41 ఏళ్ల గరిష్టానికి చేరింది. అక్టోబరులో 1.1శాతంగా ఉంది. సంక్షేమ లబ్ధిదారులు, పింఛన్‌దారులు కూడా వారికి ఎక్కువ మొత్తం అందుతుందన్న ఆశల్లో ఉన్నారు. అల్పాదాయ కుటుంబాలు స్కూళ్లలో ఉచితభోజన పథకం విస్తరించాలని కోరుతున్నారు. అయితే వనరులు ఇపుడు పరిమితంగా ఉన్నాయి. బడ్జెట్‌లోటు 40 బిలియన్ పౌండ్లవరకూ నమోదవుతోంది. ప్రభుత్వ నిధుల సమన్వయంచేసుకుంటూ ఆర్థిక సుస్థిరతవైపు తీసుకెళ్లేందుకు సునాక్ యోచిస్తున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న జీవన వ్యయాన్ని కట్టడిచేయాల్సిన అవసరం ఉందని, ప్రజలవద్ద సొమ్ములు లేకపోయినా ఖర్చులు మాత్రం పెరుగుతున్నాయని పార్లమెంటులో ప్రతినిధులు వివరించారు. ఇక ఉక్రెయిన్ యుద్ధం ప్రభావం, కొవిడ్ అనంతర పరిణామాలతో ఆర్థికవ్యవస్థ బీటలు వారింది. వీటికితోడు యూరోపియన్ కూటమినుంచి బ్రిటన్ బైటకు రావడం బ్రిటన్ ఆర్థిక వ్యవస్థపై మరింత భారం పెంచిందన్న అభిప్రాయాలున్నాయి. ఆర్థికవృద్ధి మూడోత్రైమాసికంలో 0.2శాతం క్షీణించిందని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ అంచనావేసింది. మరోరెండేళ్లపాటు ఈ మాంద్యం తప్పదన్న అంచనాలు కూడా ఉన్నాయి. ట్రస్ ప్రకటించిన పన్నులకోతకు ఇపుడు ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని ఆర్థికనిపుణులు విమర్శిస్తున్నారు. ప్రధానిగా సునక్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ట్రస్ విధానాల్లో ఎక్కువశాతం రివర్స్‌చేసారు. రానున్న 15 ఏళ్లలో ప్రభుత్వ రుణాలను తగ్గించడంతోపాటు చెల్లింపులను కూడా తగ్గించాలని అంటే ప్రభుత్వ వ్యయాన్ని క్రమబద్ధీకరించుకోవాలని వారు పేర్కొంటున్నారు. బ్రిటన్‌ప్రభుత్వరుణం 2007లో 36శాతం ఉంటే ప్రస్తుతం ఆర్థిక ఉత్పత్తి అంటే ఆర్థికవృద్ధితో సమానంగా పెరుగుతోంది. 83శాతానికి చేరింది. కొవిడ్‌పరిణామాలు, ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం వంటి వాటితో బ్రిటన్ జిడిపిలో ప్రభుత్వ రుణం 98శాతానికిపెరిగిపోయింది. 1963తో పోలిస్తే అత్యంత గరిష్టస్థాయికి చేరింది. రెండోప్రపంచయుద్ధం చీకటిరోజులనుంచి ఇప్పటికీ బ్రిటన్ కోలుకుంటూనే ఉంది. బ్రిటన్‌లోని ఐదో వంతు ప్రజానీకంపై ఇంధనం, ఆహారుత్పత్తులు, హౌసింగ్ ధరలు పెరుగుతున్న తరుణంలో ప్రభుత్వ వ్యయాన్ని భారీగా తగ్గించడం కూడా విపరీతపరిణామాలు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# జ్ఞానవాపి పిటిషన్‌పై విచారణ

## ఆమోదించిన ఫాస్ట్‌ట్రాక్ కోర్టు



**లక్నో, నవంబరు 17:** వారణాసిలోని జ్ఞానవాపి మసీదు సముదాయం లోపల బయల్పడిన శివలింగానికి పూజలు, ప్రార్థనలు చేసుకోవడానికి అనుమతించాలని దాఖలైన పిటిషన్ స్థానిక కోర్టులో విచారణకు రానున్నది. జ్ఞానవాపి మసీదు సముదాయంలోకి ముస్లింలను అనుమతించకూడదని, ఆ ప్రాంతాన్ని హిందువులకు అప్పగించాలని కూడా ఆ పిటిషన్‌లో కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్ విచారించదగినదేనని గురువారం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు తెలిపింది. కాగా, జ్ఞానవాపి వివాదానికి సంబంధించిన ప్రధాన పిటిషన్‌పై వారణాసిలోకి మరో కోర్టులో విచారణ కొనసాగుతున్నది. దశాబ్దాల కాలం నుంచి మందిర్, మసీదు వివాదం కొనసాగుతున్నది. ఇదిలా ఉండగా.. దిగువ కోర్టు ఆదేశాల మేరకు ఈ యేడాది మొదట్లో నిర్వహించిన వీడియో సర్వేలో జ్ఞానవాపి మసీదు సముదాయంలోని ఓ బావిలో శివలింగం బయటపడిన విషయం విదితమే. మసీదు సముదాయంలో బయటపడిన శివలింగం ప్రాశస్త్యాన్ని, దాని ప్రాచీనతను నిర్ధారించడానికి శాస్త్రీయమైన పరిశోధన నిర్వహించిన అవసం ఎంతైనా ఉందని హిందు మహిళలు దాఖలు చేసిన పిటిషన్‌లో కోర్టుకు విన్నవించారు. అయితే హిందూ మహిళలు తొలుత దాఖలు చేసిన పిటిషన్‌లో జ్ఞానవాపి మసీదు సముదాయంలో ఉన్న ఆ పవిత్ర స్థలంలో యేడాది పొడవునా ప్రార్థనలు, పూజలు జరుపుకునేందుకు అనుమతించాలని కోరారు. ఆ మసీదు సముదాయంలో ఓ శివలింగమే కాకుండా ఇంకా హిందూ దేవీ దేవతల పురాతన విగ్రహాలు ఉన్నాయని ఆ హిందూ మహిళా పిటిషన్‌దారులు పేర్కొన్నారు. అయితే శివలింగానికి దాని పురాతనను నిర్ధారించడానికి శాస్త్రీయ పరిశోధనను మసీదు కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. హిందూ మహిళలు దాఖలు చేసిన పిటిషన్ కేవలం మసీదు సముదాయంలోని మందిరంలో పూజలు, ప్రార్థనలకు సంబంధించే తప్ప మొత్తం జ్ఞానవాపి నిర్మాణానికి సంబంధం లేదన్నారు. హిందువులు శివలింగమని చెపుతున్న ఆ నిర్మాణం వాస్తవానికి మతపరమైన కర్మకాండలు జరుపుకునేందుకు ఉద్దేశించిన ఫౌంటేయిన్ అని మసీదు కమిటీ వాదిస్తున్నది. అయితే హిందువుల తరఫున దాఖలైన పిటిషన్‌కు అసలు చట్టబద్ధతే లేదని వాదిస్తూ మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను వారణాసిలోని కోర్టు సీనియర్‌మోస్ట్ న్యాయమూర్తి తోసిపుచ్చారు.

# ఆలయ ఆకారంలో ఉన్న బర్త్‌డే కేక్‌ను కట్ చేసిన కమల్‌నాథ్

## ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి



**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఆలయం ఆకారంలో ఉన్న బర్త్‌డే కేక్‌ను కట్ చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్‌పై బిజెపి నేతలు విరుచుకు పడుతున్నారు. ఇది హిందువులను అవమానించడం తప్ప మరోటి కాదని బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమల్‌నాథ్ కట్ చేసిన కేకు ఆలయం ఆకారంలో ఉండటంతో పాటు పైన హనుమంతుడి బొమ్మ, కాషాయ జెండా ఉంది. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కమల్‌నాథ్ తన సొంత పట్టణమైన చింద్వారాలో మూడు రోజుల పర్యటన సందర్భంగా ఈ ఘటన జరిగింది. మద్దతుదారులు కమల్‌నాథ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఆయన ఇంటి వద్ద వేడుకలు నిర్వహించారు. వైరల్ అయిన వీడియోపై ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ మతపరమైన చిహ్నాలతో కూడిన కేక్‌ను కట్ చేయడం ద్వారా కమల్‌నాథ్ వారి మనోభావాలను దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమల్‌నాథ్, ఆయన పార్టీ వారు నిజమైన భక్తులు కాదని, వారికి దేవుడితో ఎలాంటి సంబంధమూ లేదని అన్నారు. ఒకప్పుడు రామమందిర నిర్మాణాన్ని వ్యతిరేకించిన పార్టీకి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారని విమర్శించారు. అయితే అది ఎన్నికల్లో తమకు ప్రతికూలంగా మారుతుందని గ్రహించి హనుమంతుడి భక్తుడిగా మారిపోయారని ఎద్దేవా చేశారు.

# అరుణాచల్‌లోని డోన్యీపోలో ఎయిర్‌పోర్టు సిద్ధం

## నేడు ప్రారంభించనున్న ప్రధాని



**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఈశాన్యభారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రభుత్వం 690 ఎకరాల్లో రూ.640 కోట్లతోనిర్మించిన డోన్యీపోలో ఎయిర్‌పోర్టును ప్రధాని నరేంద్రమోడీ శనివారంప్రారంభిస్తున్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌ను దేశంలోని ఇతరప్రాంతాలకు కనెక్ట్‌చేసే లక్ష్యంతోనే ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరిగింది. ఇకపై వాణిజ్యం, పర్యాటక రంగపరంగా అరుణాచల్‌ప్రదేశ్ మరింత అభివృద్ధిలోకి వస్తుందని పిఎంఒ ప్రకటించింది. అంతేకాకుండాతన లోక్‌సభా నియోజకవర్గం వారణాసిలో కాశీ తమిళ్ సంగమం పేరిట నెలరోజుల పాటు జరిగే దైవ కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఎలాంటి వాతావరణంలో అయినా పగటిపూట కార్యకలాపాలకు ఈ ఎయిర్‌పోర్టు అనువుగా ఉంటుందని, అరుణాచల్‌ప్రదేశ్ సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగానే ఈ ఎయిర్‌పోర్టుకు పేరుపెట్టినట్లు తెలిపారు. పురాతన సాంప్రదాయం డోన్యీ అంటే సూర్యుడు, పోలో అంటే చంద్రుడు అని అక్కడి భాషల్లో చెపుతారు. ఇద్దరిపేర్లతోకలిపి ఈ ఎయిర్‌పోర్టుకు డోన్యీపోలో ఎయిర్ పోర్టుగా నామకరనంచేసినట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించింది. పునరుత్పత్తి విద్యుత్ ఆధారంగానే ఎయిర్‌పోర్టు టెర్మినల్ భవనం పనిచేస్తుంది. ఇందన ఆదా ప్రణాళికలు అమలుచేస్తున్నట్లు పిఎంఒ వివరించింది. అంతేకాకుండా 600 మెగావాట్ల కామెంగ్ హైడ్రోపవర్‌స్టేషన్‌ను కూడా ప్రధాని జాతికి అంకితచేయనున్నారు. 8450 కోట్ల వ్యయంతో ఈప్రాజెక్టునుప ఊర్తిచేసారు. పశ్చిమ కామెంగ్‌జిల్లాలో 80 కిలోమీటర్లమేర ఈ ప్రాజెక్టుపరిధిలోకి వస్తుంది. అరుణాచల్ ప్రదేశ్ ఈ ప్రాజెక్టుతో విద్యుత్ మిగులు రాష్ట్రంగా మారిపోతుంది. అంతేకాకుండా హరితవిద్యుత్‌అమలు ప్రణాళికలో దేశ లక్ష్యాలకు ఈ ప్రాజెక్టు అండగా నిలుస్తుందని పిఎంఒ వెల్లడించింది. తమిళనాడుతో పవిత్ర వారణాసి నగరానికి ఉన్న సంబంధాలను స్పష్టంచేస్తూ నెలరోజులపాటు ఈకార్యక్రమం జరుగుతుందని ఈకార్యక్రమంలోనే పరిశోధకులు, విద్యార్థులు, మేధావులు, వాణిజ్యవేత్తలు, చేతివృత్తులవారు, కళాకారులు ఈ రెండుప్రాంతాలనుంచి వచ్చి పాల్గొంటారని పిఎంఒ వివరించింది. తమిళనాడు నుంచి 2500 మందివరకూ ప్రతి నిదులు కాశీకి వస్తారు. వీరంతా వివిధ సదస్సుల్లో పాల్గొంటారు. వివిధ పీఠాలను సందర్శించి స్థానిక ప్రజలతో ముఖాముఃఖ జరుపుతారు. చేతివృత్తులు, ఒకేజిల్లా ఒకే ఉత్పత్తి పథకం కింద రూపొందించిన ఉత్పత్తులు, పుస్తకాలు, డాక్యుమెంటరీలు, ఆహారశాలలు, కళావేదికలు పర్యాటక ప్రాంతాల వివరాలు వంటివి ఈ సదస్సుల్లో వివరిస్తారు.

# నగల దుకాణాల్లో చోరీ కేసు

## కేంద్రమంత్రికి అరెస్ట్ వారంట్ జారీ

**న్యూఢిల్లీ, నవంబరు 17:** పశ్చిమ బెంగాల్‌లోని అలీపుర్‌దువార్‌లో 13యేళ్ల క్రితం రెండు నగల దుకాణాల్లో చోరీలకు సంబంధించి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిషిత్ ప్రమాణిక్‌పై కోర్టు అరెస్ట్ వారెంట్ జారీచేసింది. ఈ కేసు విచారణ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు చేపట్టింది. మంత్రితో పాటు మరో నిందితుడిపై కూడా నవంబరు 11న అరెస్ట్ వారెంట్ జారీఅయింది. అయితే నిషిత్ ప్రమాణిక్ న్యాయవాది దులాల్ ఘోష్ వారి తదుపరి చట్టపరమైన చర్యను వెల్లడించలేదు. కోల్‌కతా హైకోర్టు ఆదేశాల మేరకు నార్త్ 24 పరగణాస్ జిల్లాలోని ప్రత్యేక ఎంపి/ఎమ్మెల్యే కోర్టు నుంచి అలీపుర్‌దూర్ కోర్టుకు ఈ కేసును బదలీ చేసినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జహర్ మజుందార్ పిటిఐకి తెలిపారు. కాగా నిషిత్ ప్రమాణిక్ ఉత్తర బెంగాల్‌లోని బంగ్లాదేశ్ సరిహద్దుకు సమీపంలో ఉన్న దిన్హటా పట్టణంలో నివాసి. 2019లో తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికైన ఈయన 2019 ఫిబ్రవరిలో బిజెపిలో చేరారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఆయనను బహిష్కరించింది. ఈ కేసులపై సంప్రదించగా, అలీపుర్దూర్ పోలీసు సూపరింటెండెంట్ వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

# 26న దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా ఆందోళనలు

## డిసెంబరు ఒకటినుంచి 11వరకూ కిసాన్ ర్యాలీలు

**న్యూఢిల్లీ, నవంబరు 17:** కేంద్రం రైతులకుఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చేస్తున్న జాప్యానికి నిరసనంగా సంయుక్త కిసాన్‌మోర్చా ఈనెల 26వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని రాజ్‌భవన్‌ల ముందు నిరసన ప్రదర్శనలునిర్వహించాలని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంచిందని ఎస్కేఎం ఆరోపిస్తోంది. రైతుసంఘాల సమాఖ్యగా ఆవిర్భవించిన ఎస్కేఎం కొత్త వ్యవసాయ చట్టాలను రద్దుచేసినతర్వాత స్పష్టమైన హామీలిచ్చిందనివాటిని నెరవేర్చడంలో ఇప్పటికీ జాప్యం జరుగుతోందని ఆరోపించారు. డిసెంబరు ఎనిమిదవ తేదీ భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయిస్తామని ఎస్కేఎం ప్రకటించింది. ఈనెల 19వ తేదీ ఫతేదివస్ లేదా విజయోత్సవ దినంగా పరిగణిస్తారని, కేంద్రం ఆరోజే కొత్త వ్యవసాయ చట్టాలను రద్దుచేస్తామని ప్రకటించిందని, రైతుల నిరవధిక ఉద్యమంతోనే కేంద్రంప్రకటించినందున 19వ తేదీని విజయోత్సవదినంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమాఖ్యనేత దర్శన్‌పాల్ వెల్లడించారు. లోక్‌సభ, రాజ్యసభ ఎంపిలు, అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాల వద్దకు రైతుల ర్యాలీలునిర్వహిస్తారని, వచ్చేనెల 1నుంచి 11వ తేదీవరకూ ఈ ర్యాలీలు కొనసాగుతాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తమకు లిఃతపూర్వకంగా ఇచిచన హామీలను కూడా కావాలనే పెండింగ్‌లో ఉంచిందని ప్రభుత్వ హామీ మేరకే డిసెంబరు 9వ తేదీన ఉద్యమాన్ని నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకూ కనీసమద్దతుధరపై కమిటీని ఏర్పాటు చేయడం కానీ లేదా రైతులు, రైతునేతలపై నమోదుచేసిన అక్రమకేసులనెత్తివేయడం జరగలేదని ఆయన ఆరోపించారు. కనీసమద్దతు ధరకు చట్ట బద్ధత కల్పించాలని ప్రభుత్వం అంగీకరించాలన్నారు.

# రిపబ్లికన్ల పట్టుపెరగడంతో భవిష్యత్తుపై నాన్సీపెలోసి వ్యూహాలు

### తన నిర్ణయాలను వెల్లడించనున్న ప్రతినిధులసభ స్పీకర్



**వాషింగ్టన్, నవంబరు 17:** అమెరికా చట్టసభల స్పీకర్ నాన్సీపెలోసీ తన రాజకీయభవిష్యత్తుకు కసరత్తులు చేస్తున్నారు. ప్రతినిధులసభపై గ్రాండ్ ఓల్డ్‌పార్టీ రిపబ్లికన్లు పట్టుసాధించడం, డెమొక్రాట్లకు స్వల్పంగా ఆధిక్యత తగ్గడంతో నాన్సీపెలోసీ మరోసారి స్పీకర్ అయ్యే అవకాశం ఉంటుందా లేక పక్కకు తప్పుకుంటారా అన్నది ఇపుడు చర్చనీయాంశం కావడంతో నాన్సీ ఇపుడు తన వ్యూహాలకు పదునుపెట్టారు. డెమొక్రాట్ నేతగా నాన్సీపెలోసీని రిపబ్లికన్లు కొనసాగేందుకు సుముఖత వ్యక్తంచేస్తారా లేదా అన్నదే ఇపుడు తేలాల్సి ఉంది. తనభర్తపై పాశవికంగా జరిగిన దాడి తర్వాత జరిగిన మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు స్వల్ప ఆధిక్యత సాధించడంతో నాన్సీపెలోసీ స్పీకర్ పదవి కొనసాగుతుందా లేదా అన్నది అంతుబట్టకుండా ఉంది. చట్టసభల్లో రిపబ్లికన్ల పట్టుపెరగడంతో మరో సారి నాన్సీపెలోసీ కొనసాగుతారా లేక పక్కకువెళతారా అన్నది ఇపుడు అంతుబట్టకుండా ఉంది. ఆమె తన సన్నిహితులకు, శ్రేయోభిలాషులకు తన భవిష్యత్తుకార్యాచరణను వెల్లడించనున్నట్లు పెలోసీ ప్రతినిధి డ్రూ హ్యామ్మిల్ తెలిపారు. చట్టసభల్లో సమీకరణలు మారిన తర్వాత ఆమెకు సన్నిహితులు, బంధువులు, మద్దతుదారులనుంచి అనేక ఫోన్‌కాల్స్ వచ్చినట్లు హామ్మిల్ తెలిపారు. కాలిఫోర్నియానుంచి ఎన్నికైన డెమొక్రాట్ అభ్యర్థిగా నాన్సీ పెలోసీ అమెరికా చరిత్రలోనే చట్టసభలకు మొట్టమొదటి మహిళా స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అంతేకాకుండా డెమొక్రాట్‌పార్టీలో వచ్చేనెలలో జరిగే ఎన్నికలను సైతం ప్రభావితంచేస్తుందని నిపుణుల అంచనా. ప్రతినిధులసభలో మైనార్టీపార్టీగా నిర్వహించేపాత్రపైనా పార్టీలో చర్చజరగనున్నది. 1987లో చట్టసభకు ఎన్నికైన స్పీకర్ పెలోసీ పై రిపబ్లికన్లు తరచూ చులకనచేయడం కూడా కొనసాగింది.

## 64.17 కోట్లకుపెరిగిన ప్రపంచ వైరస్ బాధితులు

## 66.20 కోట్లకు చేరుకున్న మృతులు

**జెనీవా, నవంబరు 17:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గురువారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 64.17 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.20 లక్షలమందిచనిపోయారు. మరో 35,951 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.11కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.63 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.53 లక్షలమందిచనిపోయారు. మరో 7621 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.06 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.85 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.59 లక్షలమంది చనిపోయారు. మరో 7933 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.66 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.94 లక్షలమంది చనిపోయారు. మరో 9323 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 62.36 లక్షలమంది ఇప్పటికీ మృత్యుతుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.46 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.34 లక్షలమందిచనిపోయారు. మరో 10,108 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,41,882 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 2,57,984 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,23,616 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాకేసులుంటే వారిలో 21,916 మందిచనిపోయారు.

# సావర్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలు సమర్థించను: ఉద్ధవ్



**ముంబై, నవంబరు 17:** విడి సావర్కర్ అంటే తమకు అపార గౌరవం ఉందని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే అన్నారు. అలాంటి వ్యక్తిపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను సమర్థించబోనని తెలిపారు. అదే సమయంలో బిజెపిపైనా విమర్శలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడైన సావర్కర్‌కు కేంద్రం ఎందుకు భారత రత్న ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 'భారత్ జోడోయాత్ర' లో భాగంగా వాసిం జిల్లాలో నిర్వహించిన ఓ సభలో రాహుల్ గాంధీ సావర్కర్‌పై విమర్శలు చేశారు. భారతీయ జనతా పార్టీకీ, ఆరెస్సెస్‌కు ఆయనో చిహ్నామని పేర్కొన్నారు. అండమాన్ జైల్లో 2-3యేళ్ల పాటు ఉన్న సావర్కర్, క్షమాభిక్ష కోరుతూ బ్రిటిష్ వారికి అర్జీలు పెట్టుకున్నారని అన్నారు. సావర్కర్ గొప్ప ధైర్యసాహసాలు కలిగిన వ్యక్తి అంటూ ఆయనే వేరే పేరుతో పుస్తకాలు రాశారని పేర్కొన్నారు. బ్రిటిషర్ల నుంచి పింఛన్ తీసుకుంటూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేశారంటూ రాహుల్ విమర్శలు గుప్పించారు. దీనిపై బిజెపి మండిపడింది. చరిత్రను రాహుల్ గాంధీ వక్రీకరిస్తున్నారంటూ మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఫడణవీస్ తప్పుబట్టారు. అలాంటి వ్యక్తితో కలిసి కొందరు యాత్రల్లో పాల్గొంటున్నారని శివసేనను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. బాల్ థాక్రే ఆశయాలకు వ్యతిరేకంగా ఉద్ధవ్ పనిచేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ వ్యవహారంపై ఉద్ధవ్ ఠాక్రే స్పందించారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలను తప్పుబట్టారు. సావర్కర్‌పై ఆయన వ్యాఖ్యలను అంగీకరించబోనని చెప్పారు. సావర్కర్‌పై ఆయన వ్యాఖ్యలను అంగీకరించబోనని చెప్పారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 626, ఇద్దరు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,67,311

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 626 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,67,311కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,41,29,590మంది కోలుకోగా 7175 మంది దేశంలోని ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారు 5,30,546కు చేరినట్లు చెప్పారు.

# కువైట్‌లో ఏడుగురికి సామూహిక మరణశిక్ష

**కువైట్‌సిటీ, నవంబరు 17:** మరణశిక్షల అమలుపైప్రపంచవ్యాప్తంగా భిన్నస్వరాలు వినిపిస్తున్న తరుణంలో కొన్నిదేశాలు ఇప్పటికీ తమ చట్టాలప్రకారం వాటిని అమలుచేస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో అత్యంత అరుదుగా సంభవించే సామూహిక మరణశిక్షలను కువైట్ తాజాగా అమలుచేసింది. హత్యలతోపాటు వివిధ కేసుల్లో దోషులుగా తేలిన ఏడుగురు ఖైదీలకు కువైట్‌కేంద్ర కారాగారంలో మరణశిక్షను అమలుచేసింది. సామూహిక మరణశిక్షను విధించినవారిలోముగ్గురు కువైట్‌కు చెందిన పురుషులు. ఒక కువైట్‌మహిళ ఉన్నారు. వీరితోపాటు సిరియా, పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరుపురుషులు, ఇథియోపియాకు చెందిన మరో మహిళ ఉన్నట్లు అధికారిక మీడియా కునా వెల్లడించింది. అయితే ఏ విధానంలో వారికి మరణశిక్ష అమలుచేసారనే అంశంపై స్పష్టత రాలేదు. సాధారణంగా అక్కడ ఉరితీసే పద్ధతిని పాటిస్తారు. మరణశిక్ష పడిన దోషులను సైనికులతో కాల్చిచంపే విధాన ంకూడా సౌదీ అమలుచేస్తోంది. కువైట్‌లోమరణదండన అరుదనే చెప్పాలి. 2017నుంచి ఇప్పటివరకూ ఒక్క మరణశిక్ష కూడా అమలుకాలేదు. ఆ ఏడాది ఒకేసారి ఏడుగురికి మరణశిక్ష పడింది. అందులో కువైట్‌లో అధికారంలో ఉన్నవారి కుటుంబసభ్యుడు కూడా ఉన్నారు. అంతకుముందు 2013లో ముగ్గురికి మరణశిక్షను అమలుచేసారు. అయితే కువైట్‌లో సామూహిక మరణ శిక్షలను అమలుచేయడాన్ని యూరోపియన్ యూనియన్ తప్పుపట్టింది. ఈ చర్యలవల్ల వీసాలేకుండా యూరోపియన్ యూనియన్‌లో పర్యటించేవారి జాబితాలో కువైట్‌పేరు కోల్పోయే ప్రమాదం ఉందని స్పష్టంచేసింది. ఈ విధానంపై యూరోపియన్ పార్లమెంట్ ఓటింగ్‌నిర్వహించే ఒకరోజు ముందే సామూహిక మరణశిక్షలు అమలుచేయడంతో యూరోపియన్ యూనియన్ ఈచర్యలపై తీవ్ర నిరసన వ్యక్తంచేసింది.

# లాసెట్ వెబ్ఆప్షన్లు వాయిదా?

## కాలేజీలకు ఇప్పటికీ అనుమతి ఇవ్వని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేటి(శుక్రవారం-18వ తేదీ) ప్రారంభం కావల్సిన లాసెట్ వెబ్ఆప్షన్ల ప్రక్రియ వాయిదా పడనుంది. రాష్ట్రంలో ఉన్న లా కాలేజీలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గురు వారం రాత్రి వరకు అనుమతి ఇవ్వలేదు. దీంతో నేటి నుంచి ప్రారంభం కావల్సిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ వాయిదా పడింది, రాష్ట్రవ్యాప్తంగా 3సంవత్సరాల లా కోర్సుతోపాటు.. 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సు, పీజీ లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన లాసెట్, పీజీ లాసెట్-2022 కౌన్సెలింగ్ ఈ నెల 2 నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. లాసెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ నెల 2 నుంచి 12 వరకు ఆన్ లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. స్పెషల్ కేటగిరీకి చెందిన వారికి ఈ నెల 14 నుంచి 16 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించారు. గురువారం అర్హత కలిగిన అభ్యర్థుల లిస్టును ప్రకటించాల్సి ఉన్నప్పటికీ.. లా కాలే జీలకు బీసీఐ అనుమతులు రాకపోవడంతో అధికారులు జాబితాను ప్రకటించలేదు. బీసీఐ రాష్ట్రంలోని లా కాలే జీలకు అనుమతులు ఇవ్వకపోవడంతో నేడు(శుక్రవారం), రేపు(శనివారం) వెబ్ఆప్షన్లకు ఇచ్చిన అవకాశాన్ని రద్దు చేశారు. వెబ్ ఆప్షన్ల ప్రక్రియ వాయిదా పడటంతో సీట్ల కేటాయింపు.. తరువాత కాలేజీల్లో చేరడం ఆలస్యం కానున్న నేపథ్యంలో ముందుగా ప్రకటించినట్టు ఈ నెల 28 నుంచి ప్రారంభం కావల్సిన తరగతులు కాస్త ఆలస్యంగా ప్రారంభం కానున్నాయి. అయితే వెబ్ఆప్షన్లు ఎప్పటి నుంచి ప్రారంభం అవుతాయనే అంశంపై ఇంకా స్పష్టత రాలేదు. వెబ్ ఆప్షన్లపై స్పష్టత వస్తే.. క్లాసుల ప్రారంభంపై కూడా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. గత యేడాది 3 సంవత్సరాల లా కోర్సులో 23 కాలేజీల్లో 4,049 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 3,597 సీట్లు కన్వీనర్ కోటా సీట్లు ఉన్నాయి. 5 సంవత్సరాల ఇంటిగ్రెటేడ్ లా కోర్సులో 18 కాలేజీల్లో 1,818 సీట్లు ఉండగా.. వాటిలో 1,484 కన్వీనర్ కోటా సీట్లు. ఇక పీజీ లాకోర్సుకు సంబంధించి 15 కాలేజీల్లో 758 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 674 సీట్లు కన్వీనర్ కోటా సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# నకిలీ చేనేత వస్త్రాలు విక్రయిస్తున్న సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌పై ఇడి అధికారుల దాడి

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), నవంబరు 17, ప్రభాతవార్త :** చేనేత వస్త్రాల పేరిట మోసాలకు పాల్పడుతున్న షాపింగ్‌మాల్‌పై అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్తపేటలో చోటుచేసుకుంది. నకిలీ హ్యాండ్లూమ్ వస్త్రాలు విక్రయిస్తున్నారనే ఫిర్యాదు మేరకు గురువారం కొత్తపేటలోని సౌత్ ఇండియా షాపింగ్‌మాల్‌లో హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో చేనేత కార్మికులు తయారుచేసిన చీరలు కాకుండా యంత్రాలపై తయారుచేసిన చీరలను షాపింగ్‌మాల్‌లో విక్రయిస్తున్నట్లు అధికారులు బట్టబయలు చేశారు. నకిలీ హ్యాండ్లూమ్ వస్రాలు విక్రయిస్తున్నారని సంబదిత షాప్ యజమానులపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

భారత ప్రభుత్వ చేనేత పరిరక్షణ చట్టం ప్రకారం 11 ఐటమ్స్ చేనేత వారికి రిజర్వ్ చేసినట్లు తెలిపారు. రిజర్వ్ చేసిన చేనేత వస్త్రాలంటూ మరమగ్గలపై టెక్స్ టైల్స్ ఇండస్ట్రి వారు తప్పుగా ప్రింట్ చేసి ఇటువంటి షాపింగ్‌మాల్‌ల్లో వినియోగదారులకి చేనేత వస్త్రాల పేరుతో విక్రయిస్తున్నారని వివరించారు. వినియోగదారులను మోసం చేస్తున్న ఇటువంటి షాపింగ్‌మాల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హ్యాండ్లూమ్ టెక్స్ టైల్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తెలంగాణ అధికారి ఎం.వెంకటేష్ తెలిపారు. మొదటిసారి జరిగినందుకు సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ యజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు. మళ్లీ ఇటువంటి పనులు చేసి వినియోగదారులను మోసం చేస్తూ విక్రయాలు చేస్తే చట్టపరమైన చర్యలలో భాగంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



ఈ తనిఖీలలో చెన్నై రిజనల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి మనోహర్, హైదరాబాద్ అసిటెంట్ డైరెక్టర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జెయరాం, హైదరాబాద్ జిల్లా హ్యాండ్లూమ్ ఏడి ఇందిరా, డెవలప్మెంట్ అధికారి సంధ్య, అసిస్టెంట్ డెవలప్మెంట్ అధికారి షకీల్, డెవలప్మెంట్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ వాహనాన్ని వాడలేను.. మీరే తీసుకోండి!

## ఇంటెలిజెన్స్ ఐజికి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** ఇంటెలిజెన్స్ అధికారులు ఇచ్చిన బుల్లెట్‌ప్రూఫ్ వాహనంపై గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ వాహనం తరచూ మరమ్మతులకు గురవుతుం దంటూ ఇటీవల అసహనం వ్యక్తం చేసినా ఆయన..తాజాగా తెలంగాణ ఇంటెలిజెన్స్ ఐజికి లేఖ రాశారు. 'నాకు కేటాయించిన వాహనం తరచూ మరమ్మ తులకు గురవుతుననట్లు పలుమార్లు పోలీస్‌శాఖ దృష్టికి తీసుకువచ్చినా తిరిగి అదే వాహనాన్ని కేటాయిస్తున్నారు. 2010 మోడల్‌కు చెందిన వాహనంలో అత్యవసర సమయాల్లో ఎక్కడికీ వెళ్లలేకపోతున్నాను. బుల్లెట్‌ప్రూఫ్ అయినా మార్గమధ్యలోనే నిలిచిపోతుంది. ఇటీవల కొంతమంది ఎమ్మెల్యేలకు నూతన బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలు కేటాయించారు. ఆ జాబితాలో నా పేరు లేకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. తీవ్రవాదుల నుంచి నాకు ప్రాణహానీ ఉన్న విషయం పోలీసులకు తెలుసు. అయినా నా భద్రత విషయంలో అలసత్యం వహిస్తున్నారు. దీనివల్ల ఉగ్రవాదులు, సంఘ విద్రోహశక్తులు నాపై దాడి చేసేలా అవకాశం కల్పిస్తున్నారు. బుల్లెట్‌ప్రూఫ్ వాహనం మార్చలేకపోతే.. నాకు కేటాయించిన వాహనాన్ని తిరిగి తీసుకోండి. పాతవాహనాన్ని నేను వినియోగించలేను' అని రాజాసింగ్ లేఖలో పేర్కొన్నారు.

# కరెన్సీనోటుపై అంబేద్కర్ ఫొటో ముద్రించే అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తా

## రాజ్యసభ సభ్యుడు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 17, ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనే కరెన్సీనోటుపై అంబేద్కర్ ఫోటో ముద్రించే అంశంపై ఇతర ఎంపిలతో కలిసి ప్రస్తావిస్తానని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఇండియన్ కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధాన సమితి (ఐసీఏపీ ఎస్ఎస్) జాతీయ అధ్యక్షుడు జెరిపోతుల పరుశురామ్ ఆధ్వ ర్యంలో భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై ముద్రించాలని డిమాండ్ చేస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం జరిగిందిది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫోటోను ముద్రించక పోవడం బాధాకరమని, పార్లమెంట్‌లో ఈ అంశాన్ని తానే ప్రస్తావిస్తానని అన్నారు.



ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

రాజ్యసభతో పాటు, లోకసభలో కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫోటో ముద్రించే అంశంపై బిల్లు ప్రవేశపెట్టాలని, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటం పెట్టాలని, ఆ మహనీయుడిని విస్మరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాల ధ్వంసాన్ని ఆపి, విగ్రహాల వద్ద ఐమాక్స్ లైట్లు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని, కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని అసెంబ్లీలో తీర్మాణం చేసి పార్లమెంట్‌కు పంపాలని డిమాండ్‌చేశారు. జెరిపోతుల పరుశురామ్ మాట్లాడుతూ కరెన్సీ నోట్లపై గణపతి, లక్ష్మీదేవి కాదు అంబేద్కర్ ఫోటో ముద్రించాలని అన్నారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ గణపతి, లక్ష్మీదేవి ఫోటోలు ముద్రించాలని లేఖలు రాయడం సిగ్గుటని, వెంటనే ఆ లేఖలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1921లో ఇంపీరియల్ బ్యాంక్ కుప్పకూలిన సందర్భంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రూపాయి పై సమస్య పరిష్కారమార్గం అనే పుస్తకం రాసి హిల్టాన్ హెంగ్ కమిషన్‌కు రాయల్ కమిషన్‌కు ఇవ్వడం వల్ల 1935 ఏప్రిల్ 1న ఆర్‌బిఐ ఏర్పడిందని అన్నారు. అంబేద్కర్ లేకుంటే ఈ దేశంలో ఆర్‌బిఐ లేదని, చరిత్ర తెలుసు కుని మాట్లాడాలని అన్నారు. ఈ కార్య క్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, సమితి ఉపాధ్యక్షుడు బొల్లిస్వామి, పోకల కిరణ్, మల్లిగారి రాజు, గరిమల్లె రాజు, బానోతు రవవి, బట్టు రామచంద్రయ్య, నత్తి మైసన్న, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటి వరకూ 3.41 లక్షల ఎకరాల్లో యాసంగి

## అత్యధికంగా 30 శాతంతో వేరుశెనగ

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనులో ఇప్పటి వరకూ 3,40,790 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. యాసంగి సాధారణ విస్తీర్ణం 47,85,513 ఎకరాలు కాగా, ఇంత వరకూ 7.12 శాతం మేర సాగైనట్లు వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి తాజాగా నివేదించింది. గత ఏడాది ఇదే సమయానికి 6,11,875 ఎకరాల్లో యాసంగి సాగు జరిగింది. ఈ లెక్కన గత ఏడాది కంటే ఈసారి 2,70,000 వేల ఎకరాల్లో తక్కువగా సాగైంది. ఈ యాసంగిలో వరి, జొన్న, మొక్కజొన్న, కంది, పెసర తదితర ఆహార ధాన్యాలు 5.18 శాతం చొప్పున 2,24,306 ఎకరాల్లో సాగయ్యాయి. యాసంగిలో అన్ని పంటల కంటే శెనగలు అత్యధికంగా సాగు చేశారు. ఈ పంట 46.69 శాతం మేర 1,46,240 ఎకరాల్లో వేశారు. అయితే వరి నాట్లు కేవలం 0.14 శాతం మాత్రమే వేశారు. ఈ యాసంగిలో వరి సాధారణ విస్తీర్ణం 33,53,921 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 4,834 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. అలాగే వేరుశెనగ 91 వేల ఎకరాలు, మొక్కజొన్న 50,317 ఎకరాలు, జొన్న 7,550 ఎకరాలు, కంది 159 ఎకరాలు, పెసలు 833 ఎకరాలు, మినుములు 12,662 ఎకరాలు, సన్‌ఫ్లవర్ 905 ఎకరాలు, సోయాబీన్ 3,866 ఎకరాల్లో సాగు చేశారు. కాగా భువనగిరి, మల్కాజిగిరి, భూపాలపల్లి జిల్లాల్లో యాసంగి సాగు ఇంకా ప్రారంభం కాకపోవడం విశేషం.



# గిరిజన శాఖలో ఘనంగా జనజాతీయ గౌరవ దివస్ ఉత్సవాలు

## విశేషంగా ఆకట్టుకున్న గిరిజన వన మూలికల ప్రదర్శన

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ శాఖ కార్యా లయంలో జన జాతీయ గౌరవ దివస్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గిరిజన పరిశోధన సంస్థచే ఏర్పాట్లు చేసిన గిరిజన వన మూలికల ప్రదర్శన సందర్శకులు ప్రధానంగా విద్యార్థినీ విద్యార్థును విశేషంగా ఆకట్టుకుంది. బుధవారం ఏర్పాటు చేసిన ఈ వనమూలికల ప్రదర్శనలో కోయలు, నాయకపోడ్, ఆంధ్‌లు తదితర గిరిజనులు పలు రకాల మూలికలు, గడ్డలు, పూతలు, గింజలు, చెక్కలు, చెట్ల రసాలు ప్రదరిశంచారు. ఆయా మూలికలు ఏయే వ్యాధులను నయం చేస్తాయనే దానిని గూర్చి నిర్వహకులు వివరించారు. పిల్ల తల్లులకు పాలు పడటం దగ్గర నుండి దగ్గు, ఉబ్బసం, బిపి, షుగర్, వాపులు మొదలైన ఎన్నో రకాల వ్యాధులు నయం అయ్యే విలువైన మూలికలు ఈ ప్రదర్శనలో చోటు చేసుకున్నాయి. అలాగే ఈ జాతీయ గౌరవ దివస్ ఉత్సవాల్లో భాగంగా గిరిజన కళారూపాలు, హస్తకళలు కూడా ప్రదర్శించారు. గోండ్, కోయ, నాయక్‌పోడ్, బంజారా పెయింటింగ్‌లు, నాయక్‌పోడ్ మాస్కులు, కోయ దారు శిల్పాలు, బంజారా ఎంబ్రాయిడరీ హస్తకళలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా బొమ్మల ఆధారంగా తెలంగాణలోని కోయ గిరిజనుల గోత్రాలు, వాటి పుట్టుక, చారిత్రక విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమాలను గిరిజన పరిశోధన సంస్థ డైరక్టర్ విట్టా సర్వేశ్వరరెడ్డి, జాయింట్ డైరక్టర్ సముజ్వల, గిరిజన మ్యూజియం సంరక్షకులు డాక్టర్ ద్యావనపల్లి సత్యన్నారాయణ నిర్వహించారు.

# ప్రతి నెలా మొదటి పనిదినాన సస్టెయినింగ్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

## బడి బయట ఉన్న, డ్రాపౌట్ విద్యార్థులను బడిలో చేర్చాలి

## ప్రొసీడింగ్స్ జారీ చేసిన పాఠశాల విద్య డైరెక్టర్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బడిబయట ఉన్న పిల్లలను.. అలాగే డ్రాపౌట్ అయిన పిల్లలను బళ్లో చేర్చడం కోసం పాఠశాల విద్య శాఖ చర్యలు చేపట్టింది. ఇకపై ప్రతి నెలా మొదటి పనిదినాన ఉదయం 7.30 గంటల నుంచి 9 గంటల వరకు ప్రతి పాఠశాలలోని 50 శాతం మంది ఉపాధ్యాయులు సస్టెయినింగ్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొనాలని పాఠశాల విద్య డైరక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. చాలా కాలంగా బడికి రాని పిల్లలతోపాటు.. బడిఈడు పిల్లల్లో బడి బయట ఉన్న వారిని.. అలాగే డ్రాపౌట్ అయిన విద్యార్థులను తిరిగి బడిలో చేర్పించడం కోసం పాఠశాల విద్య శాఖ ప్రొసిడింగ్స్ జారీ చేసింది. ఇందులో భాగంగా పాఠశాలలోని 50 శాతం ఉపాధ్యాయులు ప్రతి నెలా మొదటి పనిదినాన పాఠశాల పనులకు ఇబ్బంది కలగకుండా.. ఉదయం 7.30 గంటల నుంచి 9 గంటల వరకు గ్రామంలోని డ్రాపౌట్స్, బడిబయట ఉన్న పిల్లలు, చాలాకాలంగా బడికి రాని వారి తల్లిదండ్రులను కలవాల్సి ఉంటుంది. వారికి వారి పిల్లలను తిరిగి పాఠశాలకు పంపించేలా అవగాహన కల్పించాల్సి ఉంటుంది. ఇందుకోసం పాఠశాల యాజమాన్య కమిటీలను, గ్రామ ప్రజాప్రతినిధుల సహాయం తీసుకోవాలని ప్రొసిడింగ్స్‌లో సూచించారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను జిల్లా విద్యాధికారులు(డీఈవో).. మండల విద్యాధి కారుల(ఎంఈవో)కు జారీ చేసి వాటిని తప్పకుండా అమలు చేసేలా చూడాలని పాఠశాల విద్య డైరక్టర్ డీఈవోలను ఆదేశించారు. అలాగే ఈ నెల 19న స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల(ఎస్ఎంసీ)ను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ఎంసీలను పకడ్బందీగా నిర్వహించి.. అన్ని సమస్యలపై చర్చించాలని సూచించారు.

# పాతబస్తీలో ఆటోడ్రైవర్ హత్య

**హైదరాబాద్ (చాంద్రాయణగుట్ట), నవంబరు 17, ప్రభాతవార్త:** పాతబస్తీలో ఓ ఆటోడ్రైవర్‌ను గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు కళ్లలో కారంకొట్టి కత్తులతో దారుణంగా హత్యచేసిన సంఘటన గురువారం చాంద్రాయణగుట్ట పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ కె.ఎన్.ప్రసాద్‌వర్మ తెలిపిన ప్రకారం.. పాతబస్తీ భవానీనగర్ ప్రాంతానికి చెందిన ఆటోడ్రైవర్ మహ్మద్ షాకీర్(30) ఉదయం సంతోష్‌నగర్ నుండి బండ్లగూడకు ఆటో టాటా ఏస్ ట్రాలీ ఆటోలో వెళుతుండగా గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు అతనిని వెంబడించి బాబా నగర్ ప్రాంతంలో షాకీర్ కళ్లలో కారంపోసి కత్తులతో దారుణంగా హత్యచేసి పరారయ్యారు. విషయం తెలుసుకున్న చాంద్రాయ ణగుట్ట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రక్తపు మడుగులో మృతి చెందిన షాకీర్‌ను ఉస్మానియా మార్చురీకి తరలించారు. తోటి స్నేహితులతో గొడవలు కారణం గా హత్య చేసినట్లు సమాచారం. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రాయితీ యాసంగి రైతులకు విత్తన భారం

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** విత్తనాలకు సంబంధించిన రాయితీలు లేకపోవడంతో రైతులకు తలకు మించిన భారంగా పరిణమించింది. ప్రస్తుత యాసంగి సీజనులో రాయితీలు లేక అధిక ధరలకు రైతులు విత్తనాలన కొనుగోలు చేయాల్సిన పరిస్థితి తప్పడం లేదు. ప్రధానంగా యాసంగిలో సాగు చేసే కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలకు సంబంధించిన విత్తన సబ్సిడీని అధికారులు పూర్తిగా ఎత్తివేశారు. ఇప్పటికే గత కొన్నేళ్లుగా వివిధ పంటల విత్తనాలకు సబ్సిడీని వ్యవసాయ శాఖ అమలు చేయడం లేదు. గతంలో ఆగ్రోస్ సంస్థ కార్యాలయాల ద్వారా రాయితీపై వేరుశెనగ తదితర విత్తనాలను సబ్సిడీపై రైతులకు సరఫరా చేసేవారు. దీనికి వ్యవసాయ శాఖ 33 శాతం సబ్సిడీని అమలు చేసేది. ఇందువల్ల బహిరంగ మార్కెట్‌లో కిలో విత్తనాలు 95 రూపాయలు ఉంటే సబ్సిడీ పోను రైతులు మిగిలిన 40 రూపాయలను మాత్రమే చెల్లించేవారు. అలాగే సోయాబీన్ విత్తనాలకు సైతం రాయితీని ఎత్తివేయడంతో ఆ పంటను సాగు చేయాలంటే రైతులకు పెను భారంగా తయారైంది. ఇక వచ్చే యాసంగి నుండి మరిన్ని పంటలకు సంబంధించిన విత్తనాల రాయితీని సంబంధిత అధికారులు పూర్తిగా రద్దు చేశారు. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు ఆయా పంటల విత్తనాలను కొనుగోలు చేయాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధ్యాయుల బదలీల షెడ్యూల్ జారీ చేయాలి

## విద్యామంత్రి సబితకు టిఎజెఎసి వినతి

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులకు సంబంధించిన షెడ్యూల్‌ను జారీ చేయాలని టీచర్స్ అసోసియేషన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీఏజేఏసీ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీఏజేఏసీ నేతలు గురువారం విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో టీఏజేఏసీ చైర్మన్ మునగాల మణిపాల్‌రెడ్డి(టిటియు), సెక్రటరీ జనరల్ డి మల్లారెడ్డి(టీయూటీఎఫ్), కో చైర్మన్ సి జగదీష్(ఆర్‌యూపీపీటీఎస్) ఉన్నారు. వారితోపాటు జేఏసీ నాయకులు రఘునందన్‌రెడ్డి, నర్సంహులు, పొలంపెల్లి ఆదర్శన్‌రెడ్డి, రమేష్, తుమ్మ లచ్చిరాం ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్లినట్టు మణిపాల్‌రెడ్డి, జగదీష్ తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు లేవని.. 4 సంవత్సరాలుగా బదలీలు కల్పించకపోవడంతో ఉపాధ్యాయులతోపాటు సబ్జెక్టు టీచర్లు లేక విద్యార్థులు నష్ట పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి వెంటనే పంచాయతీరాజ్, ప్రభుత్వ, కేజీబీవీ మరియు మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు బదలీలతోపాటు పదోన్నతుల ప్రక్రియను చేపట్టి పూర్తి చేయాలని మంత్రిని కోరారు. ప్రమోషన్లను మాన్యువల్‌గానూ, బదలీలను వెబ్ కౌన్సిలింగ్ పద్దతిలో చేపట్టి పారదర్శకంగా పూర్తి చేయాలని జేఏసీ నాయకులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. జీరో సర్వీస్ ప్రాతిపదికన బదలీలను చేపట్టడంతోపాటు.. బదలీలను 100 ఖాళీలను చూపించాలని కోరారు. 317 జీవో ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను భవిష్యత్తులో వారి సొంత జిల్లాకు వచ్చేవిధ:గా ప్రత్యేకమైన జీవోను ఇచ్చి వారికి న్యాయం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే మంజూరు చేయాలని, ఆగిపోయిన 13 జిల్లాల స్పౌజ్ అప్పీళ్లను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. అంతరన జిల్లా బదలీలను చేపట్టి.. పరస్పర బదలీలకు మరోసారి అవకాశం కల్పించాలన్నారు.

ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులు 10వేలకు తగ్గకుండా ఉండేవిధంగా జీవో విడుదల చేస్తూ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ముఖ్యమంత్రితో జరిగే సమావేశంలో ఈ సమస్యలపై చర్చించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి చెప్పారని జేఏసీ నేతలు తెలిపారు.

# బంగారు తెలంగాణను బతుకు లేని తెలంగాణగా మార్చారు

- ఓట్ల కోసమే బూటకపు హామీలు
- ప్రజాసంక్షేమం కోసమే పార్టీ పెట్టాం
- వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** బంగారు తెలంగాణను బతుకులేని తెలంగాణగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. గురువారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్, వంకాయగూడెం, కేశవపట్నం, మొలంగూర్ క్రాస్‌రోడ్డులో ప్రజాప్రస్థాన యాత్ర నిర్వహించారు. కేశవపట్నం గ్రామంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్‌కి ఓట్లు వేసినందుకు నరకం చూస్తున్నారని అన్నారు. డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేసిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. వైఎస్సార్ హాయాంలో పేదల కోసం 46 లక్షల పక్కా ఇండ్లు నిర్మించారని పేర్కొన్నారు. ఉద్యోగాలు లేవని ఏ ఒక్కరి చనిపోలేదని, ప్రస్తుత తెలంగాణలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. వైఎస్సార్ హాయంలో ఒక్క రైతు ఆత్మహత్య చేసుకోలేదని, కెసిఆర్ హాయాంలో 8 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలోనే కనబడే కెసిఆర్ మళ్ళీ ఎన్నికలు వస్తేనే కనిపిస్తాడు అని ఎద్దేవా చేశారు. కెజి టూ పిజి ఉచిత, దళితులకు మూడు ఎకరాల భూమి లాంటి హామీలను విస్మరించారని ఆరోపించారు. తెలంగాణలో మద్యం షాపులు ఎక్కువ అయ్యాయని అన్నారు. ఇంట్లో ఇద్దరు వృద్దులు ఉంటే ఒక్కరికే ఇస్తే ఎలా అని ఆమె ప్రశ్నించారు. రైతు బంధు 5 వేలు ఇచ్చి, 40 వేలు ఇచ్చే సబ్సిడి పథకాలు బంద్ పెట్టాడని, 5 వేలు ఇస్తే కోటీశ్వరులు అవుతారా అని ప్రశ్నించారు. రైతుల సంక్షేమం కెసిఆర్‌కి పట్టదని, కౌలు రైతులను రైతులే కాదు అంటున్నారని చెప్పారు. ఎనిమిదేండ్ల టిఆర్ఎస్ పాలనలో ఏ వర్గాన్ని కూడా ఉద్దరించలేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి లక్షల కోట్లు తినేశారని తెలిపారు. రాష్ట్రాన్ని పట్టపగలు పంది కొక్కుళ్ళా తినేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు కళ్ళు మూసుకున్నాయని, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రశ్నించి ఉంటే కెసిఆర్ ఆగడాలు సాగేవి కాదని అన్నారు. ప్రజల పక్షాన నిలచేందుకే పార్టీ పెట్టామన్నారు. రాజన్న రాజ్యం రావాలంటే వైఎస్సార్‌టిపి అధికారంలోకి రావాలని అన్నారు.

# సూపర్ స్టార్ కృష్ణ పేరుతో మెమోరియల్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త :** సూపర్‌స్టార్ కృష్ణ పేరు మీద హైద రాబాద్‌లో మెమోరియల్‌ను ఏర్పాటు చేయాలని కుటుంబసభ్యులు నిర్ణ యించుకున్నారు. కృష్ణ జ్ఞాపకాలను ఎప్పటికీ పదిలంగా ఉండేలా కుటుంబ సభ్యులు అంతా ఈ నిర్ణయానికి వచ్చారు. అయితే దీన్ని హైదరాబాద్‌లో ఎక్కడ ఏర్పాటు చేయాలనే విషయంపై చర్చలు జరుగుతున్నాయి. పద్మా లయా స్టూడియోస్‌లోనా, లేక ఆయన సొంత ఫామ్‌హౌస్‌లోనా, మరెక్కడైనా అనేదానిపై తర్జనభర్జనలు చేస్తున్నారు. అయితే అందరికీ అందుబాటులో ఉండేచోట ప్రధానంగా పద్మాలయా స్టూడియోస్‌లో ఏర్పాటుచేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మెమోరియల్‌లో కృష్ణ కాంస్య విగ్ర హంతోపాటు, ఆయన నటించిన 350 చిత్రాలకు సంబంధించిన వివరాలు, రీల్స్, ముఖ్యమైన ఫొటోలు, మెమోంటోలను ఇందులో ఉంచాలని ప్రాథమి కంగా నిర్ణయించుకున్నారు. వీటితోపాటు, రాజకీయ రంగంలో రాణించిన కృష్ణ జ్ఞాపకాలు, ముఖ్యసంఘటనలు, వాటి తాలూకా చిత్రాలను కూడా ఈ మెమోరియల్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అభిమానుల సందర్శనార్థం దీన్ని అందరికీ అందుబాటులో ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ మెమోరియల్ హాల్‌లో అభిమానులు ఎంతసేపు అయినా ఉండి వాటిని తిలకించే అవకాశం కల్పించాలని కుటుంబసభ్యులు భావిస్తున్నారు. కాగా ఇప్పటివరకూ ఏ సినీ హీరోకు మెమోరియల్‌ను ఏర్పాటు చేయడం జరగలేదు. నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, శోభన్‌బాబు, కృష్ణంరాజు వంటి వారికి విగ్రహాలను ఉంచడం మినహా ప్రత్యేకించి మెమోరియల్ వంటి వాటిని ఏర్పాటు చేయలేదు. టాలీవుడ్ చరిత్రలో కృష్ణ మెమోరియల్ చిరస్థాయిగా నిలిచిపోతుందని సినీవర్గాలు చెబుతున్నాయి.

# రాష్ట్రంలో తాజా కేసులు-39

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 39 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,975పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 7369 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,42,187మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,621మంది కోలుకోగా (99.48శాతం) గురువారం 30 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 243కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 21 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

### రాజీవ్‌గాంధీ హత్య కేసులో దోషుల విడుదలను

# సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో కేంద్రం పిటిషన్

**న్యూఢిల్లీ, నవంబరు 17 :** మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్య కేసులో ఆరుగురు దోషులను విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో గురువారం పిటిషన్ దాఖలు చేసింది. దోషులను విడుదల చేయడంపై తమ వాదన వినిపించేందుకు అవకాశం కల్పించాలని, తీర్పును సమీక్షించాని పిటిషన్‌లో కోరింది. వాదనలు వినకుండా దోషులను విడుదల చేయడం.. సహజ న్యాయ



సూత్రాలకు విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొంది. రాజీవ్ హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఆరుగురు దోషులు..నళిని, మురుగన్, సంథాను, రాబర్ట్ పయాస్, జయకుమార్‌లను విడుదల చేయాలని గత వారమే సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇతర కేసులేవీ వీరిపై విచారణలో లేనిపక్షంలో విడుదల చేయవచ్చునని సూచించింది. దాంతో, వారంతా ఇటీవలే విడుదలైన విషయం తెలిసిందే.

# 24న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు

## జలాశయాల పర్యవేక్షక కమిటీ చివరి సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు జలాశయాల పర్యవేక్షణ కమిటీ(ఆర్ఎంసీ) చివరి సమావేశం ఈనెల 24న జరగనుంది. గతంలో నిర్ణయించిన మేరకు 24న కమిటీ 6వ, చివరి సమావేశం నిర్వహిస్తున్నట్లు బోర్డు తెలిపింది. ఈ మేరకు తెలంగాణ, ఏపీ అధికారులకు సమాచారం ఇచ్చారు. జల విద్యుత్ కేంద్రాల నిర్వహణ, వరద జలాలు, రూల్ కర్వ్స్ మార్గదర్శకాల ఖరారు కోసం ఆర్ఎంసీని కృష్ణా బోర్డు ఏర్పాటు చేసింది. గతంలో కమిటీ సమావేశమై కొన్ని అంశాలపై చర్చించింది. అయితే, గత రెండు సమావేశాలకు రెండు రాష్ట్రాల అధికారులు హాజరు కాలేదు. దీంతో ఇప్పటి వరకు చేసిన కసరత్తు ఆధారంగా రూపొందించిన నివేదిక ఖరారు, దానిపై సంతకాలు చేసేందుకు చివరి సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆర్ఎంసీ తెలిపింది. గతంలో అంగీకరించిన సిఫార్సులను కూడా సమావేశంలో సమీక్షించుకుని మరోసారి ఏకాభిప్రాయానికి రావొచ్చని పేర్కొంది. ఒకవేళ చివరి సమావేశానికి ఏ రాష్ట్రానికి సంబంధించిన సభ్యులు రాకపోయినా, భేటీలో ఏకాభిప్రాయం కుదరకపోయినా లక్ష్యాన్ని చేరుకోవడంలో ఆర్ఎంసీ విఫలమైనట్లు భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# పాకిస్థాన్ ప్రధాన సమస్య ఉగ్రవాదమే

### దేశ ప్రధాని షెహబాజ్‌షరీఫ్


**ఇస్లామాబాద్, నవంబరు 17:** పాకిస్థాన్ ఎదుర్కొంటున్న సమస్యల్లో అన్నింటికంటేప్రధానమైనది ఉగ్రవాదమేనని ఆదేశ ప్రధాన మంత్రి షెహబాజ్‌షరీఫ్ వెల్లడించారు. దేశాన్ని చాలాకాలంగా ఉగ్రవాదం పట్టిపీడిస్తోందనిచెప్పారు. ఖైబర్ ఫక్తూన్‌ఖ్వాలో పోలీస్ వ్యాన్‌పై జరిగిన ఉగ్రదాడిని ప్రధాని ఖండించారు. ఈ దాడిలో చనిపోయిన పోలీసుల



కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. ఉగ్రదాడిని ఖండించడానికి మాటలు రావడంలేదన్నారు. ఉగ్రవాదంపై అత్యంత సాహసంతో పోరాడుతున్నారని పోలీసులు సైనికులను ఆయన కొనియాడారు. ఈమేరకు ప్రధాని షరీఫ్ ట్వీట్‌చేసారు. ఖైబర్ ఫక్త్యాన్‌క్వాలోని లాకీ మార్వాత్‌లో ఓ పోలీస్ వ్యాన్‌పై ఉగ్రవాదులు దాడికి తెగబడ్డారు. మోటారుసైకిల్‌పై వచ్చిన ఇద్దరు ఉగ్రవాదులు పోలీస్ వ్యాన్‌పై విచక్షణారహితంగా కాల్పులుజరిపారు. బుల్లెట్ గాయాలతో వ్యాన్‌లోప్రయాణిస్తున్న ఆరుగురుపోలీసులు ప్రాణాలు కోల్పోయారు. ఖైబర్ ఫక్త్యాన్‌ఖ్వా ముఖ్యమంత్రి మహమూద్‌ఖాన్ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. ఘటనపై విచారణకు ఆదేశించామని చెపుతూ మృతులకుటుంబాలకు ఆయన ప్రగాఢ సంతాపం వెల్లడించారు.

# పోలండ్ శివారులో క్షిపణి కూలి ఇద్దరు మృతి

### అది మాది కాదు.. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పష్టం



**కీవ్, నవంబరు 17:** నాటో సభ్యదేశమైన పోలండ్ సరిహద్దుల్లోని షెవాడో గ్రామంపై క్షిపణి దాడి ఘటనలో తమను నిందించడం సరికాదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. ఆ క్షిపణి తమది కానే కాదని స్పష్టం చేశారు. ఇండోనేషియాలోని బాలి వేదికగా జి20 దేశాల సదస్సు జరుగుతుండగా ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ సమయంలోనే ఉక్రెయిన్ సరిహద్దు దేశమైన పోలండ్ శివారులోని షెవాడో గ్రామంపై ఓ క్షిపణి కూలి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇది రష్యా ప్రయోగించిన క్షిపణే అని తొలుత ప్రచారం జరగడంతో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకు న్నాయి. అయితే అది రష్యా నుంచి వచ్చింది కాదని ఆ తర్వాత ప్రాథమికంగా తేలింది. దీనిపై పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ దుడా మాట్లాడుతూ రష్యా దాడులకు ప్రతిగా ఉక్రెయిన్ ప్రయోగించిన క్షిపణుల్లో ఒకటి దురదృష్టవశాత్తూ తమ భూభాగంలో పడిందని, ఇది కావాలని చేసింది కాదని తెలిపారు. ఈ క్రమంలోనే నాటో చీఫ్ జెన్స్ స్టోలెన్‌బర్గ్ స్పందిస్తూ ఉక్రెయిన్‌పై విమర్శలు చేశారు. కీవ్ ఎయిర్ డిఫెన్స్ క్షిపణుల వల్లే పోలండ్ ఘటన జరిగిందని అన్నారు. అయితే దీనిపై జెలెన్‌స్కీ తాజాగా స్పందించారు. అది మా క్షిపణి కాదని టాప్ కమాండర్లు నాకు స్పష్టం చెప్పారు. ఈ ఘటనకు ఉక్రెయిన్‌ను నిందించడం సరికాదు. అయితే నిజానిజాలను తెలుసుకునేందుకు క్షిపణి పేలిన ప్రాంతంలో దర్యాప్తు జరిపేందుకు ఉక్రెయిన్ అధికారులకు అనుమతినివ్వాలని కోరుతున్నా అని జెలెన్‌స్కీ తెలిపారు. కాగా పోలండ్‌లో పడిన క్షిపణి సోవియట్ కాలం నాటిది.

# సావర్కర్‌ని అవమానిస్తే మహారాష్ట్ర ప్రజలు సహించరు

## ● రాహుల్‌కు మహారాష్ట్ర సీఎం షిండే హెచ్చరిక



**ముంబయి, నవంబరు 17:** హిందుత్వ సిద్ధాంతకర్తగా పేరున్న విడి సావర్కర్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. హిందుత్వ సిద్ధాంతకర్తను అవమానిస్తే మహారాష్ట్ర ప్రజలు సహించరని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే హెచ్చరించారు. గురువారం శివసేన వ్యవస్థాపకుడు బాల్‌ఠాక్రే 10వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సింపోజియంలో షిండే మాట్లాడూ ఈ హెచ్చరిక చేశారు. మహారాష్ట్రకు చెందిన గౌరవనీయమైన యోధుడిని అవమానించేవారి పట్ల మెతక వైఖరితో వ్యవహరించడమేమిటని ఉద్ధవ్‌ఠాక్రేను ఉద్దేశిస్తూ షిండే విమర్శించారు. ఉద్ధవ్ మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో (2019 నవంబర్ నుంచి 2022 జూన్ వరకు) అసెంబ్లీలో జరిగిన ఓ పరిణామాన్ని షిండే ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ సమయంలో ప్రతిపక్ష నేతగా ఉన్న ఫడ్నవీస్..సావర్కర్‌ను గౌరవిస్తూ తీర్మానం చేయాలని ప్రతిపాదించగా, అప్పటి ముఖ్యమంత్రి, స్పీకర్ అందుకు అంగీకరించలేదని షిండే తెలిపారు. సభా నిబంధనలు అందుకు అనుమతించవని అభ్యంతరం తెలిపారని షిండే గుర్తు చేశారు. మహారాష్ట్రలో సాగుతున్న రాహుల్ భారత్ జోడో యాత్రలో ఇటీవల ఉద్ధవ్ కుమారుడు ఆదిత్య ఠాక్రే పాల్గొన్న విషయం గమనార్హం. దివంగత సమరయోధుడిని అవమానించినందుకు రాష్ట్రంలో భారత్ జోడో యాత్రను నిలిపివేయాలని షిండే వర్గానికి చెందిన లోక్‌సభ సభ్యుడు రాహుల్ షెవాలే ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

### బాల్‌ఠాక్రే సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఉద్ధవ్ : దేవేంద్ర ఫడ్నవీస్

చరిత్రను రాహుల్ గాంధీ వక్రీకరిస్తున్నారంటూ బిజెపి సీనియర్ నేత. మహారాష్ట్ర డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ తప్పుపట్టారు. అలాంటి వ్యక్తితో కలిసి కొందరు యాత్రల్లో పాల్గొంటున్నారని శివసేనను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. బాల్‌ఠాక్రే ఆశయాలకు వ్యతిరేకంగా ఉద్ధవ్ పనిచేస్తున్నారని దుయ్యబట్టారు.

### సావర్కర్‌పై రాహుల్ వ్యాఖ్యల్ని సమర్థించను: ఉద్ధవ్

విడి సావర్కర్ అంటే తమకు అపార గౌరవం ఉందని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్‌ఠాక్రే అన్నారు. అలాంటి వ్యక్తిపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలను సమర్థించబోనని తెలిపారు. అదే సమయంలో బిజెపిపైనా విమర్శలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడైన సావర్కర్‌కు కేంద్రం ఎందుకు భారత రత్న ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలను ఉద్ధవ్ ఠాక్రే తప్పుబట్టారు. సావర్కర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలను అంగీకరించబోనని చెప్పారు. సావర్కర్ అంటే తమకు ఎనలేని అభిమానం ఉందని, అది ఎన్నటికీ చెదిరిపోదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బిజెపి విమర్శలనూ తిప్పికొట్టారు. తమను విమర్శించే ముందు, జమ్మూకశ్మీర్‌లో పిడిపితో కలిసి అధికారం ఎలా పంచుకున్నారో సమాధానం చెప్పాలని బిజెపిని డిమాండ్ చేశారు. పిడిపి నేతలు భారత్ మాతాకీ జై అని ఎప్పటికీ నినదించరని, అలాంటివారితో ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేశారని బిజెపిని ఠాక్రే ప్రశ్నించారు. మహారాష్ట్రలో ఈ ఏడాది జూన్ వరకు కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ఉద్ధవ్ ప్రభుత్వాన్ని నడిపిన విషయం తెలిసిందే..

### రాహుల్ ఏమన్నారు?

'భారత్ జోడోయాత్ర' లో భాగంగా మంగళవారం వాసిం జిల్లాలో నిర్వహించిన ఓ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. సావర్కర్‌పై విమర్శలు చేశారు. భారతీయ జనతా పార్టీకీ, ఆరెస్సెస్‌కు ఆయనో చిహ్నమని



పేర్కొన్నారు. అండమాన్ జైల్లో 2-3యేళ్ల పాటు ఉన్న సావర్కర్, క్షమాభిక్ష కోరుతూ బ్రిటిష్ వారికి అర్జీలు పెట్టుకున్నారని అన్నారు. సావర్కర్ గొప్ప ధైర్యసాహసాలు కలిగిన వ్యక్తి అంటూ ఆయనే మరో పేరుతో పుస్తకాలు రాశారని విమర్శించారు. బ్రిటిషర్ల నుంచి పింఛన్ తీసుకుంటూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేశారంటూ రాహుల్ ఆరోపించారు.

సావర్కర్‌పై తాను చేసిన వ్యాఖ్యలపై మహారాష్ట్రలో రాజకీయ దుమారం రేగడంతో రాహుల్ గాంధీ మరోసారి స్పందించారు. తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. సావర్కర్ బ్రిటీష్ ప్రభుత్వం నుంచి క్షమాభిక్ష కోరుతూ పిటిషన్లు పెట్టుకున్నట్లు తెలిపే ఆధారాలను మీడియాకు చూపించారు. మీకు ఎంతో విధేయుడిని అంటూ బ్రిటీష్‌వారిని సావర్కర్ క్షమాభిక్ష కోరిన పత్రాలను రాహుల్ చూపించారు. మహాత్మాగాంధీ, నెహ్రూ, పటేల్ వంటి వారూ పలుమార్లు జైలుకు వెళ్లి, యేళ్ల పాటు శిక్ష అనుభవించినా, వారెప్పుడూ ఈ తరహా లేఖలు రాయలేదన్నారు. సావర్కర్ మాత్రం బ్రిటీష్‌వారికి భయపడి క్షమాభిక్ష కోరారని రాహుల్ విమర్శించారు.

# ఎమ్మెల్యేలకు ఎర కేసులో కరీంనగర్‌కు చెందిన శ్రీనివాస్‌కు సిట్ నోటీసు

### కేరళకు చెందిన తుషార్‌కు సైతం నోటీసులు జారీ చేసినట్లు సమాచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** ఎమ్మెల్యేలకు ఎర కేసులో సిట్ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా పలువురికి నోటీసులు జారీ చేశారు. కరీంనగర్‌కు చెందిన న్యాయవాది, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ బంధువు, అనుచరుడు బూసారపు శ్రీనివాస్‌కు సిట్ అధికారులు గురువారం 41ఏ సీఆర్‌పీసీ నోటీసు ఇచ్చారు. ఈనెల 21న ఉదయం 10-30 గంటలకు బంజారాహిల్స్‌లో ఉన్న కమాండ్ కంట్రోల్ కేంద్రంలోని సిట్ కార్యాలయంలో హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. దర్యాప్తునకు సహకరించాలని, తాను ఉపయోగించే సెల్‌ఫోన్‌ను సైతం తీసుకురావాలని చెప్పారు. దర్యాప్తును ప్రభావితం చేసే చర్యలకు పాల్పడొద్దని, విదేశాలకు వెళ్లొద్దని పోలీసులు పేర్కొన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఏ1గా ఉన్న రామచంద్ర భారతికి తిరుపతి నుంచి హైదరాబాద్‌కు శ్రీనివాస్ విమానం టికెట్ కొనుగోలు చేసినట్లు సిట్ అధికారులు అనుమానిస్తున్నారు. కేరళకు చెందిన తుషార్‌కు సైతం సిట్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఆయన్ను కూడా ఈనెల 21న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలిసింది. ఓ రాజకీయ పార్టీకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న తుషార్ 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీపై పోటీ చేసి ఓడిపోయారు. వయనాడ్ నియోజకవర్గం నుంచి ఎన్డీయే తఫున తుషార్ పోటీ చేశారు. మొయినాబాద్ తుషార్, బిఎల్ సంతోష్ పేరును తరచూ ప్రస్తావించారు. తుషార్‌కు రామచంద్ర భారతికి మధ్యవర్తిగా డాక్టర్ జగ్గుస్వామి వ్యవహరించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. కేరళలోని ఓ ప్రముఖ ఆశ్రమానికి అనుసంధానంగా ఉన్న మెడికల్ కాలేజీలో జగ్గుస్వామి వైద్యుడిగా పనిచేస్తున్నట్టు సిగ్ అధికారులు గుర్తించారు. జగ్గుస్వామి కోసం కొచ్చితో పాటు కొల్లంలోనూ సోదాలు నిర్వహించారు. కానీ, ఆయన ఆచూకీ లభించలేదు. జగ్గుస్వామిని ప్రశ్నిస్తే ఎమ్మెల్యేలకు ఎర కేసులో మరంత సమాచారం వస్తుందని భావిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు మరికొంత మందికి నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. కాగా, ఎమ్మెల్యేలకు ఎర కేసులో పోలీసులు మరో ఇద్దరిని ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ కేసులో ప్రథమ ముద్దాయిగా ఉన్న రామచంద్రభారతికి అత్యంత సన్నిహితులుగా చెబుతున్నారు. నిందితులు ఇచ్చిన ప్రాథమిక సమాచారం, కాల్‌డేటా ఆధారంగా ఫరీదాబాద్‌లో వీరిని అదుపులోకి తీసుకుంది.

# మతప్రబోధకుడికి 8,458 యేళ్ల జైలుశిక్ష!

**ఇస్తాంబుల్, నవంబరు 17:** ముస్లిం మతప్రబోధకుడు అద్నాన్ అక్తర్‌కు టర్కీలోని ఇస్తాంబుల్‌కోర్టు ఏకంగా 8658 సంవత్సరాల జైలుశిక్షను విధించింది. 66 ఏళ్ల అద్నాన్ అక్తర్ టివిషోలలో భారీ మేకప్, పొట్టిదుస్తులుధరించిన



మహిళల మధ్య కూర్చుని చర్చలు కొనసాగించేవాడు. మహిళలపై లైంగిక దాడులు, మైనర్లపై లైంగిక వేధింపులు మోసం మిలిటరీపై గూఢచర్యం తదితర కేసుల్లో ఆయనకు గత ఏడాదే కోర్టు 1075 ఏళ్ల శిక్షను విధించింది. అయితే పైకోర్టు ఈ తీర్పును కొట్టివేసింది. ఇస్లాంబుల్ హైక్రిమినల్‌కోర్టు ఈకేసును పునర్విచారణచేసి ఆయనతోపాటు ఆయన అనుచరులు మరో పదిమందికి 8658 ఏళ్ల కారాగారశిక్షను విదించింది. 2018లో అక్తర్‌ను ఇస్తాంబుల్ భద్రతా అధికారులు అరెస్టుచేసారు.

# రైల్వేస్‌లో ఆధునిక అన్‌మేన్డ్ సిగ్నలింగ్ వ్యవస్థ

**విజయవాడ, నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రైల్వేశాఖ ప్రమాదాలను నివారించే దిశలో పలు చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా త్వరలోనే ఆధునిక అన్‌మేన్డ్ సిగ్నలింగ్ వ్యవస్థను రైల్వేశాఖ ప్రవేశపెట్టబోతుంది. భారతీయ రైల్వే దశాబ్దాలుగా సంప్రదాయ సిగ్నలింగ్ వ్యవస్థనే కొనసాగిస్తోంది. ట్రాక్ సర్క్యూట్లు, యాక్సెల్ కౌంటర్లు ద్వారా రైళ్ల గమనాన్ని తెలుసుకుంటూ రంగుల లైట్ల ద్వారా రైల్వే లోకో పైలట్లకు సిగ్నల్స్ తెలిపే విధానాన్ని అనుసరిస్తోంది. రైళ్లగమనాన్ని తెలుసుకోవడానికి ,నియంత్రించడానికి ఈ విధానం సరైనదేననే అభిప్రాయం రైల్వేస్‌ది. అయితే మన దేశంలోని 68,103 కి.మీ పొడవైన రైల్వే ట్రాక్‌లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకో డానికి ప్రస్తుత వ్యవస్థ సరిపోవడం లేదన్నారు. అందుకే ప్రస్తుత సిగ్నలింగ్ స్థానంలో ఐ-సీబీటీసీ పేరుతో మానవ రహిత సిగ్నలింగ్ వ్యవస్థను రూపొందిస్తోంది.

దీంతో అనేక దశాబ్దాలూ అమలు ఉన్న సంప్రదాయ సిగ్నలింగ్ వ్యవస్థ స్థానంలో ఇండీజినస్ కమ్యూని కేషన్ బేస్ట్ ట్రెయిన్ కంట్రోల్ సిస్టమ్ (ఐ-సీబీటీసీ) విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)తో ఒప్పందం కుదుర్చుకుంది. రైల్వేస్ ఈ నూతన సిగ్నల్ విధానం అమలుతోపాటుగా బోగిల్లో ప్రయాణీకులకు పలు సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తోంది. స్టేషన్స్ అన్నింటిలోని పలు సాంకేతిక మార్పులు తీసుకుని వచ్చింది.

# తిరుప్పావై ప్రవచనాల నిర్వహణకు 25లోపు అంగీకారపత్రాల ఆహ్వానం

**తిరుమల, నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ వైష్ణవ ఆలయాలలో పవిత్రమైన ధనుర్మాసంలో ఈ ఏడాది రానున్న డిసెంబర్ 17నుంచి జనవరి 14వతేదీ వరకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించేం దుకు సమర్థులైన శ్రీవైష్ణవ సిద్ధాంతం తెలిసిన విద్వాంసుల నుంచి అంగీకారపత్రాలను టిటిడి ఆహ్వానిస్తోంది. 2015వ సంవత్సరం నుండి 2022 వరకు తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించిన విద్వాంసులు ఈ సంవత్సరం కూడా నిర్వహించేం దుకు అంగీకారపత్రం తెలపాలని కోరింది. అర్హులైన వారు ఈనెల 25వతేదీ సాయంత్రం 5గంటల లోపు "ప్రత్యేక అధికారి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు, శ్వేత బ్‌వనం, టిటిడి



తిరుపతి-517502" చిరునా మాకు అంగీకారపత్రాలు పంపాల్సి ఉంటుంది. నమూనా అంగీకారపత్రాన్ని "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జి" వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. పూర్తి వివరాలకు టిటిడిధార్మిక ప్రాజెక్టుల కార్యాల యాన్ని 9676120226 నంబర్‌కు కార్యాలయం పనిరోజుల్లో సంప్రదిం చాల్సి ఉంటుంది.

# త్వరలో విద్యార్థినులకు హెల్త్ కిట్స్


**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో చదివే బాలికలకు శానిటరీ హెల్త్ అండ్ హైజెనిక్ కిట్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్కూల్స్, జూనియర్ కాలేజీల్లో చదివే విద్యార్థినులకు ఈ కిట్స్‌ను పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగాన్ని పటిష్టం చేస్తున్న రాష్ట్ర సర్కార్ విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా రాష్ట్రంలో 8వ తరగతి నుంచి 12వ తరగతి చదివే బాలికలకు అడలోసెంట్ హెల్త్ కిట్స్‌ను పంపిణీ చేయనుంది. ఇందులో భాగంగా హెల్త్ కిట్స్ కొనుగోలు కోసం రూ. 69.52 కోట్లకు సంబంధించిన పరిపాలన అనుమతులను వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ గురువారం జారీ చేశారు. రాష్ట్రంలోని సుమారు 11 లక్షల మంది విద్యార్థినులు హెల్త్ కిట్స్ ద్వారా లబ్ధి పొందనున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 6 నెలల కోసం 11 లక్షల కిట్లను కొనుగోలు చేయనుంది. ఈకిట్‌లో 6 శానిటరీ న్యాప్‌కిన్ ప్యాక్స్, వాటర్ బాటిల్, ఒక బ్యాగ్ ఉంటుంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను మొత్తం 22 లక్షల కిట్లను కొనుగోలు చేయనున్నారు. రాష్ట్రంలోని విద్యార్థినలకు హెల్త్ కిట్స్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించిన నేపథ్యంలో అందుకు సంబంధించిన నిధులను మంజూరు చేసింది. జాతీయ కుటుంబ సర్వే-5 ప్రకారం 15-24 ఏళ్ల మధ్య వయస్సున్న యువతుల్లో సుమారు 32 శాతం మంది న్యాప్‌కిన్ లాగా క్లాత్ వినియోగిస్తున్నారని.. దీంతో గర్భాశయ, మూత్రకోశ సంబంధిత ఇన్ఫెక్షన్లు వస్తున్నాయని తేలింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం హెల్త్ అండ్ హైజెనిక్ కిట్ల పంపిణీ చేయాలని నిర్ణయించింది. 14 నుంచి 19 సంవత్సరాల వయస్సున కౌమార బాలికలు రుతుక్రమం సమయంలో శుభ్రత పాటించేందుకు ఇవి ఉపయోగపడనున్నాయి. వీటి వాడకం మూలంగా వారు ఆరోగ్యవంతంగా ఉండే అవకాశం ఉంది. హెల్త్‌కిట్స్ పంపిణీ ద్వారా విద్యార్థినుల హాజరు శాతం పెరిగే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

> ప్రభుత్వ స్కూల్స్, కాలేజీల్లో చదివే బాలికలకు పంపిణీ
> 8 నుంచి 12వ తరగతి వారికి ఇవ్వనున్న సర్కార్
> కిట్స్ కొనుగోలు కోసం రూ. 69.52 కోట్లు ఖర్చు

# జనాన్ని మోసగిస్తున్న నకిలీనోట్ల ముఠాలు

### కర్ణాటక, ఏపి, తెలంగాణ సరిహద్దుల్లో నకిలీనోట్ల చలామణి
### రెండు రాష్ట్రాల పోలీసులకు చిక్కిన ముఠా సభ్యులు
### కీలక వ్యక్తుల కోసం గాలింపు

**బళ్లారి, నవంబరు 17:** కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో నకిలీ నోట్ల చలామణీ చేసే ముఠాలు పని చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. బళ్లారి, సిరిగుప్ప, కంప్లి కొట్టాల ప్రాంతాల్లో ఓ ముఠా నకిలీ నోట్ల చలామణీ కోసం ఏజెంట్లను నియమించుకొని జనాన్ని మోసం చేస్తున్నట్లు పోలీసుల రికార్డుల్లో ఉంది. మూడు రోజుల క్రితం నకిలీ నోట్ల ముఠాను అనంతపురం పోలీసులు అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసుల విచారణలో పలువురు రాజకీయ నేతలకు కూడా ఈ ముఠాతో సంబంధాలున్నట్లు తేలిందని అంటున్నారు. ఎక్కువగా రూ.500 నకిలీ నోట్లను ఈ ముఠా చలామణీ చేస్తున్నట్లు చెబుతు న్నారు.




అనంతపురం స్పెషల్ బ్రాంచ్ పోలీ సులు సోమవారం రాత్రి నకిలీ నోట్ల ముఠాలో కీలకంగా వ్యవహరిస్తున్న డి హీరేలాల్ మండల కేంద్రానికి చెందిన వసంత అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. మంజు అనే మరో వ్యక్తిని కూడా విచారిస్తున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరిని విచారిం చగా..ఈ ముఠాతో సంబంధాలున్న మరికొందరి పేర్లను పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది. వారిలో నకిలీ నోట్ల చలామణీలో కీలకంగా ఉన్న సెల్వరాజ్‌తోపాటు సిరిగుప్ప, కంప్లి కొట్టాలకు చెందిన మరో నలుగురి పేర్లు బయటపడినట్లు సమాచారం. సెల్వరాజ్ కోసం స్పెషల్ బ్రాంచ్ పోలీసులు గాలిస్తున్నారు.

కర్ణాటకలోని బళ్లారి జిల్లా, ఏపిలోని అనంతపురం, కర్నూల్ జిల్లాలు తెలంగాణలోని కొన్ని జిల్లాలకు సరిహద్దున ఉంటాయి. దాంతో, ఈ ముఠాలు తెలంగాణ లోనూ నకిలీ నోట్లను చలామణీ చేస్తోందని భావిస్తున్నారు. ఒక అసలు నోటుకు రెండు నుంచి నాలుగు వరకు నకిలీ నోట్లు ఆశ చూపుతూ ఈ ముఠా తమ కార్యకలాపాలను నిర్వహిస్తోంది. అందుకోసం స్థానికంగా ఏజెంట్లను నియమించుకుంటోంది. రైతులు పండించిన ధాన్యం, ఇతరత్రా పంటలు మార్కెట్‌కు తరలించే సమయం కావడంతో ఈ ముఠా తమ కార్యకలాపాలను విస్తరించినట్లు తెలుస్తోంది. కర్ణాటకలోని బళ్లారి, విజయనగర, దావణగెర, చిత్రదుర్గ జిల్లాల్లోనూ నకిలీ నోట్ల తయారీ, సరఫరా ముఠాలపై కేసులు నమోదయ్యాయి.

# తిరుమలలో భారీగా రద్దీ

**తిరుమల, నవంబరు 17 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం సమీపిస్తుండటంతో కలియుగవైకుంఠం తిరుమలలో గురువారం ఉదయానికే భక్తులు భారీగా తరలివచ్చారు. గత రెండురోజులుగా సాధా రణంగా ఉన్న భక్తులు గురువారం ఉదయానికి అనూహ్యంగా పెరిగారు. మధ్యాహ్నానికి కొండపై వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్- 2లో 26 కంపార్టు మెంట్లు నిండిపోయాయి. పెరిగిన భక్తుల రద్దీతో స్వామివారి సాధారణ సర్వదర్శనానికి



30గంటలు సమయం పడుతోంది. సమయ నిర్దేశిత సర్వ దర్శనం టోకెన్లు, 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ ఆన్‌లైన్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సుమారు ఆరు గంటల సమయం పడుతోంది. సాయంత్రానికి సర్వ దర్శనంలో 52వేలమంది భక్తులు మహాలఘులో ఇష్టదైవాన్ని దర్శనం చేసుకున్నారు. ఆలయం లోప లకు వెళ్లే భక్తుల సంఖ్యకు తగ్గట్లు స్వామివారి దర్శనానంతరం అంతేసంఖ్యలో భక్తులు వెలుపలకు చేరుకుంటున్నారు. ఈ రద్దీ ఆదివారం వరకు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని సమాచారం.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నం. 15/2022-23 తేదీ: 16.11.2022
1. ఖమ్మం (R&B) డివిజన్ అధికార పరిధి క్రింద 5నం॥ ER/OR పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. 2. టెండరుదారులు, టెండర్ షెడ్యూల్‌ను 'ఇ' మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ: 25.11.2022న మ.3.00గం. వరకు లేదా ముందుగా. తదుపరి వివరాలు 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వద్ద చూడవచ్చును. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేరు, చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) డివిజన్: ఖమ్మం. ఫోన్ నెం. 9440818085.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) డివిజన్:: ఖమ్మం.
DIPR.No.2310-DP/CL/Advt/1/2022-23 తేదీ: 17.11.2022



# సూపర్‌స్టార్ మెమోరియల్ ఏర్పాటుకు సన్నాహాలు!

సూపర్‌స్టార్ 'పద్మభూషణ్' కృష్ణ మృతి యావత్ చిత్రసీమతోపాటు కోట్లాది మంది అభిమానులను ఒక్కసారిగా విషాదంలో ముంచేసింది. ఆ మహానటుడి సినీ జీవితంలోని పలు జ్ఞాపకాలను ఇకపై ప్రేక్షకాభిమానుల ముందుకు తీసుకొచ్చేలా ఆయన కుటుంబం ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. త్వరలో కృష్ణ మెమోరియల్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు సంసిద్ధమవుతున్నారు.. ఈ మెమోరియల్‌లో సూపర్‌స్టారన కృష్ణ విగ్రహంతోపాటు ఆయన సినీ జీవితానికి, సినిమాలకు సంబంధించిన ఫొటోలు, షీల్డులను అందరి ప్రేక్షకుల సందర్శనార్థం ఏర్పాటు చేయనున్నారని తెలిసింది.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



గురువారం హైదరాబాద్‌లో సూపర్‌స్టార్ కృష్ణ సంస్మరణ కార్యక్రమంలో ఆయన కుమారుడు స్టార్ హీరో మహేష్‌బాబు, నమ్రత, ఆదిశేషగిరిరావు ఘట్టమనేని కుటుంబ సభ్యులు

# మా హీరోయిన్ ఒప్పుకుంటే 'యశోద' సీక్వెల్స్

## సక్సెస్‌మీట్‌లో దర్శక, నిర్మాతలు హరి, హరీష్, శివలెంక కృష్ణప్రసాద్

సమంత టైటిల్ పాత్రలో నటించిన సినిమా యశోద.. శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు. హరి, హరీష్ దర్శకత్వం వహించారు.. శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదలైంది.. అన్ని భాషల్లో అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి సినిమాకు మంచి స్పందన వచ్చింది.




ఫస్ట్‌డే అరున్నర కోట్ల గ్రాస్ వసూలు చేసింది.. మూడు రోజుల్లో 20 కోట్లకు పైగా కలెక్ట్‌చేసింది.. అమెరికాలో హాఫ్ మిలియన్ మార్క్ చేరుకుంది.. ఈసందర్భంగా హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ నిర్వహించారు. నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, సమంతగారి వన్ విమెన్‌షో యశోద అన్నారు. ఈ కథను ఆమెకు వెళ్లి చెప్పగానే వెంటనే ఒకే చేశారన్నారు. కథ మీద నమ్మకంతో అన్ని భాషల్లో చేస్తే బావుంటుందని అనుకున్నామని, సమంత గారు అద్భుతం .. ఆవిడ మాకు ఎనర్జీ ఇచ్చారన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో మబ్బులు ఉంటాయని, ఇపుడు ఆవిడ ఎదుర్కొంటున్నదీ అంతే అన్నారు.. ఆవిడ మళ్లీ సూపర్ ఎనర్జీతో వస్తారన్నారు. యశోద 2 గురించి చాలా మంది అడుగుతున్నారని అన్నారు ప్రపంచంలో ఎప్పటికపుడు కొత్తగా క్రైమ్స్ పుట్టుకొస్తు న్నాయని, వాటికి పరిష్కారాలూ ఉంటా యన్నారు.. యశోద సీక్వెల్ ప్రయత్నం హరి, హరీష్ నుంచి రావాలన్నారు. యశోదకు ట్రెమండస్ స్పందన వసోతనందని, ఫస్ట్‌డే స్లోగా స్టార్ అయ్యిం దన్నారు. ఇవాళ సాయంత్రానికి మౌత్ టాక్‌తో హౌస్ ఫుల్స్ తెచ్చుకుందన్నారు. శని,ఆదివారాలు అయితే ప్రభంజ నమే అన్నారు. ఒక హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాకు ఈ రేంజ్ లో స్పందన యుఎస్‌లో ఈ రేంజ్ కలెక్షన్లను ఎవరూ ఎక్స్ పెక్ట్ చేయలేదన్నారు. మంచి సినిమా తీస్తే విజయం అందిస్తామని కాన్ఫిడెన్స్ ఇచ్చిన ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. సినిమాకు పనిచేసి ప్రతి ఒక్కరూ అద్భుతంగా చేశారన్నారు. పాటలు లేకుం డా సినిమా ఏంటని మణిశర్మ అడిగితే, రీ రికార్డింగ్ అద్భుతంగా చేస్తావ్.. అదరగొడతావ్ అని చెప్పానని అన్నారు. అద్భుతంగా మణి శర్మ చేశారన్నారు. ఒక ప్రమోషనల్ సాంగ్ చేశామని, త్వరలో విడుదల చేస్తామన్నారు.. యశోదనకు ఫీమేల్ ఓరియెంటెడ్ సినిమా అనుకోలేదని, కొత్త పాయింట్‌న ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతో చేశామన్నారు. మా నమ్మకాన్ని ప్రేక్షకులు నిజం చేశారన్నారు. ఈసినిమా విషయంలో నాకు మా సహ నిర్మాత చింతా గోపాలకృష్ణరెడ్డి గారు ఎంతో సపోర్ట్‌చేశారన్నారు.. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లు రాజా సెంథిల్, రవికుమార్ సహకారం మరువలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ ఈసినిమాను ప్రేమించి పనిచేశారన్నారు. కార్యక్రమంలో వరలక్ష్మీశరత్‌కుమార్, దర్శకులు హరి, హరీష్, కల్పికా గణేష్, రచయితలు పులగం చిన్నారా యణ, డాక్టర్ చల్లా భాగ్యలక్ష్మి, క్రియేటివ్ డైరెక్టర్ హేమాంబర్ జాస్తి, ఆర్టిస్టులు దివ్య శ్రీపాద, ప్రియాంక శర్మ, మధురిమ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజా సెంథిల్, ఎడిటర్ మార్తాండ్. కె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హీరో కార్తీ..'జపాన్' ఫస్ట్‌లుక్

కార్తీ హీరోగా డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాణంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం జపాన్.. రాజు మురుగన్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని ఎస్‌ఆర్ ప్రకాష్ బాబు, ఎస్‌ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.. కార్తికి ఇది 25వ సినిమా.. తాజాగా జపాన్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. టైటిల్‌కు తగ్గట్టే ఫస్ట్‌లుక్ చాలా క్రేజీగా ఉంది. ఫస్ట్‌లుక్‌లో కార్తీ చేతిలో బాటిల్ పట్టుకుని, రెండ జంప్‌సూట్‌లో సోఫాలో నిద్రపోతు న్నట్టు కన్పించారు. కార్తీ ఎదురుగా మందు గ్లాసుతో సేదతీరుతున్న ఓ అమ్మాయిని కూడ గమనించవచ్చు.. ఇక సోఫా వెనుక పెద్ద గోల్డెన్ ఫ్రేములో మరొక డిఫరెంట్ గెటప్‌లో కార్తీ కన్పించారు. బంగారు చొక్కా, మెడలో గొలుసులను ధరించి ఒక చేతిలో బంగారు తుపాకీని మరో చేతిలో గోల్డెన్ గ్లోబ్‌ను పట్టుకున్నట్టుగా కన్పించటం క్యూరియాసిటీని పెంచింది.. ఈ చిత్రంలో తొలిసారిగా కార్తీ సరసన అను ఇమ్మాన్యుయేల్ జోడీ కడుతోంది.. అర్జున్ చిత్రం లో మంగళం శ్రీను పాత్రలో ఆకట్టుకున్న సునీల్ ఈచిత్రం లో ఓ కీలక పాత్రలో నటిస్తు న్నారు.జివి ప్రకాస్ కుమార్ సంగీతం అందిస్తున్నారు..



# ధనుష్ 'సార్' రిలీజ్ డేట్



ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ నేతృత్వంలో పలు చిత్రాల నిర్మాణంతో దూసుకుపోతున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక అడుగు ముందుకేసి రెండుసార్లు జాతీయ అవార్డు గెలుచుకున్న స్టార్ యాక్టర్ ధనుష్‌తో జతకడుతూ సార్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీమతి సాయి సౌజన్య తో కలిసి నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర నిర్మాణ సంస్థ సార్‌కు సమర్పకులుగా వ్యవరిస్తుంది. సార్ ధనుష్‌తో సంయుక్త మీనన్ జోడీగా నటిస్తోంది.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో నిర్మిస్తున్న ఈచిత్రానికి సార్ (తెలుగు), వాతి (తమిళ) చిత్ర నిర్మాణం ముగింపు దశలో ఉంది.. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరి 17న విడుదల చేస్తున్నట్టు చిత్ర నిర్మాతలు గురువారం అధికారికంగా ప్రకటించారు. దీనికి సంబంధించి ఓ ప్రచార చిత్రాన్ని కూడ విడుదల చేశారు. ఇందులో హీరో ధనుష్ కళాశాల మెట్లమీద ఎంతో స్టైలిష్‌గా కూర్చొని ఉన్న వైనం అభిమానులను అలరిస్తోంది.. అలాగే ఇటీవల విడుదల చేసిన మాస్టారు మాస్టారు ..గీతం చాట్ బస్టర్స్‌లో అగ్రగామిగా నిలవటంతో పాటు చిత్రానికి సంబంధించిన ప్రచార చ్త్రిరాలు సార్‌పై ప్రపంచ సినిమా వీక్షకుల్లో అమితాసక్తి కల్గించాయి.. విద్యావ్యవస్థ తీరుతెన్నుల మీద సాగే ఈచిత్రంలో స్పృశించే అంశాలు, సన్నివేశాలు ఆసక్తికరంగా ఉండటమే కాదు.. ఆలోచింపజేస్తాయి.. తెలుగు,తమిళ భాసల్లో సార్ చిత్రం 2023 ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని నిర్మాతలు తెలిపారు.

# విశ్వక్‌సేన్ మూవీ 'దాస్ కా ధమ్కీ'

యంగ్ హీరో విశ్వక్‌సేన్ టైటిల్ రోల్ పోషిస్తున్న పాన్‌ఇండియా మూవీ 'దాస్ కా ధమ్కీ'. ఆయనే దర్శకత్వం వహిస్తున్నారు.. వన్మయే క్రియేషన్స్,విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు .ఈచిత్రంలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ మాటలు అందిస్తున్నారు. దాస్ కా ధమ్కీ ఫస్ట్‌లుక్ ను తాజాగా విడుదల చేశారు. ఫస్ట్‌లుక్ విశ్వక్ సేన్ చెవిపోగులు, గడియారం ధరించి స్టైలిష్‌లుక్‌లో కన్పించారు.. తన కనుబొమ్మలను పైకెత్తి ఎవరికో ధంకీ ఇస్తున్నట్టుగా చూడటం ఆసక్తికరంగా ఉంది.. క్యూరియాసిటీని పెంచిన ఫస్ట్‌లుక్ పోస్టర్ ఈచిత్రంలో విశ్వక్‌సేన్ మాస్, యాక్షన్ ప్యాక్డ్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారనే భావన కల్గిస్తోంది.. ఈచిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇవ్వనుందని మేకర్స్ తెలిపారు. హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు భారీ యాక్షన్ ఉంటుంది. ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ యాక్షన్ చాలా కొత్తరకమైన థ్రిల్స్‌ను అందించనున్నారు. ప్రస్తుతం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. ఈ వారం చివరికల్లా ప్రొడక్షన్ ఫార్మాలిటీస్ మొత్తం పూర్తవుతాయని తెలిపారు. రావు రమేష్, హైపర్ ఆది ,రోహిణి, పృధ్వీరాజ్ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.






# యంగ్ డైరెక్టర్స్‌ను ఆకట్టుకున్న 'మసూద'

విభిన్నకథలను ఎంచుకునే నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై తన మూడవ చిత్రంగా మసూద అనే హారర్ డ్రామాను నిర్మించారు.. ఈచిత్రంతో సాయికిరణ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రంలో సంగీత తిరువీర్, కావ్య కళ్యాణ్‌రామ్, బాంధవి శ్రీధర్, శుభలేఖ సుధాకర్, సత్యప్రకాష్, సత్యం రాజేష్ తదితరులు నటిస్తున్నారు.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా



గ్రాండ్‌గా విడుదల అవుతుంది.. ఈచిత్రం ప్రీమియర్‌ను యూనిట్‌తోపాటు యువ దర్శకులు చూశారు. యూనిట్ మీడియాతో మాట్లాడింది. యువ దర్శకులు మాట్లాడుతూ, హారర్ అంటే హారర్ కామెడీనే అనుకునే ఈ రోజుల్లో చాలా కాలం తర్వాత ఒక ట్రూ హారర్ డ్రామాగా వచ్చిన మసూద సినిమా చూసి థ్రిల్ ఫీలయ్యామని అన్నారు.ఇలాంటి హై టెక్నికల్‌గా రూపొందించిన ఈచిత్రాన్ని థియేటర్‌లో చూస్తేనే వారికి కలిగిన అనుభూతి ప్రేక్షకులకు కూడ కలుగుతుందన్నారు.. ఈ జానర్‌లో ఇంకొన్ని కథలు రావటానికి మసూద ఓ స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.. యువ దర్శకుల బృందంలో స్వరూప్ ఆర్‌ఎస్‌జే, వెంకటేష్‌మహా, వివేక్ ఆత్రేయ, వినోద్ అంతోజు, సందీప్ రాజ్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత రాహుల్ యాదవ్, సాయికిరణ్, తిరువీర్ , కావ్యా కళ్యాణ్‌రామ్, భాందవి శ్రీధర్, ప్రశాంత్ ఆర్ విహారి, క్రాంతి పాల్గొన్నారు.

# 'అలిపిరికి అల్లంత దూరంలో'

కాస్కేడ్ పిక్చర్స్ పతాకంపై నూతన నటుడు రావణ్ చిట్టూర ఉహీరోగా రమేష్ డబ్బుగొట్టు , రెడ్డి రాజేంద్ర.పి. నిర్మిస్తున్న చిత్రం 'అలిపిరికి అల్లంత దూరంలో'.. స్టార్ డైరెక్టర్ నందిని రెడ్డి వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసిన ఆనంద్.జె. ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నూతన నటీనటులతో నిర్మిస్తున్న ఈచిత్రంలో శ్రీనికిత, అలంకృత షా, బొమ్మకంటి రవీందర్,



అమృత వర్షిణి సోమిశెట్టి లహరి గుడివాడ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. యూనిక్ రాబరీ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది .. ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అలాగే మా తిరుపతి పాట సెన్సేషనల్ చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ప్రమోషనల్ మెటరీయిల్ మంచి బజ్‌ను క్రియేట్ చేసింది.. ఈచిత్రం ఈనెల 18న విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ఇదే వేదికపై తొలుత సూపర్‌స్టార్ కృష్ణ మృతికి సంతాపం తెలుపుతూ యూనిట్ నివాళుల్పించింది. అనంతరం రావణ్ చిట్టూరు మాట్లాడుతూ, ఈచిత్రం నా మొదటిచిత్రమన్నారు. ఇంత మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావటం ఆనందంగా ఉందన్నారు. తీయెచ్చని ఈసినిమా చూసిన తర్వాత తెలుస్తుందన్నారు. నవంబర్ 18న థియేటర్లలో విడుదల కానుందని అన్నారు. తప్పకుండా ఈచిత్రం అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు.

# అలాంటి వారి కోసమే 'గాలోడు'



'సుడిగాలి' సుధీర్ హీరోగా నటిస్తున్న మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'గాలోడు'.. గెహ్నా సిప్పి హీరోయిన్‌గా నటిస్తోంది. రాజశేఖరరెడ్డి పులిచర్ల దర్శకత్వం వహించారు. ప్రకృతి సమర్పణలో సంస్కృతి ఫిలింస్ నిర్మిస్తోంది.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్న సందర్భంగా హీరో సుధీర్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. గాలోడు కథ నాకు చాలా నచ్చింది.. నా పాత్ర డిజైన్ చేసిన తీరు కూడ బాగుంటుంది.. అందుకే సినిమాను ఒప్పుకున్నాను. ఊర్లో పనీపాట లేకుండా తిరిగే వ్యక్తి సమ స్యల్లో పడి సిటీకి రావటం,, మళ్లీ సిటీలో ఇంకో సమస్యలో చిక్కుకోవటం . ఈమధ్యలో ప్రేమ కథ ఉంటుంది.. చిన్నచినన ట్విస్టులతో మంచి మాస్ కమర్షి యల్ అంశాలతో ఈసినిమా నడుస్తుంది.. గాలోడు కొత్త కథ అని చెప్పను కానీ, మంచి మాస్ కమర్షియల్ అంశాలన్నీ ఉంటాయి.నిర్మాతలు డిస్ట్రిబ్యూటర్లు బాగుంటే చాలు .ఈసినిమాను ఎంతలో తీశారు.. ఎంత పెట్టారు.. విషయాలు నాకు తెలీదు.. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్లకు లాభాలు వస్తే చాలు.. హీరోగా మాస్ జానర్ అంటే ఇష్టం. ముందుగా ఈకథను రష్మీగౌతమ్‌గారికే చెప్పారు. ఆమె డేట్స్ కుదరలేదు.. మేం ఇద్దరం కలిసి చేయాలని అనుకుం టున్నాం.. మంచి కథ దొరికితే కచ్చితంగా చేస్తాం. ఎపుడేం జరుగుతుందో చెప్పలేం.. ఉన్నన్నీ రోజులు నవ్వుతూ నవ్విస్తూ ఉండాలని అనుకుంటాను.. ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ అంటే నాకు అంతగా ఇష్టం ఉండదు.. రష్మీగారికి నాకు ఎందుకు అలా కుదిరిందంటే.. మేం ఇద్దరం పట్టుకోం. ముట్టు కోం.. కళ్లతోనే మా భావాలు చెప్పేందుకు ప్రయత్నిస్తుంటాం.. ఆన్ స్క్రీన్‌మీద రొమాన్స్ మాత్రం వద్దని చెబుతాను.. కానీ డైరెక్టర్‌కు నేను చెప్పే పొజిషన్‌లో లేను.. ఆ స్థాయికి వచ్చినపుడు మా త్రం కచ్చితంగా అలాంటివి వద్దని చెబుతా.మాస్ ఆడియెన్స్ పక్కామాస్ చిత్రాలను మిస్ అవుతుం టారు.. అలాంటి వారి కోసమే ఈ 'గాలోడు' చిత్రం.. ఈచిత్రం కచ్చితంగా మాస్ ఆడియెన్స్‌ను నిరాశ పర్చదు.

# ఇంట్లోనే మాయిశ్చరైజర్ !

మిగతా కాలాలతో పోలిస్తే శీతకాలం చర్మానికి అదనపు తేమ అవసరం. అలాగని అందరికీ ఒకే రకమైన మాయిశ్చరైజర్ సరిపోదు. చర్మతీరును బట్టి ఎంచుకోవాలి. ఇదో తలనొప్పి



అనుకునేవారు. ఇంట్లోనే ప్రయత్నిస్తే పోలా !

**జిడ్డు చర్మానికి....** వీరికి మాయిశ్చరైజర్ అవసరమే ఉండదు. లేదని రాసినా మొటిమలు వచ్చేస్తాయనేది చాలామంది అభిప్రాయం. ఇది అపోహ అంటున్నారు నిపుణులు. 50 మి.లీ ఆలివ్ నూనెకు 2 చెంచాల పాలు, కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి దూదితో ముఖం, కాళ్లు, చేతులకు రాయండి. ఆలివ్ నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలెక్కువ. చర్మానికి పోషణను అందిస్తుంది. నిమ్మ అతిగా నూనెలను విడుదలవ్వకుండా చూడటమే కాదు యాక్నేకీ విరుగుడుగా పనిచేస్తుంది. పాలలోని లాక్టిక్ ఆసిడ్ చర్మకణాలకు విశ్రాంతినిస్తుంది. ఈ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో పెడితే మూడు రోజులు వాడుకోవచ్చు.

**పొడి చర్మానికి..** మామూలుగానే ఎండకు చర్మం దెబ్బతినడం, త్వరగా వృద్ధాప్య ఛాయలు రావడం వంటివి వీరికి సాధారణం. శీతకాలం ఈ సమస్యను మరింత పెరిగేలా చేస్తుంది. సబ్బుకు బదులుగా మైల్డ్ క్లెన్సర్ ఉపయోగిస్తూ ఈ సహజ మాయిశ్చరైజర్‌నీ ప్రయత్నించండి. అరకప్పు కొబ్బరినూనెకు రెండు క్యాప్సూల్స్ విటమిన్ ఇ నూనె, లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్ కొన్ని చుక్కలు కలిపి, శుభ్రమైన డబ్బాలో పోసి ఉంచకోండి. కొబ్బరి నూనె చల్లగాలులకు దెబ్బతిన్న కణాలను మరమ్మతు చేస్తుంది. చర్మంలో స్థితిస్థాపకతను మెరుగుపరుస్తుంది. విటమిన్ ఇలోని యాంటీ ఆక్సిడెంట్లు సూర్యరశ్మికి చర్మకణాలు దెబ్బతినకుండా కాపాడటమే కాదు.. తేమనీ అందిస్తుంది.

- యాక్నే ఉన్న వారు.. ఆర్గాన్ ఆయిల్ వీరికి ఉత్తమ ఎంపిక. రోజూ రాత్రి దీన్ని ముఖానికి పట్టించి, ఉదయాన్నే గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. ఉదయం స్పూను కలబంద గుజ్జుకు స్పూను గులాబీనీరు,
- చుక్కల టీట్రీ ఆయిల్ కలిపి రాసుకుంటే సరి. దీన్ని గాలిచొరబడని డబ్బాలో నిల్వచేసుకోవాలి. ఇవి యాక్నేనే కాదు. వాటివల్ల వచ్చే ఎరుపుదనం, బ్లాక్‌హెడ్స్‌నీ తగ్గిస్తాయి. ❑

# వేలమంది అభాగ్య మహిళలకు శిక్షణ ..



వితంతువు ఒకరు.. గృహ హింస బాధితురాలు ఇంకొకరు.. పేదరికం, అనారోగ్యంతో మంచాన పడ్డ కుటుంబ సభ్యుల కోసం మరొకరు.. ఉపాధి కోసం ఆగచాట్లు పడుతుంటే ఆదుకున్నారావిడ.. ఇలా వేలమంది అభాగ్య మహిళలకు శిక్షణ ఇచ్చి.. ఆదాయ మార్గాలు చూపి వారి కుటుంబాలను నిలబెడుతున్నారు హైదరాబాద్‌కి చెందిన రుబీనా. ఆ వివరాలను తెలుసుకుందాం..

రుబీనా తండ్రి మిలిటరీ అధికారి. ఆయన ఉద్యోగరీత్యా దేశంలోని పలు ప్రాంతాల్లో పెరిగారామె. పేద మహిళల కోసం ఏదైనా చేయాలని చదువుకునే రోజుల్లోనే నిర్ణయించుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సోషియాలజీలో పిజి చేశాక టూరిజం అండ్ ట్రావెలింగ్, సోషల్ ఆంత్రప్రెన్యూర్ షిప్‌లపై పనిచేశారు. తొమ్మిదేళ్ల సౌదీ అరేబియా రక్షణ మంత్రిత్వ శాఖలో పని చేశారు. అవేవీ సంతృప్తినివ్వలేదు. ఇండియాకు తిరిగి వచ్చేశారు. ఇక్కడే శిక్షణ, ఉపాధి సంస్థని ఏర్పాటు చేశారు. సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొనడం మొదలు పెట్టారు. ముఖ్యంగా మైనార్టీ మహిళల స్థితి గతులపై అధ్యయనం కోసం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఇల్లిల్లూ తిరిగారు. ఆవిడ కుటుంబ సభ్యులతో సహా చాలా మంది వ్యతిరేకించినా మహిళా సాధికారతే లక్ష్యంగా 'సఫా' సంస్థని ప్రారంభించారు. ఆ పేరుకి అర్థం.. స్వచ్ఛత, స్థైర్యం.

**ఇబ్బందులెన్నో దాటి...** కట్టుబాట్లు, సంప్రదాయాలూ, రకరకాల ఆంక్షలూ మొదట మహిళల్ని గడప దాటనివ్వలేదు. కొందరు మగవాళ్లు వచ్చి.. మా ఆడవాళ్లని చెడగొడుతున్నారంటూ గొడవకి దిగేవారు. వారిని ఒప్పించ డానికి నానా కష్టాలూ పడ్డారామె. శిక్షణ కోసం కొన్ని నెలలు ఒక ఇద్దరే వచ్చేవారు. వారిలో ఒకరిగా కలిసి పోవడానికి బోలానగర్‌లోనే కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ కుట్టుపని, ఎంబ్రాయిడరీ, జూట్ బ్యాగులు, స్క్రీన్ ప్రింటింగ్, శానిటరీ ప్యాడ్ల తయారీ వంటి కోర్సుల్లో శిక్షణ ఇచ్చి, ఉపాధికీ తోడ్పడే వారు. ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న వారిని చూసి మిగిలిన వాళ్లూ రావడం మొదలుపెట్టారు. 140 మందికి పైగా అనాథ, ఆసరా కోల్పోయిన చిన్నారులను ఉచితంగా చదివిస్తున్నారు. పేద పిల్లలకు ఉచిత ట్యూషన్లు, కెరియర్ గైడెన్స్, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అందించి ఉపాధి కల్పిస్తున్నారు.

**అందరూ యజమానులే...** కాలానుగుణంగా కొత్త ఆలోచనలూ చేయాలనుకున్నారు రుబీనా. సఫా సెంటర్‌కి వచ్చే కొందరు వంటలు అద్భుతంగా చేస్తారనే తెలిసింది. ఆ సమయంలోనే కేరళలోని



కుటుంబశ్రీ కమ్యూనిటీ కిచెన్ రుబీనాను ఆకట్టుకుంది. అచ్చం అలానే.. ఒంటరి స్త్రీలతో క్లౌడ్ ఏర్పాటు చేయాలనుకున్నారు. మొదట 15 మందిని ఎంచుకుని స్టార్ చెఫ్‌లతో వంటలో మెలకువలతో పాటు కిచెన్ నిర్వహణ, శుభ్రత, ప్యాకింగ్ వంటి విషయాలపై శిక్షణ ఇప్పించారు. వారితో ఏర్పాటు చేసిందే 'లుక్మా కిచెన్'. దీన్ని మొదట బహదూర్ పురాలో ఏర్పాటు చేయగా.. ఇప్పుడు మరో ఆరు చోట్లకు విస్తరించాయి. అలానే మౌలానా ఆజాద్ యూనివర్సిటీలో లుక్మా కెఫెటేరియా కూడా ఏర్పాటైంది. వంట చేయడం, ఆర్డర్లు తీసుకోవడం, డోర్ డెలివరీ చేయడం వరకూ అన్నీ వీళ్లే చేస్తారు. మహిళలు ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించుకునేందుకు 'లుక్మా స్టూడియోని' ఏర్పాటు చేశారు. మొదట్లో రుబీనా సొం త డబ్బులూ, స్నేహితుల సాయంతో సఫా సంస్థను నడిపారు. ఆవిడ చిత్తశుద్ధి, సంస్థ సేవల ఫలితాలను చూసిన తర్వాత టాటా, అపోలో, హెచ్‌ఎస్‌బిసి, అమెజాన్, మహీంద్రా బ్యాంక్ వంటి సంస్థలు అండగా నిలుస్తున్నాయి. వేల మంది జీవితాల్లో వెలుగులు నింపుతోన్న సఫా సంస్థలో 75 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ❑

# చలికాలంలో చర్మం ప్రకాశవంతంగా..

చలికాలం వచ్చిందంటే చాలు.. రకరకాల చర్మసమస్యలను కూడా మోసుకొస్తుంది. ఫలితంగా పొడిబారిన చర్మం నిర్జీవంగా మారిపోయి ముఖమంతా కాంతివిహీనంగా తయారవుతుంది. మరి, ఈ సమస్యల నుంచి బయటపడడానికి ఇంట్లో లభ్యమయ్యే పదార్థాలతో తయారుచేసుకొని ఉపయోగించే కొన్ని ప్యాక్స్ గురించి తెలుసుకుందాం ..



**వేపాకులతో...** వేపాకులు, తులసి ఆకులను గుప్పెడు చొప్పున తీసుకొని బాగా ఎండబెట్టి పొడి



చేసుకోవాలి. ఇలా సిద్ధం చేసుకున్న పొడిలో తేనె, చందనం చెంచా చొప్పున వేసి బాగా మిక్స్ చేయాలి. ఈ ప్యాక్‌ని ముఖం, మెడ, చేతులు.. చర్మం డల్‌గా మారిన ప్రాంతంలో అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. చర్మంపై ఉండే మొటిమలు, వాటి వల్ల ఏర్పడిన మచ్చలు..



వంటి వాటిని తగ్గు ముఖం పట్టేలా చేయడంలో వేప ముందు వరుసలో ఉంటుంది. అలాగే చర్మం తాజాగా, ఆరోగ్యంగా కనిపించేలానూ చేస్తుంది.

**ఆరెంజ్, గ్రీన్‌టీతో....** ఎండబెట్టిన గ్రీన్ టీ ఆకులు కొద్దిగా తీసుకొని పొడి చేసుకోవాలి. అందులో కొద్దిగా యాపిల్ సిడార్ వెనిగర్, ఆరెంజ్ జ్యూస్ వేసి మెత్తని మిశ్రమంలా కలుపుకోవాలి. ఈ పేస్ట్‌ని డల్ స్కిన్ ఉన్న చోట అప్లై చేసి 10 నుంచి 15నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత చల్లని నీళ్లతో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి పోషణ అందించడం ద్వారా తిరిగి ప్రకాశవంతంగా మెరిసేలా చేస్తాయి.



**కలబంద, బాదం నూనె....** చలికాలంలో తలెత్తే రకరకాల చర్మ సమస్యలకు ఒక్క ప్యాక్‌తో చెక్ పెట్టాలనుకునే వారు ఈ ప్యాక్‌ని ప్రయత్నించవచ్చు. కలబంద గుజ్జు ఒక చెంచా తీసుకొని అందులో అరచెంచా బాదం నూనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖం, మెడ, చేతులు.. మొదలైన ప్రాంతాల్లో అప్లై చేసుకొని 15 నుంచి 20 నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత గోరు వెచ్చని నీటితో శుభ్రం చేసు కోవాలి. ఈ ప్యాక్ సంతరించుకుంటుంది. ❑

# కజ్జికాయలు



**కావలసినవి :** నూనె-వేయించడానికి తగినంత, మైదా - 500గ్రా, వెయ్యి-ఆరు టేబుల్ స్పూన్లు , ఫిల్లింగ్ కోసం.. కోవా - 500 గ్రా, ఏలకుల పొడి - అర టీ స్పూన్, బాదం పప్పు- 25 గ్రా, ఎండుకొబ్బరి తురుము-25 గ్రా.

**తయారు చేసే విధానం :**

- మైదాలో నెయ్యి, తగినన్ని నీళ్ల పోసి కలిపి, ముద్దచేయాలి.
- పలచని తడి క్లాత్‌లో చుట్టి ఉంచాలి. కోవాను చిదిమి, కాగుతున్న నూనెలో వేసి, గోధుమ రంగు వచ్చే వరకు వేయించాలి.
- కోవా మిశ్రమంలో పంచదార, ఏలకుల పొడి, వేయించిన బాదం, జీడిపప్పు, కిస్‌మిస్, కొబ్బరి తురుము వేసి, కలిపి, రెండు నిమిషాలు ఉంచాలి. తర్వాత దించి, చల్లారనివ్వాలి. మైదాపిండి చిన్న న్ని ముద్దలు తీసుకొని, పూరీలా, ఒత్తుకొని, అందులో కోవా మిశ్రమం ఉంచి, చివరలు మూసేయాలి. ఇలా గుజియాలన్నీ సిద్ధం చేసుకున్న తర్వాత స్టౌ మీద కడాయి పెట్టి, నూనె కాగిన తర్వాత గుజియాలను వేసి, రెండు వైపులా గోధుమరంగు వచ్చేవరకు వేయించి, తీయాలి. ❑

## చెలి చిట్కా

బియ్యం. పప్పులు నిల్వ చేస్తున్నప్పుడు వాటికి కొద్దిగా ఆవనూనె చేర్చండి. కీటకాల బెడద ఉండదు.



# పిల్లలు ఇబ్బంది పడుతుంటే..

కొంత మంది పిల్లలు రోజూ ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి తీవ్ర ఇబ్బంది పడుతుంటారు. గంటలతరబడి వాష్ రూంలోనే ఉండిపోతుంది. ఆకలి లేదంటారు . కొన్ని రోజులుగా చదువూ, ఆటలపై కూడా శ్రద్ధ తగ్గుతుంది. ఈ జీర్ణ సమస్యకు పరిష్కారంగా నిపుణులు కొని చిట్కాలు చెబుతున్నారు. ఉదయంపూట తీర్చుకునే కాలకృత్యాలు సవ్యంగా సాగితే జీర్ణశక్తి పెంపొందడమేకాదు, నిండైన ఆరోగ్యం సొంతమవుతుంది. రాత్రిపూట ఆరు ఎండు ద్రాక్షలను గ్లాసు నీటిలో నానబెట్టాలి. ఉదయాన్నే వాటిని ఆ నీటితో సహా తాగితే మంచిది. అలానే, రోజూ ఆరేడు గ్లాసుల నీటిని తాగడం పిల్లలకు అలవాటు చేయాలి. దీనివల్ల డీహైడ్రేషన్‌కి గురి కాకుండా ఉంటారు.



**వ్యాయామం..** ఉదయం లేదా సాయంత్రం పిల్లలను కాసేపు ఆరుబయట ఆడుకునేలా చేయాలి. ప్రస్తుతం స్మార్ట్ స్క్రీన్‌లకు అలవాటుపడిన చిన్నారుల శరీరానికి తగిన వ్యాయామం లేక కండరాల్లో కదలిక తగ్గింది. ఆడుకోనివ్వండి లేదా అర గంటసేపు స్కిప్పింగ్, సైక్లింగ్ వంటివి అలవరిస్తే చాలు. వీటితో పలురకాల ఆరోగ్యకరమైన ప్రయోజనాలు చిన్నారులకు అందుతాయి. వారి కిష్టమైన క్రీడలు లేదా డ్యాన్స్ వంటి వాటిలో ప్రోత్సహించినా మంచిదే.

**నెయ్యితో..** ఆరోగ్యకరమైన కొవ్వు పుష్కలంగా ఉండే నెయ్యి ప్రతి రోజు పిల్లలకు రెండు చెంచాలు ఆహారంతో కలిపి అందించాలి. కప్పు గోరువెచ్చని పాలల్లో అరచెంచా నెయ్యి కలిపి ఉదయాన్నే పట్టిస్తే మంచిది. ఇందులోని పోషకాలు పేగుల్లోని వ్యర్థాలను బయటకు పంపించడానికి తోడ్పడతాయి. అలాగే కప్పు గోరువెచ్చని పావుచెంచా శొంఠిపొడి లేదా చెంచా తేనె కలిపి పొద్దున్నే తాగించినా ప్రయోజనం ఉంటుంది. ❑

# పేదా, గొప్పా భేదం లేదు

ప్రపంచంలో పుట్టిన ప్రతిమనిషీ, లోకం తనదేనన్న భ్రమలో జీవిస్తూ ఉంటాడు. కర్మానుసారం సాగే జీవనం లో, ఎవరైనా తమతమ బాధ్యతల కనుగుణంగానే మసలుకుంటూ, జ్ఞాన ధనంతో భగవదారాధనతో, మానసిక ప్రశాంతతను, తనకుతానే అలవరచుకుని, తోటివారికి తోడ్పై జీవంచాలి. అద్దె ఇంటి లాంటి ఈ భూమిని వదలివెళ్లాల్సిన తరుణంలో, పూచిక పుల్ల కూడా కూడా రాదని గ్రహించి, తనకు దొరికిన జన్మనే అపురూపంగా ప్రేమిస్తూ తనకున్న దానిలో దాన ధర్మాల వంటి మంచి పనులు చేయాలి.సంపదంతా తనదేననే తలపుతో, స్వార్థంగా అర్థాన్ని దాచుకుని, లేని లేమిని, నటిస్తూ, కృత్రిమంగా ప్రవర్తించకుండా, పాత నెరిగి ఇతరులకు తోడ్పడాలి. లోభత్వం ప్రలోభాలు, బ్రతుకులో ఉంటే ప్రమాదమే. ఇహంలో చేసిన పుణ్యకార్యాలే తమ వెంటవస్తాయి. అని తెలుసుకున్నవారి నడతలు, ఆదర్శప్రాయం అనిపించుకుంటాయి. పిల్లికి బిచ్చం పెట్టకుండా కాకికి మెతుకు విదల్చని, ప్రబుద్ధుల ధనం ఎందుకూ వొరగాదు. ఈ రకం మనుషుల మనుగడ సమాజానికే చీడపురుగులు కాగలవు. ఉండీ ఖర్మం, లేకా దరిద్రం అన్నట్లు అడుగడుగునా ఆర్జనవైపే చూస్తూ, బీదవారిని దోచుకునే వారు ప్రపంచంలో ఉన్నా లేకపోయినా ఒకటే. మనిషికి, మనిషికి ఒకరికి ఒకరులా ఉండే వంద కరోనాలు కూడా ఓడిపోతాయి. తన జీవితమే శాశ్వతం అనుకునే మూఢులకు, ధనధాన్యం తప్ప మరొకటి గోచరించదు. అందరినీ తన వారుగా భావిస్తే పక్షవాతాలవంటి, పక్ష పాతాలకుతావుండదు. ఆనందంగా, ఉండే సంఘంలో ఆయురారోగ్యాలు అవే వస్తాయి. లేదా చేసుకున్న వారికి చేసుకున్నంత మహదేవా అనేలా ఇతరుల బాధల కన్నీళ్లే మనకూ ప్రాప్తిస్తాయి. పది మందికి మేలు చేసేవారి జన్మధన్యం అయి,దేవుడి కృప దొరుకుతుంది. అహంభావం కలిగి పరులకు పంటికింద రాయిలా ఉండే వారు చివరకు పిండికాక తప్పదు. నాది అనుకునేది ఏదీ నీదికాదని సుఖజీవితం అందరికీ అందుబాటులో ఉంంటేనే, ఆరోగ్యం, ఐశ్వర్యాల ప్రయోజనం ఉంటుందని తెలుసుకుని మసలాలి. ఎన్నాళ్లు ఉన్నారో అని కాదు, ఉన్నంతలో ఎవరికి ఏమి చేసారనేది ముఖ్యం. కష్టాలు కావాలని ఎవరూ కోరుకోరు. తోటివారి అసహాయతకు, ఆపన్నహస్తం అందించే వారి జీవితం పునీతం అవుతుంది. తరతరాలకు ఆస్తులు సముపార్జించి అదే గొప్పగా తలచే వారికి, చివరకు మిగిలేది. శూన్యమే ఎంతడబ్బున్నా వెయ్యేళ్ల ఆయుషు ఎవరికీ ఉండదు. వట్టి శరీరంతోనే ఎలావుడితే అలాగే వెళ్లాలి ఇక్కడ పేదా గొప్పా భేదం ఉండదు. ఎందుకంటే అందరూ ఉండేది అద్దింట్లోనే కదా! అది భవనమే కానక్కర లేదు. పూరి గుడిసైనా అంతే అని అందరికీ తెలుసు ❑

ఆధ్యాత్మికం


# నైపుణ్యం ఉంటే విజయం మీదే

**ఆడపిల్లలు డిజిటల్ మార్కెటింగ్‌లో వినియోగదారులకు నచ్చేలా చేయగలుగుతారో లేదో అనే సందేహం చాలమందిలో ఉంటుంది. కాని ఆడ పిల్లలు ఆలోచించ క్కర్లేదు.. నైపుణ్యాలను పెంచుకుంటే విజయం మీదే అంటున్నారు నిపుణులు..**

ప్రస్తుతం ఈ రంగానికి చాలా ప్రాముఖ్యత ఉంది. అది మరింత పెరుగుతోంది. అందువల్ల డిజిటల్ మార్కెటీర్స్ అధ్యయన, విశ్లేషణ సామర్థ్యాలను పెంచుకుంటూ ఉండాలి. వినియోగదారులతోపాటు వివిధ మాధ్యమాల ప్రేక్షకులు, వారి ఆలోచనా విధానం, అవసరాలను గుర్తించే సామర్థ్యం ఉండాలి. అప్పుడే వారికి కావాల్సింది మీరు ఒదించగలరు. ఆన్‌లైన్ మార్కెటింగ్‌లో మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, ఆ దిశగా నైపుణ్యాల్ని పెంచుకోవాలి. సెర్చ్ ఇంజిన్స్, సామాజిక మాధ్యమాలు, ఈమెయిల్, ఛాలెల్స్, బ్లాగులు వంటివి అనుసరిస్తూ ఉండాలి. ఆంగ్లంలో పట్టు సాధిస్తే, ఎక్కడి వారితోనైనా తేలిగ్గా మాట్లాడొచ్చు.

**సృజనాత్మకత....** ప్రస్తుతం చిన్న చిన్న వ్యాపారులు కూడా డిజిటల్ మార్కెటింగ్ పట్ల ఆసక్తి చూపుతున్నారు. వారి ఉత్పాదనలను లేదా సేవలను మార్కెట్‌కు ఆకర్షణీయంగా పరిచయం చేయాలి. దానికి తగిన ప్రకటనలను సృజనాత్మకంగా రూపొందిస్తే ఈ రంగంలో విజయం మీదే.

**పొందుపరుస్తూ...** ఈ కామర్స్, ఫుడ్ డెలివరీ వంటి వ్యాపారాలు అంతర్జాలం ఆధారంగానే జరుగుతున్నాయి. సామాజిక మాధ్యమాల పుణ్యమా అని ప్రతి ఒక్కరూ ఆయా ఉత్పత్తులపై అవగాహన పెంచుకుంటున్నారు. అందుబాటులో ఉన్న వాటిని పోల్చుకుని ఉత్తమమైనది ఎంచుకుంటున్నారు. దీని వల్ల వారి ఎంపిక సామర్థ్యమూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో మీ ఖాతాదారుల ఉత్పాదనలకు సంబంధించి ఆకర్షణీయ అంశాల్ని ప్రముఖంగా చెప్పడం, అవసరమైన సమాచారమంతా పొందుపరచడం, దాన్ని కాలానుగుణంగా నవీకరించడం మరవకూడదు. గ్రాఫిక్ డిజైనింగ్‌లో నైపుణ్యాన్ని సాధిస్తే మీ ఆలోచనలు, సృజనాత్మకతకు అనుగుణంగా కావాల్సిన డిజైన్స్ మీరే చేసుకోవచ్చు. ❑



ఆట



# సంజూడౌట్.. శ్రేయాస్ ఇన్

## నేడు కివీస్‌తో మొదటి టి20 మ్యాచ్

**వెల్లింగ్టన్:** మూడు టి20ల సిరీస్‌లోభాగంగా తొలి టి20ని న్యూజిలాండ్ జట్టుతోఆడేందుకు సిద్ధం అవుతోంది. టి20 సిరీస్‌కోసం భారత జట్టులో కొందరు బ్యాటర్లు ఆస్ట్రేలియానుంచి న్యూజిలాండ్‌కు చేరుకున్నారు. ఇక సంజూ శాంసన్, శుభమన్‌గిల్, ఇషాన్‌కిషన్‌లతోపాటు మరికొందరు యువప్లేయర్లు భారత్‌నుంచి కివీస్‌చేరారు. ఈ క్రమంలోమూడు టి20ల సిరీస్‌లోభాగంగా తొలి 20 జరుగుతోంది. ప్రపంచకప్ సాధిస్తాడని ఏరికోరి తెచ్చుకున్న రోహిత్‌శర్మయ టీమిండియా కెప్టెన్‌గా టి20 కప్‌లో నిరాశపరిచాడు. ఈసిరీస్‌లో కెప్టెన్గఆ నిరూపించుకునేందుకు హార్ధిక్‌కు ఇది సరైన వేదిక. ఐపిఎల్‌లో గుజరాత్ టైటాన్స్ ఆడుతున్న తొలిసీజన్‌లోనే ఛాంపియన్‌గా నిలిపాడు. ఇక ఐర్లాండ్‌తో జరిగిన టి20 సిరీస్‌లోకూడా కెప్టెన్‌గా రాణించాడు. ఐపిఎల్‌ప్రదర్శనను బట్టి కెప్టెన్‌గా నూరుమార్కులువేయలం, ఐపిఎల్‌లోరాణించి టీమిండియాతరపున ఫెయిల్ అయిన వారిజాబితాకూడా ఎక్కువే ఉంది. అయితే ఈసారి హార్ధిక ఐర్లాండ్ లాంటి చిన్నజట్టుకాకుండా న్యూజిలాండ్‌లాంటి బలమైన జట్టుతో జరిగే టి20 సిరీస్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. సక్సెస్ అయితే 2014 టి20ప్రపంచకప్‌లో భారత్‌ను నడిపించే కెప్టెన్లరేసులో ఉంటాడు. ఇక తొలి టి20లో స్టార్ వికెటర్ సంజూశాంసన్ డౌటే. వికెట్‌కీపర్‌గా రిషబ్ పంత్ బరిలోకి వస్తున్నాడు. ఓపెనర్‌గా ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్‌లు ఉంటారని అంచనా. ఆల్‌రౌండర్‌గా వాషింగ్టన్‌సుందర్, సూర్యకుమార్, హార్ధిక్ పాండ్యా శ్రేయస్ అయ్యర్ చాహల్‌లతోపాటు పేస్‌త్రయం అర్షదీప్‌సింగ్, భువనేశ్వర్‌కుమార్, హార్షల్‌పటేల్‌లు ఉన్నారు. ఈక్రమంలో సంజూశాంసన్‌తోపాటు దీపక్ హుడాకు కూడా చోటు దక్కే ఛాన్స్‌లేదు.



# శ్రీలంక క్రికెటర్ గుణతిలకకు బెయిల్

**సిడ్నీ:** అత్యాచారంకేసులో అరెస్టు అయిన శ్రీలంక క్రికెటర్ దనుష్క గుణతిలకకు భారీ ఊరట లభించింది. షరతులతోకూడిన బెయిల్‌ను సిడ్నీకోర్టు మంజూరుచేసింది. సోషల్‌మీడియాకు దూరంగా ఉండాలని హెచ్చరించింది. టి20 ప్రపంచకప్ కోసం ఆస్ట్రేలియాకు వచ్చిన గుణతిలక డేటింగ్ యాప్ ద్వారా పరిచయం అయిన మహిళపై అత్యా చారంచేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ మహిళ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన సిడ్నీపోలీసులు గుణతిలక హోటల్‌కువచ్చి అరెస్టుచేసారు. గత 11రోజులుగా జైలులోనే ఉండగా బెయిల్ ఇచ్చేందుకు స్థానికకోర్టు నిరాకరించింది. దానితో గుణతిలక ఉన్నతన్యాయస్థానాన్ని కోరాడు. శ్రీలంక క్రికెట్‌బోర్డు కూడాజోక్యంచేసుకోవడంతో 11రోజులతర్వాత షరతులతోకూడిన బెయిల్ లభించింది. కేసు పూర్తయ్యేంతవరకూ దేశం విడిచి వెళ్లరాదని, 1.50 లక్షల ఆస్ట్రేలియన్‌డాలర్లు జరిమానాతోపాటు పాస్‌పోర్టును కూడా స్వాధీనంచేసుకుంది. రెండు రోజులకోసారి పోలీసులకు రిపోర్టుచేయాలని, సోషల్‌మీడియాజోలికి వెళ్లవద్దని ఆదేశించింది. రాత్రి తొమ్మిదినుంచి ఉదయం ఆరుగంటలవరకూ గుణతిలకపై నిఘా ఉంటుందని, తనపై ఫిర్యాదుచేసిన మహిళతో ఎలాంటి కాంటాక్ట్‌పెట్టుకో కూడదని హెచ్చరించి తదుపరి విచారణ జనవరి 12వ తేదీకి వాయిదావేసింది. టి20 ప్రపంచకప్‌నుంచి లీగ్‌దశలోనే వైదొలిగిన శ్రీలంకజట్టు స్వదేశానికి వెళుతున్నతరుణంలో నవంబరు ఆరున దనుష్క గుణతిలకను సిడ్నీపోలీసులు అరెస్టుచేసారు. దీనితో గుణతిలకను అక్కడే వదిలేసిన శ్రీలంకజట్టు స్వదేశానికిరాగా అన్నిఫార్మాట్లనుంచి శ్రీలంక క్రికెట్‌బోర్డు సస్పెండ్‌చేసింది. గతంలోకూడా నార్వేమహిళపై అత్యాచారంచేసినట్లు ఆరోపణలు రావడంతో శ్రీలంకబోర్డు ఆరుమ్యాచ్‌లునిషేధించింది.

## మరడోనా హ్యాండ్ ఆఫ్ గాడ్ బంతికి

# వేలంలో రూ.19.5 కోట్లు!



**బ్యూనస్ ఏరీస్:** అర్జంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం డిగో మరడోనా అనగానే ముందు గుర్తుకొచ్చేది హ్యాండ్‌ఆఫ్ గాడ్ గోల్. ఆనాడు మరడోనా హ్యాండ్‌ఆఫ్ గాడ్‌గోల్ కొట్టిన బంతికి తాజాగా నిర్వహించిన వేలంలో కళ్లుచెదిరే మొత్తానికి అమ్ముడుపోయింది. లండన్‌లో నిర్వహించిన వేలంలో ఆ బంతి అక్షరాల 19.5 కోట్లధరకు అమ్ముడైంది. అయితే ఇంతకాలం ఆ బంతి అప్పటి మ్యాచ్‌కు రిఫరీగా వ్యవహరించిన అలీబిన్‌నాసర్(ట్యునీసియా)వద్దనే ఉంది. తాజాగా వేలానికి పెట్టడంతో భారీ ధరకు అమ్ముడుపోయింది. 1986 సాకర్ వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన క్వార్టర్‌ఫైనల్‌మ్యాచ్‌లో మరడోనా రెండుగోల్స్ చేసాడు. అందులో ఒక గోల్‌ను చేతితో కొట్టడం అధికారులెవరూ గుర్తించలేదు. తర్వాత మరడోనా కొట్టిన ఆగోల్ హ్యాండ్ ఆఫ్‌గాడ్ గోల్‌గా ప్రసిద్ధిచెందింది. ఈగోల్ అప్పట్లో వివాదాస్పదమైనా మరడోనా తన ఆటతో అర్జంటీనాను విశ్వవిజేతగా నిలపడంతో అందరూ ఆ వివాదాన్ని మరిచిపోయారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన వేలంలోకూడా 1986 ఫిఫా వరల్డ్‌కప్‌లో మరడోనా ధరించిన జెర్సీకి భారీ మొత్తం వచ్చింది. ఇంగ్లండ్‌తోమ్యాచ్‌ముగిసాకా మరడోనా తన జెర్సీని ఇంగ్లండ్‌ప్లేయర్ స్టీవ్ హాడ్జ్‌కు అందించాడు. దాచుకున్న హాడ్జ్ ఏప్రిల్‌నెలలో సోతీబై అనే ఆన్‌లైన్‌వేలం సైట్‌లో అమ్మకానికిపెట్టగా ఒక అజ్ఞాతవ్యక్తి 71 లక్షల పౌండ్లకు కొనుగోలుచేసాడు.





# వన్డేలో ఇంగ్లండ్‌కు ఘోరపరాజయం

## 3.1 ఓవర్లు ఉండగానే ఆసీస్‌జట్టు గెలుపు

**అడిలైడ్:** ఆస్ట్రేలియాతో వన్డే మ్యాచ్‌లకు సిద్ధం అయిన టి20 ప్రపంచకప్ విజేత ఇంగ్లండ్‌కు వన్డే తొలిమ్యాచ్‌లో ఓటమి ఎదురయింది. తొలి వన్డేలోనే ఆస్ట్రేలియా జట్టు ఆరువికెట్ల తేడాతో విజయంసాధించింది. ఇంగ్లండ్ బ్యాటర్ డేవిడ్‌మలాన్ క్లాస్ ఇన్నింగ్స్ వృధా అయింది. ఇంగ్లండ్ విదించిన 297 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్‌జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 3.1 ఓవర్లు మిగిలి ఉండగానే సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో 1:0తో ఆధిక్యంలో నిలిచింది. డేవిడ్‌మలాన్‌సెంచరీ వృధా అయింది. మలాన్ ఈ మ్యాచ్‌లో 128 బంతుల్లో 12ఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 134 పరుగులుచేసాడు. 287పరుగుల ఛేదనలో ఆసీస్ ఓవర్లు మిగిలి ఉండగానే ఇంగ్లండ్‌ను చిత్తుచేసింది. కంగారూ బ్యాటర్లు డేవిడ్ వార్నర్ 86 పరుగులచేసాడు.

పదిఫోర్లు ఒకసిక్స్‌కూడా సాధించాడు. స్టీవ్‌స్మిత్ 78 బంతుల్లో తొమ్మిదిఫోర్లు, ఒకసిక్సర్‌తో 80 పరుగులుచేసాడు. దీనికతోడు ట్రావిస్ హెడ్‌కూడా 69 పరుగులుచేసాడు. 57 బంతుల్లో పది ఫోర్లు ఒకసిక్స్ తన ఖాతాలో వేసుకున్నాడు. అలెక్స్ కేరీ కూడా 28 బంతుల్లోమూడుఫోర్లతో 21 పరుగులుచేసాడు. కామరెనూన్‌గ్రీన్ 20 పరుగులుచేసి జట్టు విజయంలో తమ పాత్రను నిలబెట్టుకున్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో డేవిడ్ విల్లీ రెండు వికెట్లు, క్రిస్‌జోర్డా లియామ్ డాసన్ చెరోవికెట్‌తీసారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 287 రుగులుచేసింది. డేవిడ్‌మలాన్ క్లాస్ ఇన్నింగ్స్ సెంచరీ జట్టుకు మంచి స్కోరు అందించింది. చివరిలో డేవిడ్ విల్లీ 34పరుగులుచేసి నాటౌట్‌గానిలిచాడు. ఇద్దరుమినహా జట్టులో ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు. ఆడమ్‌జంపా, ఇంగ్లండ్ కొత్త కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తలో మూడు వికెట్లుతీసారు. మిచెల్‌స్టార్క్, మార్కస్ స్టొయినిస్ చెరోవికెట్ పడగొట్టారు.



# ఉప్పల్‌స్టేడియంలో మరో అంతర్జాతీయ మ్యాచ్?

**న్యూఢిల్లీ:** హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్‌గాంధీ స్టేడియం మరో అంతర్జాతీయ మ్యాచ్‌కు అతిథ్యం ఇస్తోంది. బిసిసిఐ ఈమేరకు చర్చలుకూడాజరిపారు. టి20 ప్రపంచకప్ ముందు హైదరాబాద్‌వేదికగా భారత్‌ఆస్ట్రేలియా మధ్య టి20 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ టికెట్లకోసం భిమానులు ఎగబడి తొక్కిసలాటకూడా జరిగింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి మార్చినెలలో బోర్డర్ గవాస్కర్‌సిరీస్‌కోసం భారత్‌కు ఆసీస్‌జట్టు వస్తోంది. ఈ సిరీస్‌లోభాగంగా నాలుగు టెస్టులు జరుగుతాయి. అందులో ఓమ్యాచ్‌కు ఢిల్లీ వేదికగా నిలవడం ఖాయం. మిగిలిన మ్యాచ్‌లకోసం అహ్మదాబాద్, ధర్మశాల, నాగ్‌పూర్, చెన్నై, హైదరాబాద్ రేసులో ఉన్నాయి. ధర్మశాలలో ఇప్పటివరకూ ఒకే ఒక్క టెస్టుమ్యాచ్ జరిగింది. 2017 మార్చిలో ఆస్ట్రేలియాతో ఒకే మ్యాచ్‌జరిగింది. ఐదేళ్లక్రితం హైదరాబాద్‌లో శ్రీలంకతో టీమిండియా టెస్టుమ్యాచ్ ఆడింది. రొటేషన్‌పద్ధతిలో ఈసారి ఢిల్లీలో ఒకసారి మ్యాచ్ ఖచ్చితంగా ఆడాల్సి ఉంటుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లోభాగంగా ఈసిరీస్ జరుగుతుండగా ఈ టోర్నీ ఫైనల్‌కు భారత్‌చేరాలంటే ఆసీస్‌ను 4:0తో క్లీన్‌స్వీప్‌చేయాల్సి ఉంటుంది. అయితే హెచ్‌సిఎలో ఉన్న వివాదాలతోపాటు టి20 మ్యాచ్ వైఫల్యంతో ఈసారి ఈమ్యాచ్ డౌటేనని చెపుతున్నారు.

# నా సక్సెస్‌కు కారణం భార్య సపోర్ట్



## నంబర్‌వన్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్

**వెల్లింగ్టన్:** క్రికెటర్‌గా తాను సాధించే విజయాలవెనుక తన సతీమణి దేవిషా శెట్టి ప్రోత్సాహమేనని టి20ప్రపంచ నంబర్‌వన్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. తన భార్యే తనను ముందుకు నడిపిస్తోందని సోషల్‌మీడియాలో అన్నాడు. దేవిషాశెట్టి జన్మదినం కావడంతో ఇన్‌స్టావేదికగా తన శుభాకాంక్షలు తెలిపాడు. ప్రస్తుతం కివీస్ పర్యటనలో ఉన్నసూర్య సతీమణి దేవిషాతో అక్కడికివెళ్లాడు. ప్రాక్టీస్ అనంతరం అక్కడి టూరిస్టుప్రాంతాల్లో ఎంజాయ్‌చేస్తున్నాడు. తనభార్యే తన ప్రపంచమని నాసమస్యలన్నింటికీ ఆమే పరిష్కారమని తనను నిరంతరం మోటివేట్‌చేస్తూ ముందుకు నడిపిస్తుందని పోస్టుచేసాడు. ఆటపై ఫోకస్‌పెట్టేలా, పొగరు తలకెక్కకుండా నిరంతరం తనను పర్యవేక్షిస్తున్నదని అందుకే రాణించగలుగుతున్నట్లు సూర్యకుమార్ అన్నాడు. ఆమె నాకు భార్యగా దొరకడం నేనుచేస్తున్న అదృష్టం అని సూర్య తన ఇన్‌స్టాపోస్టులో వెల్లడించాడు.

# ఇక అన్ని ఫోన్లకు ఒకే ఛార్జర్లు

**ముంబై, నవంబరు 17:** భారత్‌లో అప్పట్లో ఎక్కువగా నోకియా ఫోన్లు వాడేవారు. అప్పుడు ఛార్జర్లు ఒక రకంగా ఉండేవి. ఆ తర్వాత నోకియా ఛార్జర్‌ను మార్చింది. శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ ఎంట్రీతో ఛార్జర్ మళ్లీ మారింది. ఇక ఆపిల్ ఫోన్ ఛార్జరు కూడా డిఫరెంట్‌గా ఉంటుంది. తాజాగా ఇప్పుడు సీపోర్ట్ చార్జర్లు వస్తున్నాయి. దీంతో మనం అనుకోకుండా ఎక్కడికైనా వెళ్తే అక్కడ మన ఫోన్ సరిపోయే ఛార్జర్ దొరకడం లేదు. దీంతో అడప్టర్ కొనాల్సి వచ్చేది. అయితే ప్రతి కంపెనీ ఛార్జర్ ఒకేవిధంగా ఉంటే ఎలాగుటుంది అని ఇప్పుడు అదే దిశగా మొబైల్ పరిశ్రమ పయణిస్తుంది. యూనిఫాం ఛార్జింగ్ పోర్ట్‌ని తయారుచేయడానికి స్మార్ట్‌ఫోన్ కంపెనీలు, పరిశ్రమ సంస్థలు సన్నాహాలు చేసినట్లు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాక తెలియచేసింది. స్మార్ట్‌ఫోన్ కంపెనీలు, పరిశ్రమల శాఖతో మంత్రిత్వ శాఖ సమావేశంలో దీనికి సంబంధించి నిర్ణయం తీసుకుంది. ఇది వినియోగదారులకు నేరుగా ప్రయోజనం చేకూరుస్తుంది. అన్ని పరికరాలకు ఒకే రకమైన ఛార్జర్‌ని ఇవ్వడం వల్ల వినియోగదారులు సౌకర్యంగా ఉంటుంది. స్మార్ట్‌ఫోన్‌లు, బ్లూటూత్ ఇయర్‌బడ్‌లు, బ్లూటూత్ హెడ్‌ఫోన్‌లు లేదా పవర్ బ్యాంకులతో సహా టాబ్లెట్‌లు వంటి మరిన్ని పరికరాలను కలిగి ఉన్న వినియోగదారులు ఈ పరికరాలను ఛార్జ్ చేయడానికి వివిధ రకాల ఛార్జర్‌లను తమ వద్ద ఉంచుకోవాల్సి వచ్చేది. వినియోగదారులకు సమస్యలను దృష్టిలో ఉంచుకుని స్మార్ట్‌ఫోన్ తయారీ కంపెనీలు ఈ కొత్త నిబంధనను ఒకే రకంగ ఛార్జర్ తయారు చేయాల్సి ఉంటుంది.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని బలహీన సంకేతాలతోపాటు వారాంతపు డెరివేటివ్స్ ఎక్స్‌పైరీ సూచీలపై ప్రభావంచూపింది. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా ఒడుదుడుకుల్లోనే కొనసాగాయి. చివరి అరగంటల్లో అమ్మకాలు జోరందుకొని నష్టాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 230.12 పాయింట్లు నష్టపోయి 61,750.60 పాయింట్ల వద్ద




నిలవగా, నిఫ్టీ 76.25 పాయింట్లు క్షీణించి 18,343.90 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఎల్‌అండ్‌టి, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకీ, హెచ్‌డిఎఫ్‌సి, డాక్టర్ రెడ్డీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.57 వద్ద నిలిచింది. కిర్లోస్కర్ గ్రూప్‌నకు చెందిన కంపెనీలు గురువారం ఏడు శాతానికిపైగా లాభపడి యేడాది గరిష్టానికి చేరాయి. అత్యధికంగా కెఇఎల్, కెపిసిఎల్ వంటి షేర్లు చెరో 7శాతం, కిర్లోస్కర్ ఇండస్ట్రీస్ మూడు శాతం చొప్పున పుంజుకున్నాయి. టాటా మోటార్స్‌కు హరియాణా రోడ్డు రవాణా విభాగం నుంచి 1000 బస్సులకు ఆర్డర్ అందింది. అయినప్పటికీ ఈ షేరు 2శాతం క్షీణించి రూ.422.90 వద్ద స్థిరపడింది. బిపిసిఎల్ మాజీ చైర్మన్ అరుణ్ కుమార్‌ను ఒఎన్‌జిసి చైర్మన్‌గా ప్రభుత్వ నియామక కమిటీ ఎంపిక చేసింది. ఈ షేరు గురువారం 0.28శాతం పెరిగి 143.30 రూపాయల వద్ద నిలిచింది.

# వాణిజ్యం

## పెరిగిన పసిడి, తగ్గిన వెండి ధరలు..

**ముంబై, నవంబరు 17:** బులియన్ మార్కెట్లో ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్న విషయం విదితమే. తాజాగా బంగారం ధరలు స్వల్పంగా పెరగ్గా, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. దేశంలో 22 క్యారెట్లపై రూ.200, 24 క్యారెట్ల ధర రూ.210 మేర పెరిగింది. దేశీయంగా కిలో వెండి రూ.700 మేర తగ్గి రూ.62వేలుగా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.48,150, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,510గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల



ధర రూ.48వేలుగా, 24 క్యారెట్ల ధర రూ.52,360గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.49,700గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.54,210గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.48వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,410గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.48,050గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52.410గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర రూ.48వేలుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.52,360గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48వేలుగా ఉంది. 24 క్యారెట్ల ధర రూ.52,360గా ఉంది. విజయవాడ 22 క్యారెట్లు రూ.48వేలుగా ఉండగా, 24 క్యారెట్ల రూ.52,360గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.48వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,360గా ఉంది. ఢిల్లీలో వెండి ధర కిలో రూ.62 వేలు, ముంబైలో రూ.62వేలు, చెన్నైలో కిలో వెండి రూ.68,500, బెంగళూరులో రూ.68,500, హైదరాబాద్‌లో కిలో వెండి రూ.68,500, విజయవాడలో రూ.68,500, విశాఖపట్నంలో రూ.68,500లుగా కొనసాగుతోంది.

# మీడియా, వినోద రంగాల్లో వృద్ధి వేగవంతం

**న్యూఢిల్లీ, నవంబరు 17:** ఇండియాలో మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమ వేగంగా వృద్ధి చెందుతుంది. మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగం విలువ 2022 లో యుఎస్‌డి 27-29 బిలియన్ల మధ్య ఉంటుందని ఒక నివేదిక అంచనా వేసింది. ఇది 2030 నాటికి యుఎస్‌డి 55-65 బిలియన్లకు వృద్ధి చెందుతుందని పేర్కొంది. మహమ్మారి సమయంలో కొన్ని ఎదురుదెబ్బలు చవిచూసిన పరిశ్రమ, కొవిడ్‌కు పూర్వపు వృద్ధిని అందుకుందని ఇండస్ట్రీ బాడీ సిఐఐ, బిసిజి సంయుక్త నివేదిక తెలిపింది. ఇంటర్నెట్ తక్కువ ధరకే దొరుకుతుండడం, దేశంలో స్మార్ట్ ఫోన్ వినియోగం భారీగా పెరగడంతో 2022తో డిజిటల్ వీడియో అండ్ గేమింగ్ విభాగం మీడియా వినియోగంలో 40శాతానికిపైగా పెరిగిందని నివేదిక వివరించింది. 2020-2022 మధ్య ఇండియా మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమ మొత్తంవృద్ధి యుఎస్‌డి 6బిలియన్లుగా అంచనా వేశారు. సబ్‌స్క్రిప్షన్ వీడియో ఆన్ డిమాండ్ సబ్‌స్క్రిప్షన్లు 2022లో 85-90 మిలియన్లకు పెరుగుతాయని నివేదిక అంచనా వేసింది. ఇది ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నప్పటికీ, మీడియా సంస్థలు, కంటెంట్ సృష్టికర్తలు వీక్షకులకు మరింత దగ్గరయ్యే దిశగా ఇప్పటికే ముందుకు సాగుతున్నారని పేర్కొంది.




# వడ్డీరేట్లు పెంచిన కోటక్ మహీంద్రా

**ముంబై, నవంబరు 17:** ప్రైవేట్ రంగ బ్యాంకులలో ఒకటైన కోటక్ మహీంద్రా బ్యాంకు లోన్ గ్రహీతలకు షాక్ ఇచ్చింది. వివిధ రుణ కాలవ్యవధి కోసం దాని మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్‌ని పెంచింది. అదే సమయంలో బెంచ్‌మార్క్ ఒక సంవత్సరం టేనర్ రేటును 20 బేసిస్ పాయింట్లు తగ్గించింది. కోటక్ మహీంద్రా బ్యాంకు వెబ్‌సైట్‌ప్రకారం, పెంచిన ఎంసిఎల్ఆర్ రేట్లు అమల్లోకి వచ్చాయి. బ్యాంకు బేస్ రేట్ 7.40శాతానికి పెరిగింది. మార్జినల్ కాస్ట్ ఓవర్‌నైట్ వ్యవధికి ఫండ్స్ ఆధారిత లెండింగ్ రేటు 7.80శాతం ఉండగా, నెల కాలవ్యవధికి 8.05శాతం, 3 నెలల కాలవ్యవధికి 8.20శాతం, 6నెలల కాలవ్యవధికి 8.40శాతం, ఒక సంవత్సరం కాలవ్యవధి 8.55శాతం, రెండు సంవత్సరాల ఎంసిఎల్ఆర్ ఇప్పుడు 8.85శాతంగా ఉంది. ఎంసిఎల్ఆర్ రేట్లను పెంచడంతో పాటు కోటక్ మహీంద్రా బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచింది. రూ.2 కోట్ల కంటే ఎక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను సవరించింది.




# ఉద్యోగులకు చుక్కలు చూపిస్తున్న మస్క్

**వాషింగ్టన్, నవంబరు 17:** ఎలాన్ మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన తర్వాత, సంస్థ ఉద్యోగులకు కంటి మీద కునుకులేకుండా అయింది. దాదాపు సగం మంది ఉద్యోగులను ఆయన పీకిపారేశారు. దీంతో ఉన్న ఉద్యోగులపై పనిభారం మొత్తం పడింది. అంతేకాకుండా దీనికి అదనంగా అద్భుతమైన, అసాధారణ పనితీరు చూపించాలంటూ ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేశారు. ట్విట్టర్ 2.0ను నిర్మించేందుకు ఉద్యోగులు ఎంతో కష్టపడి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. లేదంటే మూడు నెలల పాటు వారికి ఎటువంటి వేతనాలు చెల్లించేది లేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు ఉద్యోగులకు ఇ-మెయిల్ పంపించారు. ట్విట్టర్ 2.0 ఆవిష్కరణకు, ఎంతో పోటీతో కూడిన ప్రపంచంలో విజయవంతంగా రాణజంచేందుకు మనం ఎంతో కష్టపడాలి. దీని కోసం ఎక్కువ గంటల పాటు, ఉత్సాహంతో పనిచేయాలి. ప్రత్యేకమైన పనితీరుతోనే దీన్ని అధిగమించగలం. ట్విట్టర్ ఇంజినీరింగ్ ఆధారితంగా పనిచేసే ప్లాట్‌ఫామ్‌గా ఉండాలి. డిజైన్, ఉత్పత్తుల మేనేజ్‌మెంట్ ఎంతో కీలకం. కొత్త ట్విట్టర్‌లో భాగంగా కావాలని మీరు కచ్చితంగా భావిస్తుంటే కింద ఉన్న లింక్‌పై యస్ అని క్లిక్‌చేయండి. సాయంత్రం 5 గంటలవరకు యస్ చెప్పనివారికి మూడు నెలల పాటు తొలగింపు ఉంటుంది అంటూ మస్క్ ఇ-మెయిల్‌లో తెలిపారు. అసాధారణ పనితీరుతో కూడిన ప్రతిభావంతులను అట్టి పెట్టుకుని, ట్విట్టర్‌ను సరికొత్తగా తీర్చిదిద్దే సంకల్పంతో మస్క్ ఉన్నట్లు కనిపిస్తోంది.



# కొత్త సిమ్ కార్డులకు యాక్టివేషన్‌లో మార్పులు

**ముంబై, నవంబరు 17:** ఎస్ఎంఎస్‌ల మోసాలను నివారించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డాట్) షార్ట్ మెసేజ్ సర్వీస్ సేవలకు సంబంధించి కొత్త నిబంధనను ప్రవేశపెట్టింది. దీని ప్రకారం రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాతో పాటు టెలికం ఆపరేటర్‌లను సిమ్ మార్పిడి లేదా అప్‌గ్రేడ్ ప్రక్రియలో ఎస్ఎంఎస్ సౌకర్యాన్ని నిలిపివేయాలని ఆదేశించింది. కొత్త సిమ్ కార్డులను యాక్టివేట్ చేసిన తర్వాత 24 గంటల పాటు ఎస్ఎంఎస్ సేవలు నిలిపివేయాలని సూచించింది. కొత్త నిబంధన ప్రకారం, సిమ్ కార్డు లేదా నంబర్‌ను మార్చమని రిక్వెస్ట్ వచ్చిన తర్వాత, టెలికం ఆపరేటర్లు, కస్టమర్లకు అభ్యర్థనకు సంబంధించిన నోటిఫికేషన్‌ను కూడా పంపాలి. సిమ్ కార్డ్ హోల్డర్ ఐవిఆర్ఎస్ కాల్ ద్వారా ఈ అభ్యర్థనను మరింత ధృవీకరించాలి. కస్టమర్ ఏదైనా సమయంలో సిమ్‌కార్డు అప్‌గ్రేడ్ అభ్యర్థనను తిరస్కరిస్తే, వెంటనే దీన్ని నిలిపివేయాలి. సిమ్ స్విచ్ స్కామ్‌లు, ఇతర సంబంధిత సైబర్ నేరాలను తగ్గించేందుకు టెలికం శాఖ ఈ కొత్త మార్గదర్శకాలు అమల్లోకి తెచ్చింది. వీటిని అమలు చేసేందుకు టెలికం సర్వీస్ ప్రొవైడర్లకు 15 రోజుల గడువు కూడా ఇచ్చింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.